Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం, మార్చి 19, 2026 | సంపుటి - 20 | సంచిక 188 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## ఉగాది పచ్చడి వైశిష్ట్యం

### కాలంలో మార్పులను తట్టుకునే ఔషధం



శ్రీశైలం : తెలుగువారి కొత్త సంవత్సరం ప్రారంభం కానుంది. తెలుగు పంచాంగం ప్రకారం చైత్రమాసం శుద్ధ పాడ్యమి రోజున ఉగాది పండుగతో కొత్త సంవత్సరం ఆరంభం కానుంది. ఈ ఏడాది ఉగాది పండుగ మార్చి 19న వచ్చింది. ఉగాది పండుగ రోజు అందరూ కచ్చితంగా ఉగాది పచ్చడి తినాలని పండితులు చెబుతుంటారు. 2లో



### మొయినాబాద్ డ్రగ్స్ కేసులో

# సిట్ వేశాం

- నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్
- 2029లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు
- ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి

### మూసీ ప్రక్షాళన పేరుతో

# లక్షన్నర కోట్ల దోపిడీ

## మూసీ ప్రక్షాళనపై స్పష్టత లేని ప్రభుత్వం

### డిపిఆర్ లేదు.. ప్రణాళిక లేకుండా ఎలా

### పేదల ఇళ్లు కూల్చివేత దారుణం

- బఫర్ జోన్ నిర్ణయంలోనూ అస్పష్టత
- అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై నిలదీసిన కెటిఆర్
- ప్రభుత్వ తీరుకు నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్



హైదరాబాద్ : మూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ మేరకు అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్ సభ్యులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన దాటవేసే ధోరణిలో సమాధానం ఇవ్వడంపై కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేవు.. ప్రణాళికలు లేవని విమర్శించారు. 2లో



## ఇరాన్‌కు వరుస ఎదురు దెబ్బలు

### ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మయిల్ ఖతీబ్ హతం

### ప్రకటించిన ఇజ్రాయిల్ రక్షణమంత్రి

టెహ్రాన్ : సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనే మరణం తర్వాత ఇరాన్‌కు దెబ్బమీద దెబ్బ తగులుతోంది. టెహ్రాన్‌పై రాత్రికి రాత్రి జరిపిన దాడుల్లో ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మయిల్ ఖతీబ్ మృతి చెందినట్టు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ బుధవారంనాడు ప్రకటించారు. ఇరాన్ సీనియర్ అధికారులు ఎవరినైనా సరే ఎలాంటి అదనపు 3లో



### ఢిల్లీ అగ్నిప్రమాదంలో

## 9మంది మృతి

### నాలుగు అంతస్థుల భవనం అగ్నికి ఆహుతి

న్యూఢిల్లీ : ఢిల్లీలోని పాలెంలో అగ్ని ప్రమాదం జరిగిన ఘటనలో 9 మంది మృతి చెందారు. మరో ముగ్గురు గాయపడ్డారు. తరువాయి 2లో

### మక్కలు మార్కెట్లోకి వచ్చిన

## కొనుగోళ్లు ఏవీ

### ప్రభుత్వ తీరుతో రైతులకు తీవ్రనష్టం

### గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన

### వెంటనే మక్కలు కొనుగోలు చేయాలని డిమాండ్



హైదరాబాద్ : రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ, రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావు, ఎమ్మెల్సీ శ్రవణ్, ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని నినాదాలు చేశారు. 2లో



## ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

- రాజ్యసభ ఓ ఓపెన్ యూనివర్సిటీ
- సీనియర్ సభ్యుల సేవలు ఇతరులకు ఆదర్శం
- రిటైర్ అవుతున్న రాజ్యసభ సభ్యుల వీడ్కోలులో ప్రధాని మోడీ
- మాతో ప్రేమాయణం.. మోడీతో అనుబంధం
- దేవేగౌడపై ఖర్గే ఛతురోక్తులు

న్యూఢిల్లీ : రాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న సభ్యులను ఉద్దేశించి ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ, పదవీ కాలం ముగిసి నంత మాత్రాన ప్రజాసేవ ముగిసినట్టు కాదన్నారు. రాజ్యసభ మేధావుల వేదిక అని, ఇక్కడ లభించే జ్ఞానానికి విలువ కట్టలేమని అన్నారు. హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున్ ఖర్గే, శరద్ పవార్ వంటి దిగ్గజ నేతల సహకారాన్ని మరువ లేమని, సగానికి పైగా తమ జీవితాన్ని పార్ల మెంటుకే అంకితం చేశారని ప్రశం సించారు. 2లో



### త్వరలో విశాఖ రైల్వేజోన్

## కార్యకలాపాలు

### ఏపీలో రూ.70,232 కోట్లతో రైల్వే ప్రాజెక్టుల పనులు

### సిబ్బంది నియామకం పనులు పూర్తి

### రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ : త్వరలో విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. విశాఖ రైల్వే జోన్‌పై ఆయన పార్లమెంట్‌లో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నియామకాలు పూర్తయ్యాయని వెల్లడించారు. జోన్ ప్రధాన కార్యాలయ భవనం పునాది పనులు పూర్తయ్యాయని చెప్పారు. ఎర్రుపాలెం–అమరావతి–నంబూరు లైన్‌కు రూ.2,047 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఏపీలో రూ.70,232 కోట్లతో రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగు తున్నాయని వివరించారు. జోన్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు విఎంఆర్‌డిఎ భవనం 'ది డెక్' సిద్ధమైందని అన్నారు. తరువాయి 2లో



## ఐదేళ్లలో జగన్ ఎందుకు వివేకా కేసు తవ్వలేదు

- ఎందుకు దోషులను పట్టుకునే ప్రయత్నం చేయలేదు
- కడప ఎంపి సీటు కోసమే వివేకా హత్యజరిగింది
- పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు

విశాఖపట్నం : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. ఐదేళ్ల పాలనలో జగన్ ఎందుకు ఈ కేసును తేల్చలేక పోయారని అన్నారు. 2లో

# దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం



### దివ్యాంగ శక్తి పథకం ప్రారంభించిన సిఎం

### 12.75 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని వెల్లడి

అమరావతి : దివ్యాంగ శక్తి పథకం ద్వారా లక్షల మందికి మేలు జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దివ్యాంగ శక్తి ద్వారా 12.75 లక్షల మందికి ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల గౌరవాన్ని పెంచేందుకు ఈ పథకం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. బుధ వారం దివ్యాంగ శక్తి పథకాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులతో కలిసి చంద్రబాబు, మంత్రి లోకేశ్ భోజనం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగ శక్తి పథకంపై లబ్దిదారులతో సీఎం మాట్లాడారు. ప్రజాసంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని సీఎం చంద్రబాబు వివరించారు. ఇవాళ ప్రారంభించిన ఈ దివ్యాంగ శక్తి పథకం తనకు ఎంతో సంతృప్తిని 2లో



### దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

- ఉచిత బస్సు సౌకర్యంతో పెరిగిన గౌరవం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం : రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య మిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కొత్తగా ప్రారంభించిన 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా దివ్యాంగులు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తూ ఎంతో లబ్దిపొందుతున్నారన్నారు. 2లో

### అల్పపీడన ప్రభావంతో

## ఎపిలో భారీ వర్షాలు

### పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వానలు

విశాఖపట్నం : అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. 2లో

## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ వేశాం

న్యూఢిల్లీ : మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. దీనిలో తమ ప్రమేయం ఏమీ లేదని ఆయన చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో నిబంధనల ప్రకారమే స్టేషన్ బెయిల్ ఇచ్చారు. దీనిలో మా ప్రమేయం ఏమీ లేదు. ఈ వ్యవహారంపై దర్యాప్తునకు సిట్ వేశాం అని చెప్పారు. 2029లోనే తెలంగాణలో ఎన్నికలు జరుగుతాయని సీఎం అన్నారు. 2028లో ఎన్నికలు రావని చెప్పారు. మహిళా రిజర్వేషన్లు ముందుగా అమల్లోకి వస్తే మంచిదేనని అభిప్రాయపడ్డారు. అంతకుముందు పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీలను రేవంత్‌రెడ్డి కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి వెళ్లి వారితో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని రాహుల్, ప్రియాంకలకు రేవంత్ పరిచయం చేశారు. పార్లమెంట్‌లో వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా సీఎం రేవంత్ రెడ్డి ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారిరువురు ఒకరినొకరు పలకరించుకున్నారు.


## మక్కలు మార్కెట్లోకి వచ్చిన కొనుగోళ్లు ఏవీ

మార్కెట్లకు పోటెత్తిన మక్కలను కొనుగోలు చేయకపోవడంతో రైతన్నకు తిప్పలు అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ నేతలు నినాదాలు చేశారు. మొక్కజొన్నలతో గన్‌పార్క్‌లో నిరసన తెలిపిన గులాబీ పార్టీ నేతలు.. అక్కడి నుంచి కాలినడకన అసెంబ్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. వరి దిగుబడి, పంట మార్కెట్లకు చేరుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పదేపదే చెబితే.. ఆ మాటలు నమ్మి రాష్ట్రంలో రైతులు సుమారు 8 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారని తెలిపారు. తీరా పంట చేతికి వచ్చాక ఆ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచుతోందని అన్నారు. మొక్కజొన్న మార్కెట్లకు రావడం మొదలై ఇప్పటికే 15 రోజులు అవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం దారుణమని మండిపడ్డారు. దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మొక్కజొన్నకు మద్దతు ధర రూ. 2400 ఉంటే.. కొనుగోలు కేంద్రాలు లేక రైతులు బయట మార్కెట్లో దళారులకు రూ. 1600 నుంచి 1700లకే అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పదిహేను రోజులుగా కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడం చూస్తుంటే ప్రభుత్వ ఆంతర్యం ఏమిటో అర్థమవుతోందని అన్నారు. పంట అంతా దళారుల పాలైన తర్వాత, ఆ దళారుల దగ్గర ఎక్కువ ధరకు కొని వాళ్లకు మేలు చేయాలని ప్రభుత్వం చూస్తోందా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుందా? దళారులకు మేలు చేస్తుందా? అనేది స్పష్టం చేయాలన్నారు. ఒకవైపు మద్దతు ధర లేక నష్టపోతుంటే, మరోవైపు అకాల వర్షాలకు మార్కెట్ యార్డుల్లో, కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న తడిసిపోయి రైతులు కన్నీరు పెడుతున్నారని తెలిపారు. గత రెండు రోజులుగా కురిసిన వడగండ్ల వానలకు మొక్కజొన్న, మామిడి సహా ఇతర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని పేర్కొన్నారు. బడ్జెట్‌లో పంటల బీమా గురించి గొప్పగా ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని చెప్పారు. ఈ ప్రభుత్వం అటు పంటల బీమా అమలు చేయదు, ఇటు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వదని మండిపడ్డారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగానికి ఇన్ పుట్ సబ్సిడీని అందడం లేదని తెలిపారు. ప్రభుత్వం కేవలం మాటల్లో చెబుతున్నదే తప్ప, ఇప్పటివరకు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సబ్సిడీ నిధులను విడుదల చేయడం లేదని అన్నారు. అకాల వర్షాలు, వడగండ్ల వానల వల్ల జరిగిన నష్టంపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వెంటనే నివేదికలు తెప్పించుకోవాలని సూచించారు. తక్షణమే ఎన్యూమరేషన్ చేసి నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేయాలన్నారు. మద్దతు ధర లేకపోవడంతో పాటు వర్షాల కారణంగా అన్నదాతలు నష్టపోతున్నారని తెలిపారు. 25 శాతం పంట.. దళారుల చేతికి వెళ్లిందని అన్నారు. పంటల బీమా అమలు చేయడం లేదని విమర్శించారు. వడగండ్ల వానతో రైతులు నష్టపోయారన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదని... వెంటనే ఇవ్వాలన్నారు. రూ.2400 మద్దతు ధర.. రూ.500 బోనస్ వెంటనే ప్రభుత్వం చెల్లించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు.మొక్కజొన్న రైతులను కాంగ్రెస్ సర్కార్ ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో మార్షల్స్ దురుసుగా ప్రవర్తించారు. అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద ఎమ్మెల్యేల నుంచి మక్కలు, కందులు లాక్కున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ డిప్యూటీ ఎల్పీ లీడర్ హరీశ్‌రావు చేతికి గాయమైంది. గాయం కావడంతో హరీశ్‌రావు చేతి నుంచి రక్తం కూడా వచ్చింది. మరోవైపు అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద పాడి కౌశిక్ రెడ్డి చేతిలో నుంచి చీఫ్ మార్షల్ కరుణాకర్ మక్కలు లాక్కొని కిందపడేశారు. మార్షల్స్ తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద కూర్చొని నిరసన తెలిపారు. మార్షల్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## త్వరలో విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు

త్వరలోనే అక్కడి నుంచే పాలన జరుగుతుందని చెప్పుకొచ్చారు. రైల్వేజోన్ కోసం జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నియామకం పూర్తి చేస్తామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. 2009-2014 మధ్య సగటున రూ. 886 కోట్లు ఉంటే, 2025- 26లో ఆంధ్రప్రదేశ్‌కు రికార్డు స్థాయిలో రూ.9,417 కోట్ల కేటాయింపులు జరిగాయని స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రైల్వేట్రాక్ నిర్మాణ వేగం రెట్టింపు అయిందని వివరించారు. ప్రతి ఏటా సగటున 143 కిలోమీటర్ల మేర కొత్త ట్రాక్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఎర్రుపాలెం - అమరావతి - నంబూరు కొత్త రైల్వేలైన్ (57 కిలోమీటర్లు) కోసం రూ. 2047 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ప్రస్తుతం భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఏపీలో ప్రస్తుతం రూ. 70,232 కోట్ల విలువైన 39 రైల్వే ప్రాజెక్టులు (కొత్త లైన్లు, డబ్లింగ్) పనులు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. విజయవాడ - గూడూరు మూడవ రైల్వేలైన్, గుంతకల్ - గుంటూరు డబ్లింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం



చరిత్రలో దివ్యాంగులకు ఎప్పుడు మేలు జరిగినా అది సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యమైందని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'దివ్యాంగులకు సమాజంలో ప్రత్యేక గౌరవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఆగస్టు 15న ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకం అద్భుత విజయాన్ని అందుకుంది. అదే బాటలో ఇప్పుడు 'దివ్యాంగ శక్తి' సూపర్ హిట్ అవుతుంది. ఇప్పటివరకు దాదాపు 150 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించారంటే ఈ పథకం ఎంతటి ఘన విజయం సాధించిందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో మొత్తం 12.70 లక్షల మంది దివ్యాంగులు ఉండగా.. ప్రస్తుతం 2 లక్షల మంది మాత్రమే పాస్‌లు కలిగి ఉన్నారు. శ్రీకాకుళం జిల్లాలో సుమారు 42 వేల మంది దివ్యాంగులు ఉన్నారు. వారందరికీ పాస్‌లు అందేలా చర్యలు తీసుకుంటాం. ఇందుకోసం బస్ స్టేషన్లలో ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించి, వంద శాతం మందికి పాస్‌లు అందజేసేలా ప్రక్రియను సరళీకరణ చేస్తాం' అని అన్నారు.

# మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నరకోట్ల దోపిడీ

మూసీ ప్రక్షాళనకు మేం వ్యతిరేకం కాదు.. లక్షన్నర కోట్ల దోపిడీకి మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో బుధవారం జరిగిన చర్చ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ పలు ప్రశ్నలు సంధించారు. మూసీ ప్రాజెక్టు కోసం రుణం మంజూరైందని గతంతో మంత్రి చెప్పారని తెలిపారు. డీపీఆర్ కూడా సబ్‌మిట్ చేయలేదని అప్పుడు ఏడీబీ చెప్పిందని పేర్కొన్నారు. రుణం మంజూరు కాలేదని ఈ నెల 11వ తేదీన ఏడీబీ లేఖ ఇచ్చిందన్నారు. డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని గతంతో ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. 18 నెలలు పడుతుందన్న డీపీఆర్ రెండు నెలల్లో ఎలా వచ్చిందని ప్రశ్నించారు.మూసీ ప్రాజెక్టు మొదటి ఫేజ్ తర్వాత ఎన్ని ఫేజులు ఉంటాయని కేటీఆర్ అడిగారు. మూసీ ప్రాజెక్టుకు ఎన్ని ఫేజులు ఉన్నాయని ప్రశ్నించారు. రూ.16వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టు లక్షన్నర కోట్లు ఎందుకు అని నిలదీశారు. మూసీ ప్రాజెక్టులో బఫర్ జోన్ ఎంత అని ప్రశ్నించారు. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుతో వేలాది మంది నష్టపోతున్నారని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతో రేవంత్ సర్కార్ గృహ మేధ యాగం చేస్తోందని మండిపడ్డారు. బ్లాక్ లిస్ట్ చేసిన కంపెనీలకు కాంట్రాక్టు ఎందుకిస్తున్నారని ప్రశ్నించారు. డీపీఆర్ లేకుండా హడావిడిగా ఇళ్లు ఎందుకు కూలుస్తున్నారని అడిగారు. కేటీఆర్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నీళ్లు నమిలిన ప్రభుత్వం.. దాటవేసే ధోరణిలో వ్యవహరించింది. దీంతో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. మూసీపై రేవంత్ సర్కార్ తీరుకు నిరసన తెలిపారు. ముఖ్యంగా డీపీఆర్ తయారీ, ఇళ్ల కూల్చివేతలు, భూసేకరణ, ప్రాజెక్ట్ వ్యయం పెంపు, అలాగే ప్రభుత్వం చేస్తున్న విభిన్న ప్రకటనలలో ఉన్న విరుద్ధతలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, బండారు లక్ష్మారెడ్డి కలిసి మూసీ ప్రాజెక్టుపై అనేక సందేహాలను వ్యక్తం చేశారు. మొత్తం 16 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును లక్షన్నర కోట్లకు పెంచడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఒకవైపు లక్షన్నర కోట్లు అంటుండగా, సభలో మాత్రం నాలుగు, ఐదు వేల కోట్లు అని చెప్పడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టును ఎన్ని దశల్లో అమలు చేస్తారు, ఎంత భూసేకరణ జరుగుతుంది, ఎన్ని ఇళ్లు కూల్చివేస్తారు అనే విషయాలను ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గెజిట్ ప్రకారం 10,000 పైగా ఇళ్లు కూల్చివేతకు గురవుతాయని, 3,260 ఎకరాల భూమి సేకరణ జరుగుతుందని పేర్కొన్నారు. బఫర్ జోన్‌ను విస్తరించామని స్థానిక ఆర్డీవో చెబుతున్నారని, అసలు బఫర్ జోన్ ఎంత వరకు పెంచారో, దానికి ప్రమాణాలు ఏమిటో ప్రభుత్వం వివరించాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్ట్ పేరిట ప్రజల ఆస్తులు, ఇళ్లు, జీవనోపాధిపై దెబ్బతీసే చర్యలను బీఆర్ఎస్ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని, పారదర్శకత లేకుండా తీసుకునే ప్రతి నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వద్ద డీపీఆర్ ఉందా లేదా అన్న విషయానికే స్పష్టమైన సమాధానం లేదని విమర్శించారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ సైతం డీపీఆర్ లేదని చెబుతున్నారని తెలిపారు. ఎన్ని ఇళ్లు కూల్చివేస్తున్నారు అనే విషయానికీ ప్రభుత్వం సరైన వివరాలు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం ÷వ్ స్టార్ హోటళ్లలో ప్రజెంటేషన్లు చేయకుండా, బాధితులతో ప్రజల మధ్య ప్రజెంటేషన్ ఇవ్వాలని తాము డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ కారణంగానే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు బీఆర్ఎస్ హాజరుకాలేదని స్పష్టం చేశారు. మూసీ నదిని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్ పార్టీయేనని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పుడు అదే పార్టీ ప్రజల పేరుతో భారీ ప్రాజెక్ట్ పేరుతో అవినీతి చేయాలని చూస్తోందని అన్నారు. ప్రభుత్వం వద్ద డీపీఆర్ ఉంటే వెంటనే సభలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 50 మీటర్ల బఫర్ జోన్ అని చెప్పి, ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న హనుమాన్ నగర్‌కు నోటీసులు ఇవ్వడం ప్రభుత్వ అస్పష్టతకు నిదర్శనమని విమర్శించారు. మొదట 1,400 ఇళ్లు కూల్చివేస్తామని చెప్పి, ప్రస్తుతం 10,000 ఇళ్లకు పైగా నోటీసులు ఇవ్వడం ఎలా జరిగిందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో సొంత జిల్లాలోనే ఇళ్లు కూల్చివేస్తున్నా ఉప ముఖ్యమంత్రికి కనీస సమాచారం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వద్ద నిధులు లేవని, సరైన ప్రణాళిక లేదని, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ లోన్ కూడా లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్ట్ డీపీఆర్ తయారీని 'మెయిన్ హార్ట్' అనే కంపెనీకి అప్పగించారని, ఈ కంపెనీని సింగపూర్, పాకిస్తాన్, భారతదేశంలోని అనేక సంస్థలు బ్యాన్ చేశాయని తెలిపారు. గతంలో ఇదే అసెంబ్లీలో డీపీఆర్ తయారీకి కనీసం 18 నెలలు పడుతుందని చెప్పి, ఇప్పుడు కేవలం రెండు నెలల్లో డీపీఆర్ సిద్ధమైందని చెబుతుండటం అనుమానాస్పదమని అన్నారు. రెండు నెలల్లో అద్భుతంగా డీపీఆర్ తయారు చేసి ఉంటే, దాన్ని ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్టుకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ రుణం ఇవ్వడానికి అంగీకరించిందని మంత్రి శ్రీధర్ బాబు సభలో చెప్పారని, కానీ బ్యాంక్ అధికారులను సంప్రదించగా జనవరి 23 నాటికి ఎలాంటి డీపీఆర్ తమకు అందలేదని, కాబట్టి రుణంపై ఎలాంటి అంగీకారం లేదని స్పష్టం చేశారని తెలిపారు. మార్చి 11న కూడా అదే విషయాన్ని ఏడీబీ మరోసారి స్పష్టం చేసిందని అన్నారు. ప్రభుత్వం తన సమాచారాన్ని సరిదిద్దుకోవాలి లేదా కావాలనే ప్రజలను, సభను తప్పుదోవ పట్టిస్తున్నదా అనే అనుమానం కలుగుతోందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# ఉగాది పచ్చడి వైశిష్ట్యం

అసలు ఆ రోజు ఉగాది పచ్చడి ఎందుకు తినాలి. ఎన్ని రోజులు వసంత గమన శుభవేళ.. పచ్చగా కళకళలాడే ప్రకృతి పరంగా.. రేవతి నక్షత్ర ప్రవేశంతో.. చైత్ర శుద్ధ పాడ్యమి గురువారం రోజున ఉగాది పండుగ .. శ్రీ పరాభవ నామ సంవత్సర కాలగమనం ఆరంభమవుతుంది.ఉగాది పచ్చడిని ఒక్కో చోట ఒక్కో విధంగా తయారు చేస్తుంటారు. అందులో తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులను తప్పకుండా ఉండేలా చూస్తారు. ఈ పచ్చడి కోసం చెరకు, అరటి పళ్ళు, మామిడి కాయలు, వేప పువ్వు చింతపండు, జామకాయలు, బెల్లం, జీలకర్ర, మిరపకాయ వంటివి వాడుతుంటారు. ఇన్ని కలిపి చేసిన ఉగాది పచ్చడిని ఒక మహౌషధమని అంటారు పెద్దలు. ఈ ఉగాది పచ్చడిని ఈ పండుగ నుంచి శ్రీరామనవమి వరకూ లేదాచైత్ర పౌర్ణమి వరకు ప్రతిరోజూ ఉంటే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని. ఆ సంవత్సరమంతా రోగాలేవీ దరిచేరవనే నమ్మకం కూడా ఉంది. ఆయుర్వేద శాస్త్రం ప్రకారం ఉగాది పచ్చడిని నింబకుసుమ భక్షణం...అశోకకళికా ప్రాశనం అంటారు. రుతువులలో వచ్చే మార్పుల వల్ల వచ్చే రోగాల నుంచి రక్షణగా, ఈ పచ్చడిని ఔషధంగా తీసుకోవడం పూర్వం నుంచే అనవాయితీగా వస్తోంది. పచ్చడిలో ఉండే వేప పువ్వు కడుపులో ఉన్న నులిపురుగులను చంపేస్తుంది. వేపగాలి ఆటలమ్మ అమ్మోరు వంటి అంటురోగాలను దగ్గరకి రానివ్వకుండా కాపాడుతుంది మామిడి యాంటీ వైరల్ లక్షణాలు కలిగి ఉంది. మిరియాలు దగ్గు జలుబు, పైత్యాలను అదుపులో ఉంచుతాయి. బెల్లం రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చింతపండు మలబద్ధకాన్ని, నీరసాన్ని తగ్గిస్తుంది. ఉప్పు ఎండాకాలంలో వచ్చే హైడ్రేషన్ని తగ్గిస్తుంది. సంవత్సరం అంతా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సమానంగా తీసుకోవాలనే సందేశాన్ని కూడా ఉగాది పచ్చడి ఇస్తుంది. బెల్లం- తీపి అనేది సంతోషానికి, ఉప్పు- జీవితంలో ఉత్సాహానికి... వేప పువ్వు- చేదు బాధ తాలూకు అనుభవాలకు, చింతపండు- పులుపు నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులకు, పచ్చి మామిడి ముక్కల పులుపు- కొత్త సవాళ్లకు.. కారం సహనం కోల్పోయేట్టు చేసే పరిస్థితులకు సంకేతం అని చెప్తారు.ఉగాది పచ్చడి ఒక మహౌషధమని పెద్దలు చెబుతుంటారు. ఈ ఉగాది పచ్చడిని శ్రీరామ నవమి వరకూ లేదా చైత్ర పౌర్ణమి వరకు ప్రతిరోజూ తీసుకోవాలి. అలా 9 లేదా15 రోజుల పాటు ఈ ఉగాది పచ్చడి తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందంటారు. ఉగాది పచ్చడిలో ఉండే వేప పువ్వు కడుపులో ఉన్న నులిపురుగులను చంపేస్తుంది. వేపగాలి ఆటలమ్మ, అమ్మోరు మొదలైన వ్యాధులను దగ్గరకు రానీయదు. మామిడి యాంటీ వైరల్ లక్షణాలు కలిగి ఉన్నది. ఇది కఫము, వాతము, పైత్యాలనే మూడు దోషాలను అదుపులో ఉంచుతుంది. మనకు వచ్చే జబ్బుల్లో చాలా వరకూ వీటివల్లే వస్తాయి.. 'శతాయుర్వజ్ర దేవయ సర్వ సంపత్రాయచ.. సర్వతిష్ట వినాశయ నిబంకదళ బక్షణమ్' అనే శ్లోకం పఠించి ఉగాది ప్రసాదాన్ని స్వీకరించాలి. పంచాంగ శ్రవణం వినాలి. మంచి ఆశయాలతో ముందడుగు వేయాలి. ఆ రోజున (మార్చి 19) పంచాంగాన్ని విన్న పక్షంలో ఏ గ్రహం మనకి అనుకూలంగా లేదో, ఎవరు మనకి సహాయకులో తెలిసి, ఏయే కష్ట నష్టాలో తెలుసుకొని వాటికి సంబంధించిన ప్రత్యామ్నాయ మార్గాలను ఎన్నుకోగలుగుతామని పండితులు చెబుతున్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం

సంతోషాన్ని కలిగిస్తోందని చెప్పుకొచ్చారు. తాను, పవన్ కల్యాణ్, లోకేశ్ కలిసి ఈ పథకాన్ని ప్రారంభించి దివ్యాంగులతో ప్రయాణించటం ఆనందంగా ఉందని చంద్రబాబు అన్నారు. దివ్యాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వారని తెలిపారు. గతంలో 'చేయూత' కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశామని ప్రస్తావించారు. ట్రైసైకిళ్లతో పాటు దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి టూ వీలర్లను అందించామని గుర్తుచేశారు. రూ.500 ఉండే దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచి ఇస్తున్నామని స్పష్టం చేశారు. తీవ్ర ఆరోగ్య ఇబ్బందుల్లో ఉండే దివ్యాంగులకు రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది పింఛన్ల కోసం రూ.33 వేల కోట్లు ఖర్చుచేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో ఇప్పుడు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఎలాంటి ఛార్జీలు లేకుండా ఐదు రకాల బస్సుల్లో దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించవచ్చని అన్నారు. ఈ సౌకర్యం ద్వారా నెలకు ఒక్కొక్కరికి రూ.2 వేల దాకా దివ్యాంగులకు ఆదా అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులోనూ దివ్యాంగులను ఆదుకునేలా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత ఆనందంగా చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమేనని చెప్పుకొచ్చారు. దివ్యాంగులకు అండగా నిలబడాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మహిళల స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకూ 52 కోట్ల ప్రయాణాలు జరిగాయని ప్రస్తావించారు. దివ్యాంగ సమస్యలపై ఎప్పుడూ పోరాటాలు చేసే మందకృష్ణ మాదిగ, గోనుగుంట్ల కోటేశ్వరావులను తాను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఐదేళ్లలో జగన్ ఎందుకు వివేకా కేసు తవ్వలేదు

దీనికి ఎందుకు న్యాయం చేయలేదని నిలదీసారు. బుధవారం విశాఖపట్నంలో షర్మిల పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడారు. కడప ఎంపీ అవినాశ్‌రెడ్డి.. వివేకా కుమార్తె సునీత మీద చేసిన వ్యాఖ్యలకు తాను చాలా బాధపడ్డానని అన్నారు. వివేకాకు గుండెపోటు వచ్చిందని సునీతనే చెప్పారని.. అవినాశ్‌రెడ్డి మాట్లాడటం చాలా దారుణమని అన్నారు. అవినాశ్‌రెడ్డికి పలుకుబడి, డబ్బు ఉందని, ఎన్ని తప్పులు చేసిన తప్పించుకోవచ్చని అనుకుంటున్నారా..? అని ప్రశ్నించారు. సోషల్ మీడియాను చేతిలో పెట్టుకుని వ్యక్తిత్వ హననం చేయాలనుకుంటున్నారని ధ్వజమెత్తారు. వివేకానంద గుండెపోటుతో చనిపోయారని సాక్షి మీడియాలోనే మొదటగా ప్రచారం చేశారని షర్మిల ప్రస్తావించారు. స్థానికంగా ఉన్న అవినాశ్‌రెడ్డి, సాక్షి యజమాని భారతిరెడ్డి ఎందుకు గుండెపోటని ప్రచారం చేశారో సమాధానం చెప్పాలని నిలదీశారు. ఈ హత్య ముమ్మాటికీ కడప ఎంపీ టిక్కెట్టు విషయంలోనే జరిగిందని చెప్పుకొచ్చారు. ఈ విషయంపై వివేకానంద స్వయంగా తనతో చర్చించారని తెలిపారు. అవినాశ్‌రెడ్డికి టిక్కెట్టు ఇస్తే, వివేకానంద సపోర్ట్ చేశారని గుర్తుచేశారు. ఎప్పటికైనా వివేకానంద బతికి ఉంటే, తనకు ఇబ్బంది అవుతుందనే కారణంతోనే అవినాశ్‌రెడ్డి ఈ హత్య చేశారని ఆరోపించారు. వివేకా హత్య కేసులో మొదటగా సీబీఐ విచారణ కావాలని జగన్ అన్నారని, ఆ తర్వాత వద్దని కూడా ఆయనే చెప్పారని తెలిపారు. వివేకా కేసును సిట్ అధికారులతో విచారణ చేయిస్తే సరిపోతుందని జగన్ చెప్పారని అన్నారు. సునీతారెడ్డి చంద్రబాబు కోసం పనిచేస్తున్నారని చెబుతూ.. అవినాశ్‌రెడ్డిని కాపాడుకోవాలని జగన్ ప్రయత్నిస్తున్నారని షర్మిల అన్నారు. సునీతకు ప్రాణహాని ఉందని, అయినా ఆమె పోరాటం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తన తండ్రి హత్య వెనుక ఉన్న నిజాన్ని బయటకు తీసుకురావాలని సునీత పోరాటం చేస్తున్నారని అన్నారు. 'జగన్ అన్నకు కూసింతైనా కనికరం లేదా..? ఇలాంటి అన్న ఉంటే శత్రువులు అనవసరం.. అన్నా అనే పదానికే ఆయనో కళంకం. జగన్ మోహన్‌రెడ్డి బాధితులపట్ల కాకుండా నిందితులపట్ల నిలబడ్డారనే విషయం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి తెలిస్తే ఎంతగానో బాధపడేవారు. వివేకా హత్య కేసులో న్యాయం కోసమే చంద్రబాబును కలిశారని.. నిరంతరం పోరాటం సాగిస్తున్నారని.. కానీ న్యాయం మాత్రం జరగట్లేదని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు.

## అల్పపీడన ప్రభావంతో ఎపిలో భారీ వర్షాలు

ఏపీలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించారు. విశాఖపట్నం కేంద్రంగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ నుంచి దక్షిణ అంతర కర్ణాటక మీదుగా తమిళనాడు వరకు అల్పపీడన ద్రోణి కొనసాగుతోందని తెలిపారు. వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులతో ఆగ్నేయ, నైరుతి దిశల నుంచి గాలులు బలంగా వీస్తాయని చెప్పుకొచ్చారు. దీని ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని తెలిపారు. రాబోయే మూడు రోజుల పాటు వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. వర్షాల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. అధికారులకు పలు కీలక సూచనలు చేసింది. ఈ వర్షాల ప్రభావం ముఖ్యంగా అమలాపురం, తణుకు, రాజోలు, భీమవరం, గుడివాడ, గన్నవరం, మచిలీపట్నం, అంబేడ్కర్ కోనసీమ జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా, కృష్ణా జిల్లా, నంద్యాల పరిసర ప్రాంతాలు, ఏలూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో అక్కడక్కడా ఈదురుగాలులతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నూజివీడు ప్రాంతంలో ఇప్పటికే ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ వర్షాలు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపించనున్నాయి. ఏలూరు జిల్లా, పరిసర ప్రాంతాల్లో సుమారు 35,000 హెక్టార్లలో మామిడి పంట సాగులో ఉంది. ప్రస్తుతం ఈదురుగాలుల కారణంగా మామిడి పూత రాలిపోతోంది. మామిడి పిందెలు నేలపై పడిపోతున్నాయని, దీనివల్ల పంట దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వర్షాల నేపథ్యంలో వాతావరణ శాఖ అధికారులు ప్రజలకు కొన్ని సూచనలు జారీ చేశారు. ఉరుములు, మెరుపుల సమయంలో బయటకు వెళ్లవద్దని తెలిపారు. చెట్ల కింద నిలబడవద్దని సూచించారు. ప్రయాణాల సమయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

## ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

కొత్తగా ఎన్నికైన ఎంపీలు వారి నుంచి నేర్చుకోవాల్సినది ఎంతైనా ఉంటుందని సూచించారు.రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదని ప్రధాని మోదీ అన్నారు.ఆయన రాజ్యసభలో ప్రసంగించారు. 59 మంది సభ్యులు రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు. తన సందేశంతో ఆ సభ్యులకు వీడ్కోలు పలికిన ప్రధాని మోదీ మాట్లాడుతూ పార్లమెంట్ ఓ ఓపెన్ యూనివర్సిటీ లాంటిదన్నారు. రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.. దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఫేర్‌వెల్ లాంటి సందర్భాల్లో పార్టీల మధ్య ఉన్న విభేదాలు సమసిపోతాయన్నారు. మనలో ఒకేరకమైన భావోద్వేగం వస్తుందని, మనతో ఇన్నాళ్లు పనిచేసిన తోటి సభ్యులు తమ జీవితంలో మరో మార్గాన్ని అన్వేషించబోతున్నారని గ్రహిస్తామని ప్రధాని పేర్కొన్నారు. అయితే మళ్లీ రాజ్యసభకు రాలేని వారిని ఉద్దేశిస్తూ.. రాజకీయాల్లో ఫుల్ స్టాప్ అంటూ ఉండదని, మీ కోసం భవిష్యత్తు ఎదురుచూస్తోందని, ఈ దేశ నిర్మాణం కోసం మీ అనుభవాలు చాలా అవసరం ఉంటుందని ప్రధాని తెలిపారు. డిప్యూటీ చైర్మన్ హరివంశ్ గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన చాలా మృదుస్వభావి అని అన్నారు. కానీ నిత్యం కార్యాచరణలో నిమగ్నమై ఉంటాడన్నారు. కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే గురించి మాట్లాడుతూ ఆయన నిజంగా ఎవర్‌గ్రీన్ అన్నారు. సభ బయట కూడా ఆయన వ్యంగాన్ని , హాస్యాన్ని ప్రదర్శించాలని ఆశించారు. పార్లమెంట్ ప్రక్రియలో ఉన్న ఉభయసభల విధానం గురించి ప్రధాని మోదీ ప్రస్తావిస్తూ.. ఓ చట్టానికి ఆమోదం దక్కాలంటే రెండో అభిప్రాయం అవసరమని, అలాంటి విధానం వల్ల ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఒక సభలో తీసుకున్న నిర్ణయం.. రెండో ఓపీనియన్ కోసం మరో సభకు వెళ్తుందని, అక్కడ జరిగిన చర్చతో నిర్ణయాత్మక విధానం కొత్త రూపు సంతరించుకుంటుదని ప్రధాని అన్నారు. రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యుల వీడ్కోలు సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం నాడు కాసేపు నవ్వులు పూయించారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడను ఉద్దేశించి మాట్లాడుతూ, గత 54 ఏళ్లుగా ఆయన తనకు తెలుసని, ఆయనతో కలిసి పనిచేశానని చెప్పారు. 'అయితే ఏమి జరిగిందో తెలియదు కానీ, ఆయన మాతో ప్రేమ సాగించి మోదీని పెళ్లి చేసుకున్నారు' అంటూ చమత్కరించారు. దీంతో సభలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సహా సభ్యులంతా నవ్వులు చిందించారు. దేశానికి సేవ చేయాలనే తపన కలిగిన వారు రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఎన్నడూ అలసిపోరని ఖర్గే అన్నారు. దేవెగౌడ 1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత సుమారు ఒక ఏడాది పాటు ప్రధానమంత్రిగా ఉన్నారు. దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతిచ్చింది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో హెచ్‌డీ దేవెగౌడ 'జేడీఎస్'తో కాంగ్రెస్ పొత్తు సాగించింది. ఆ కూటమి విజయం సాధించింది. దేవెగౌడ కుమారుడు హెచ్‌డీ కుమారస్వామి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 2019లో పలువురు కాంగ్రెస్, జేడీఎస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేయడంతో కుమారస్వామి ప్రభుత్వం కూలిపోయింది. ఆ తర్వాత బీజేపీతో జేడీఎస్ పొత్తు పెట్టుకుంది. కాగా, రాజ్యసభ సభ్యుల వీడ్కోలు సెషన్‌లో శరద్ పవార్, డీఎంకే నేత తిరుచ్చి శివతో తన అనుబంధాన్ని కూడా ఖర్గే గుర్తుచేసు కున్నారు. అయితే పవార్, తిరుచ్చి శివ తిరిగి రాజ్యసభకు రాబోతున్నారు. ఖర్గే తన ప్రసంగంలో కేంద్ర మంత్రి, ఆర్‌పీఐ(ఏ) చీఫ్ రామ్‌దాస్ అథవాలేపై కూడా ఛలోక్తులు విసిరారు. 'ఆయన ఎప్పుడూ తన కవితల్లో మోదీని పొగుడుతుంటారు. ఆయనకు మరే ఇతర కవితలు తెలియవేమో' అంటూ చమత్కరించారు.

## ఢిల్లీ అగ్నిప్రమాదంలో 9మంది మృతి

రామ్ చౌక్ మార్కెట్‌లో ఉన్న 4 అంతస్తుల భవనంలో ఉదయం 7 గంటలకు అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. ఆ సమయంలో చాలా మంది నిద్రలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ భవనం బేస్మెంట్, గ్రౌండ్ ఎలోర్‌లో బట్టల దుకాణంతో పాటు కాస్మెటిక్స్ షోరూం కూడా ఉన్నది. అయితే బిల్డింగ్‌లోని టాప్ రెండు ఫ్లోర్లలో ఆ ఇంటి యజమానులు ఉంటున్నారు. అగ్నిప్రమాదంలో మృతిచెందిన వారిని ప్రవేశ్, కమాల్, ఆశు, లాడో, హిమాన్షి, దీపికతో పాటు ముగ్గురు మైనర్ బాలికలు ఉన్నారు. అనిల్, సచిన్‌తో పాటు మరో రెండు ఏళ్ల అమ్మాయి గాయపడ్డారు. ప్రస్తుతం వారికి చికిత్స కొనసాగుతోంది. పాలంకు చెందిన పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఢిల్లీ అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. బిల్డింగ్ ఓనర్‌ను రాజేంద్ర కశ్యప్‌గా గుర్తించారు. కుటుంబసభ్యులు బిల్డింగ్‌లోని రెండో, మూడో ఫ్లోర్లలో నివసిస్తున్నారు. 20 ÷ర్ టెండర్లు, 11 సీఏటీఎస్ అంబులెన్సులు, బీఎస్ఈఎస్ , ఎయిర్ ఫోర్స్ పోలీసు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. ప్రమాదం జరిగిన ప్రాంతానికి ఫోరెన్సిక్ బృందం చేరుకున్నది. స్థానిక పోలీసులు ఘటనపై విచారణ చేస్తున్నారు.

# ఇరాన్‌కు వరుస ఎదురు దెబ్బలు

అనుమతులు అవసరం లేకుండా మట్టుబెట్టాలని మిలిటరీకి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహు స్వేచ్ఛనిచ్చినట్టు ఆయన తెలిపారు. అయితే ఇస్మయిల్ ఖతీబ్ మృతి వార్తలను ఇరాన్ ఇంకా ధ్రువీకరించలేదు. కాగా, ఇస్మయిల్ ఖతీబ్ మృతికి ఒక రోజు ముందే ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ చీఫ్ అలీ లారిజానీ సైతం ఇజ్రాయెల్ దాడుల్లో మరణించారు. ఆయనతో పాటు ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ కోర్(ఐఆర్‌జీసీ) పారామిలిటరీ దళం 'బసిజ్ ఫోర్స్' కమాండర్ గోలం రెజా సోలేమానీ, పెద్ద సంఖ్యలో మిలిటరీ ఉన్నతాధికారులు తమ దాడుల్లో మృతిచెందినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఆదేశంలోని 100 టార్గెట్లను లక్ష్యంగా చేసుకున్నట్టు ఇరాన్ తెలిపింది. ఉద్రిక్తతలను తగ్గించే ప్రతిపాదనను ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ తోసిపుచ్చారు. శాంతికి ఇది సమయం కాదని, ఓటమిని అంగీకరించి నష్టపరిహారం ఇచ్చేంతవరకూ అమెరికా, ఇజ్రాయెల్‌తో శాంతి కుదరదని చెప్పారు.

# కేంద్రమంత్రి గడ్కరీతో రాహుల్, ప్రియాంకల భేటీ

## బస్ అండ్ ట్రక్ డ్రైవర్స్ సమస్యలపై చర్చ

న్యూఢిల్లీ,మార్చి18 : కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా బుధవారంనాడు పార్లమెంటు హౌస్‌లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలుసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన బస్ అండ్ ట్రక్ బాడీ బిల్డర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. బస్ అండ్ ట్రక్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. దీనికి ముందు, స్మాల్ మాన్యుఫ్యాక్చరర్స్ ప్రతినిధి బృందం సభ్యులు రాహుల్ గాంధీ కలుసుకున్నారు. సవరించిన నిబంధనల వల్ల ధరలు, లైసెన్సులు పొందడంలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. నూతన రెగ్యులేటరీ ప్రమాణాలు, హెచ్చు ఫీజుల వల్ల తాము వ్యాపారాలను మానుకోవాల్సిన పరిస్థితి తలెత్తిందని, ఇందువల్ల తామ జీవనోపాధి కోల్పోవాల్సి వస్తుందని వివరించారు.గడ్కరితో సమావేశానంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ, లైసెన్స్ పక్రియ ఖరీదైన వ్యవహారంగా మారడం, కాలహరణం జరుగుతుండటం వంటివి చోటుచేసుకుంటున్నాయని, ఈ విషయాన్ని గడ్కరి దృష్టికి తెచ్చామని చెప్పారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని గడ్కరి హామీ ఇచ్చినట్టు తెలిపారు.

# పాన్‌తో ఆధార్ లింక్

## మార్చి 31 వరకు గడువు

న్యూఢిల్లీ,మార్చి18 : కొత్త పాన్ కార్డు పొందాలనుకుంటే దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు కాపీని జత చేస్తే సరిపోతుంది. అయితే రాబోయే ఆర్థిక సంవత్సరం నుంచి అలా కుదరదు. ఏప్రిల్ 1వ తేదీ తర్వాత కొత్త పాన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలంటే ఆధార్ కార్డుతో పాటు అదనపు డాక్యుమెంట్లను కూడా జత చేయాల్సి ఉంటుంది. కేవలం ఆధార్‌తోనే పాన్ పొందాలనుకుంటే మాత్రం మార్చి 31వ తేదీయే తుది గడువు అని కేంద్రానికి చెందిన కామన్ సర్వీస్ సెంటర్ తెలిపింది. బ్యాంకింగ్, ఆర్థిక లావాదేవీలకు సంబంధించి పాన్ కార్డు అత్యంత కీలకమనే సంగతి తెలిసిందే. ఇప్పటివరకు నూతన పాన్ కార్డు కోసం ఆధార్ కార్డు కాపీ ఇస్తే సరిపోయేది. అయితే ఏప్రిల్ 1 నుంచి ఆధార్‌తో పాటు బర్త్ సర్టిఫికెట్, ఓటర్ ఐడీ కార్డు, మెట్రిక్యులేషన్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ వంటి వాటిల్లో ఏదో ఒకటి జత చేయాల్సి ఉంటుంది. ఎప్రిల్ ఒకటి తర్వాత పాత పాన్ దరఖాస్తు ఫారాలను కూడా అనుమతించేది ఉండదని కామన్ సర్వీస్ సెంటర్ పేర్కొంది. ఏప్రిల్ 1 నుంచి పాన్ దరఖాస్తు ఫారాలు కూడా మారతాయని, కొత్తవి అందుబాటులోకి వస్తాయని కామన్ సర్వీస్ సెంటర్ తెలిపింది. అలాగే ఆన్‌లైన్‌లో కొత్త పాన్ కార్డు దరఖాస్తు కోసం బీబితితిబిబ ÷ఔజీని, ఖసనీబి।జీని వెబ్‌సైట్లను సందర్శించాలని పేర్కొంది.

# బడ్జెట్‌లో బిసిలకు 50శాతం కేటాయింపు

## ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

## అసెంబ్లీలో మాజీమంత్రి తలసాని


హైదరాబాద్,మార్చి18 : జనాభా లో 50 శాతం ఉన్న బీసీలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీల సంక్షేమానికి ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో రూ. 20 వేల కోట్లు కేటాయించాలని మాజీమంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇప్పటికే రెండు బడ్జెట్‌లు అయిపోయాయని అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ. 10 వేల కోట్ల వరకు ఉన్నాయని, వెంటనే వాటిని ప్రభుత్వం చెల్లించాలని కోరారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల కారణంగా అనేకమంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే బీసీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు జ్యోతిరావు పూలే ఓవర్సీస్ కార్యక్రమాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని, ఆ పథకం క్రింద అర్హులైన విద్యార్థులకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాలను చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అసెంబ్లీలో బిల్లు పెడితే చట్టబద్ధత రాదని, కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యూల్ లో చేరిస్తేనే చట్టబద్ధత వస్తుందన్న విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తే పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు హాజరుకాకపోవడం బీసీల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. బీసీ సమస్యల పై కాంగ్రెస్ పార్టీలోని బీసీ వర్గాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.

# హార్ముజ్ జలసంధి వద్ద భారీ సైనిక చర్య

## 5 వేల పౌండ్ల డీప్ పెనెట్రేటర్ బాంబుల ప్రయోగం

## అమెరికా తీరుపై మండిపడుతున్న ఇరాన్

వాషింగ్టన్ : హార్ముజ్ జలసంధిని మళ్లీ ప్రారంభించేందుకు అమెరికా సైన్యం భారీ సైనిక చర్యకు దిగింది. ఇరాన్ తీరప్రాంతంలో ఉన్న కఠిన రక్షణ గల మిస్సైల్ స్థావరాలపై 5 వేల పౌండ్ల డీప్ పెనెట్రే టర్ బాంబులను వరుసగా ప్రయోగించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఈ స్థావరాల్లో ఉన్న యాంటీ షిప్ క్రూజ్ మిస్సైళ్లు హార్ముజ్ మార్గంలో ప్రయాణించే అంతర్జాతీయ నౌకలకు పెద్ద ముప్పుగా మా రినట్లు తెలిపింది. ఈ దాడులతో ఆ ముప్పును నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. అమెరికా ఇజ్రాయెల్ యుద్ధా నికి ప్రతిగా ఇరాన్ హార్ముజ్ జలసంధిని మూ సివేయడంతో ప్రపంచ చమురు సరఫరాలో సుమారు ఐదో వంతు ప్రభావితమైంది. అనేక దేశాలకు చెందిన చమురు నౌకలు అక్కడే నిలి చిపోవడంతో సముద్ర రవాణా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్లలో ఇంధన ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఈ పరిణామాల మధ్య హార్ముజ్ భద్రత కోసం సహకరించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మిత్ర దేశాలను కోరినా పెద్దగా స్పందన రాలేదు. నాటో దేశాలు కూడా సైనిక సహాయం విషయంలో వెనుకంజ వేశాయి. 'మేము ఎంతోసహాయం చేసినప్పటికీ మాకు మద్దతు రావడం లేదు' అంటూ ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. దీంతో ఈ దాడికి దిగినట్టు తెలుస్తోంది. ఇదిలా





ఉండగా.. అణు ఆయుధాల అభివృద్ధి దిశగా తాము సాగుతున్నామన్న అమెరికా ఆరోపణల ను ఇరాన్ ఖండించింది. తమ అణు కార్యక్రమం పూర్తిగా శాంతియుత అవసరాలకే పరిమితమ ని స్పష్టం చేసింది. ఇదే సమయంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ నెలలుగా ఒత్తిడి తీసుకువస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ యుద్ధని ర్ణయాన్ని ముందుకు నెట్టినట్లు అంతర్జాతీయ వర్గాలు భావిస్తున్నాయి. బంకర్ బస్టర్ గా పిలిచే ఈ డీప్ పెనెట్రేటర్ బాంబులు భూమిలో లోతుగా దాగి ఉన్న లేదా బలమైన కాంక్రీట్ నిర్మాణాల్లో ఉన్న లక్ష్యాలను ఛేదించి పేలేలా రూపొందించారు. ఒక్కో బాంబు ధర లక్షల డాలర్ల వరకు ఉంటుందని అంచనా. గతంలో అమెరికా మరింత భారీ 30 వేల పౌండ్ల బాంబులను కూడా వినియోగించినప్పటికీ, ప్రస్తుత దాడిలో ఉపయోగించినవి. కీలక లక్ష్యాలను కచ్చితంగా ధ్వంసం చేసే విధంగా ప్రయోగించినట్లు సమాచారం.

# గవర్నర్ ప్రసంగం దార్శనికతకు అద్దం

## తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించాం

చేసిందీ..చేయబోయేది స్పష్టం చేశాం
సూచనలు ఇచ్చే ప్రయత్నం చేయని విపక్షం
గవర్నర్‌ను ఆహ్వానించేందుకు కూడా రాని కెసిఆర్
ఇంకా అహంకార ధోరణి వీడని కొందరు నేతలు
కెసిఆర్ సభకు వచ్చి సూచనలు సలహాలు ఇవ్వాలి
జీతాలు తీసుకుంటూ సభకు రాకుంటే ఎలా
గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సిఎం సమాధానం

హైదరాబాద్,మార్చి18 : గవర్నర్ ప్రసంగం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలు వివరించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఎలా ముందుకు పోవాలో..పోతున్నదో ఇందులో వివరించామని అన్నారు. తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించిందన్నారు. గవర్నర్‌తో చర్చించిన తర్వాతే ప్రసంగాన్ని తయారు చేశామన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో సీఎం మాట్లాడారు. 'రాజులు పోయినా.. రాజ్యాలు పోయినా.. రాచరికపు పోకడలు పోలేదు. కొందరు ఇంకా తమను తాము రాజులుగా భావిస్తున్నారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అదే అహంకార ధోరణి.. లేనప్పుడూ అదే ధోరణి అని ప్రతిపక్షంపై సీఎం మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నాయకులని పేర్కొన్నారు.కొత్త గవర్నర్‌ను కలిసేందుకు ప్రతిపక్ష నేత వస్తారనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతుందనుకున్నాం. గవర్నర్ ప్రసంగంపై సూచనలు, సలహాలు వస్తాయనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం నుంచి కనీస స్పందన రాలేదు. కేసీఆర్ సభకు రావాలని కోరుకుంటున్నాం. ఆయన సభలో పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇదే సందర్భంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. రాష్ట్రానికి కొత్త గవర్నర్ వచ్చిన కనీసం శుభాకాంక్షలు తెలిపేందుకైన ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ సభ రాడా.. సభకు రావాల్సిన బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని.. బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజలే తప్పు చేసినట్లుగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారం పోయినా ఇంకా అదే అహంకారంతో ఉన్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఆయనకు ఉన్న అనుభవంతో ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేస్తే స్వీకరిస్తామని తెలిపారు. 4 కోట్ల ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందని తమ ప్రభుత్వం భవిష్యత్ ప్రణాళికలతో ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగం చారిత్రాత్మకం. గవర్నర్ ప్రసంగం తెలంగాణ అభివృద్ధికి విశిష్ట ప్రణాళిక. ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి హుందాగా ధన్యవాదాలు తెలుపుతుందని ఆశించాం. అభివృద్ధిలో కలిసి వస్తారని ఆశించాం.. కానీ అహంకారం ప్రదర్శించారు. 4 కోట్ల మంది ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందన్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభను పక్క దారి పట్టించారు. ప్రతిపక్షంలో కూర్చొబెట్టిన వాళ్ల తీరు మారలేదు. సభ సంప్రదాయాలను విపక్ష నేత గౌరవించకపోవడం రాష్ట్రానికి మాయని మచ్చ. ప్రతిపక్ష నాయకుడు ఇప్పటిదాకా కోటీ 6 లక్షలకు పైగా జీతభత్యాలు పొందారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని అన్నారు. ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటయ్యేందుకు మాజీ ప్రధాని పీవీ విధానాలే కారణం. పీవీ నరసింహారావు, నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి తొలిసారి హైటెక్ సిటీకి పునాది రాయి వేశారు. అనంతరం చంద్రబాబు, వాజ్‌పేయీ హైటెక్ సిటీని పూర్తి చేశారు. ప్రస్తుతం ఏఐ ద్వారా లక్షలాది ఉద్యోగాలు పోయి నిరుద్యోగ సమస్య తలెత్తే పరిస్థితి. ఈ పరిస్థితుల్లో మనం భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉంది. సవాళ్లను ఎదుర్కోవడంపై విజన్ డాక్యుమెంట్‌ను సభలో ప్రవేశపెట్టాం' అని సీఎం అన్నారు. గవర్నర్ ప్రసంగం కేవలం ప్రభుత్వ కార్యక్రమాల జాబితా కాకుండా, భవిష్యత్తు తెలంగాణకు ఒక విజన్ డాక్యుమెంట్‌గా నిలిచిందని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగం తెలంగాణ ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని చూపించిందని చెప్పుకొచ్చారు. భవిష్యత్ ఆర్థిక ప్రణాళికలకు బలమైన పునాది వేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, రాష్ట్ర అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న సంకల్పాన్ని, గొప్ప విజన్‌ను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం చరిత్రాత్మకమని ఉద్ఘాటించారు. గవర్నర్ చేసిన ప్రసంగం కేవలం అక్షరాల రూపంలో ఉన్న ఆలోచనలు కాదని.. తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శి అని వ్యాఖ్యానించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ రాష్ట్రం ఎదగడానికి అవసరమైన విశిష్ఠ ప్రణాళిక అని తెలిపారు. అలాంటి గొప్ప సంకల్పాన్ని, పవిత్ర శాసన సభ వేదిక నుంచి రాష్ట్ర ప్రజల ముందు ఉంచిన గవర్నర్ శుక్లాకి ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్న సందర్భంగా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ వస్తారని అనుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్త గవర్నర్‌కు కేసీఆర్ శుభాకాంక్షలు చెబుతారని భావించామని.. కానీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలు బుద్ధిచెప్పి ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా ఇప్పుడూ అదే తీరుగా బీఆర్ఎస్ నేతలు ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. డిసెంబర్ 1, 2023 నుంచి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రూ.1.6కోట్లకు పైగా జీతభత్యాలు పొందారని ప్రస్తావించారు. అసెంబ్లీలో కేసీఆర్ తన విధులకు హాజరు కాకుండా జీతభత్యాలు తీసుకోవడంపై ఒక నిర్ణయం తీసుకోవాలని అన్నారు.ఇప్పటికైనా కేసీఆర్ సభకు రావాలని, వస్తారని ఆశిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గత చరిత్రను అనుభవాలుగా మార్చుకుంటూ భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాలని గవర్నర్ ప్రసంగంలో వివరించారని అన్నారు. సంక్షోభ సమయంలో దేశ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ బాధ్యతలు చేపట్టారని గుర్తుచేశారు. నెహ్రూ తీసుకున్న ప్రణాళికలతోనే ఇవాళ దేశం ఈ పరిస్థితుల్లో ఉందని తెలిపారు. మొదటి తరంలో నెహ్రూ- ఇందిరాగాంధీ గొప్ప విధానాలు తీసుకువచ్చారని ఉద్ఘాటించారు. సరళీకృత విధానాలతో దేశ ఆర్థిక గతిని మార్చిన ఘనత పీవీ నరసింహారావుదని తెలిపారు. 1990 నుంచి 2020 వరకు 30 ఏళ్లు పీవీ నరసింహారావు నుంచి మన్మోహన్ సింగ్ వరకు అనేక సంస్కరణలు తీసుకొచ్చారని ప్రస్తావించారు. భవిష్యత్తులో ఏఐ సునామీ రాబోతుందని చెప్పుకొచ్చారు. దీనిని ఎదుర్కొనేందుకు ఎలాంటి ప్రణాళికలు రూపొందించిన ఒక పాలసీ డాక్యుమెంట్‌ను గవర్నర్ తన ప్రసంగంలో వివరించారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను కనీసం చదివారా..? చూశారా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

# రాష్ట్రాలకు అదనంగా మరో పదిశాతం ఎల్‌పిజి

## తాజాగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ,మార్చి18 : ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కారణంగా దేశంలో తలెత్తిన ఎల్‌పీజీ కొరతను అధిగమించేందుకు కేంద్రం మరో కీలక ప్రకటన చేసింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు అదనంగా మరో 10 శాతం కమర్షియల్ ఎల్‌పీజీ అందించేందుకు అంగీకరించింది. అయితే ఎల్‌పీజీ భారాన్ని తగ్గించి పైప్డ్ నేచురల్ గ్యాస్ వాడకాన్ని పెంచే రాష్ట్రాలకు మాత్రమే ఈ అదనపు సరఫరా వర్తిస్తుందని తెలిపింది. ఆ ప్రకారం ఎల్పీజీ నుంచి పీఎన్‌జీకి మారేలా రాష్ట్రాలు ప్రోత్సహించడం, మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం చేయాల్సి ఉంటుంది. దేశీయ వంటగ్యాస్ సరఫరాకు ఆటకం కలగకుండా చూడటం, వాణిజ్య అవసరాల కోసం గ్యాస్ కొరత తీర్చడం ప్రభుత్వ ముఖ్యోద్దేశమని పెట్రోలియం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ తెలిపారు. సీజీడీ అప్లికేషన్ల అప్రూవల్, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేసినట్లయితే 1 శాతం అదనపు కేటాయింపులు జరుపుతామని, డీమ్డ్ సీజీడీ పర్మిషన్లు ఇచ్చేందుకు ఉత్తర్వులు జారీ చేస్తే 2 శాతం, రోడ్ల తవ్వకం, మరమ్మతు పథకం ప్రవేశపెడితే 3 శాతం, వార్షిక రెంటల్/లీజ్ తగ్గిస్తే 4 శాతం అదనపు కేటాయింపులు జరుపుతామని ఆమె చెప్పారు. ఎల్‌పీజీ అంశం ఇంకా ఆందోళనకరంగానే ఉన్నప్పటికే ఆన్‌లైన్ బుకింగ్ పరిస్థితి మెరుగుపడిందని సుజాత శర్మ తెలిపారు. ఈనెల 17న 2,300కు పైగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్టు చెప్పారు. చాలా రాష్ట్రాలు ఇప్పటికే స్టేట్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కాగా, ఎల్పీజీ సరఫరాలపై ఒత్తిడిని తగ్గించేందుకు హాస్పిటాలిటీ, రెస్టారెంట్లతో సహా పలు రంగాలకు కిరోసిన్, బొగ్గు సరఫరాలకు కేంద్రం ఇప్పటికే ఆదేశాలిచ్చింది.

# భారత్ వైపు రషయా చమురు ట్యాంకర్

## అలాంటి సమాచరం లేదన్న కేంద్రం

న్యూఢిల్లీ,మార్చి18 : చైనాకు చేరుకోవాల్సిన రష్యా చమురు ట్యాంకర్ 'అక్వా టైటాన్' దిశ మార్చుకుని భారత్ వైపు వెళ్తున్నట్టు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. దక్షిణ చైనా సముద్ర జలాల్లో అది దిశ మార్చుకుందని సమాచారం. అయితే ఆ ట్యాంకర్‌కు సంబంధించి తమ వద్ద ఎలాంటి సమాచారమూ లేదని కేంద్ర షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా వెల్లడించారు. జనవరి నెల చివరి వారంలో బాల్టిక్ సీ పోర్ట్‌లో ఈ ట్యాంకర్‌లోకి చమురు లోడ్ అయిందని, ఇది చైనాలోని రిజావో పోర్ట్‌కు చేరుకోవాల్సి ఉందని సమాచారం. అయితే దక్షిణ చైనా సముద్రంలో దిశ మార్చుకున్న ఈ ట్యాంకర్ మార్చి 21వ తేదీ నాటికి కర్ణాటకలోని న్యూ మంగుళూరు పోర్ట్‌కు చేరుకో బోతోందని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అంతర్జాతీయ ఇంధన సంక్షోభం నేపథ్యంలో రష్యా నుంచి చమురు దిగుమతులను భారత్ గణనీయంగా పెంచింది. ఈ నేపథ్యంలోనే చైనాకు వెళ్లాల్సిన ఇంధన ట్యాంకర్ భారత్ వైపు మళ్లిందని మీడియాలో కథనాలు వచ్చాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో రష్యా చమురుపై అమెరికా ఆంక్షలు సడలించిన సంగతి తెలిసిందే. దీంతో జపాన్, దక్షిణ కొరియా వంటి పలు దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారీగా పెంచాయి. భారత్ కూడా రష్యా నుంచి చమురు దిగుమతులను పెంచింది. ఆమెరికా ఆంక్షలు సడలించిన తర్వాత రష్యా నుంచి భారత్ ర్గి÷నైరీలు 30 మిలియన్ల బ్యారెళ్ల చమురును కొనుగోలు చేసినట్టు సమాచారం.

# గుజరాత్ అసెంబ్లీకి బాంబు బెదిరింపులు

గాంధీనగర్,మార్చి18 : గుజరాత్ అసెంబ్లీకి బుధవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ మెయిల్ ద్వారా బెదిరింపులు రావడంతో అసెంబ్లీ ఆవరణలో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు అధికారులు తెలిపారు. బాంబు స్క్వాడ్‌లతో తనిఖీలు చేయించగా.. ఎలాంటి పేలుడు పదార్థాలు లభ్యం కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రవి తేజ వాసంశెట్టి మీడియాతో మాట్లాడుతూ.. 'ఈరోజు ఉదయం గుజరాత్ అసెంబ్లీ కాంప్లెక్స్‌కి ఈమెయిల్ బాంబు బెదిరింపులు వచ్చాయి. వెంటనే బాంబు నిర్వీర్యం చేసే దళాలు తనిఖీ చేశాయి. అయితే ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు లభ్యం కాలేదు. ఆ తర్వాత అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది' అని ఆయన అన్నారు.

# జెఎన్‌యూలో ప్రదర్శనపై ఫిర్యాదులా ?

## అధికారుల తీరుపై విద్యార్థి సంఘాల ఆందోళన

న్యూఢిల్లీ,మార్చి18 : విద్యార్థులు బెయిల్ షరతులను ఉల్లంఘించారంటూ జెఎన్‌యు యాజమాన్యం ఢిల్లీ పోలీసులకు లేఖ రాసిన సంగతి తెలిసిందే. ఈ నెల 9న లేఖ రాసినట్లు తెలుస్తోంది. యాజమాన్యం లేఖను ఖండిస్తూ జెఎన్‌యుఎస్‌యు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. జెఎన్‌యు వైస్ ఛాన్సలర్ శాంతిశ్రీ ధూళిపూడి పండిట్ ఆదేశాల మేరకు యాజమాన్యం లేఖ రాసిందని ప్రకటనలో పేర్కొంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన శాంతియుత ప్రదర్శనను 'బెయిల్ నిబంధనల ఉల్లంఘన'కు ఉదాహరణగా ఆమె చూపారని తెలిపింది. జెఎన్‌యుకు మొదటి మహిళా విసిగా నియమితులైన ఆమె.. మహిళా దినోత్సవానికి మద్దతుగా చేపట్టిన ప్రదర్శనను నేరంగా చిత్రీకరించడం ఆందోళన కలిగిస్తోందని ప్రకటించింది. తాము శాంతియుతంగా ఆందోళన చేపట్టామని జెఎన్‌యుఎస్‌యు నేతలు పేర్కొన్నారు. నిరసన తెలిపే హక్కుకు ఆంక్షలు భంగం కలిగించకూడదని బెయిల్ ఉత్తర్వుల్లో చివరి వాక్యం పేర్కొందని జెఎన్‌యుఎస్‌యు సంయుక్త కార్యదర్శి, అరెస్టయిన 14మంది విద్యార్థుల్లో ఒకరైన డానిష్ అలీ పేర్కొన్నారు. యూనివర్శిటీ యాజమాన్యం లేఖలో పేర్కొన్న నిరసనలు శాంతియుతంగా జరిగాయని అన్నారు. నిరసనలు చట్టబద్ధమైనవని, బెయిల్ ఉత్తర్వు ద్వారా ప్రాథమిక హక్కును అణచివేయలేరని విద్యార్థుల తరపున హాజరైన న్యాయవాది మాణిక్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 27న విద్యార్థులు చేపట్టిన లాంగ్‌మార్చ్‌పై విరుచుకుపడిన ఖాకీలు జెఎన్‌యుఎస్‌యు అధ్యక్షురాలు అదితి మిశ్రా సహా 14మంది విద్యార్థులను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అనంతరం మార్చి 1న బెయిల్‌పై విడుదలయ్యారు.

# భీమదేవరపల్లిలో వ్యవసాయాధికారలు పర్యటన

హన్మకొండ,మార్చి18 : జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వీర్లగడ్డ తండా గ్రామంలో బుధవారం వరి పొలాలను ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు గోన్యా నాయక్, పద్మజ, హనుమకొండ డివిజన్ ఏడీఏ ఆదిరెడ్డి, భీమదేవరపల్లి మండల వ్యవసాయ అధికారి పద్మ సందర్శించారు. వరి పొలాలలో కంకినల్లిని ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ సందర్భంగా పలు రసాయనాలు వర్షాలు తగ్గిన తరువాత పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు.

## సంపాదకీయం

# పరాభవనామ ఉగాది!

కాలం ఒక ప్రవాహం! కాలం దైవ స్వరూపం. నిరంతరంగా సాగుతూనే ఉంది. ఈ ప్రకృతి ఎప్పుడు మొదలయ్యిందో తెలియదు కానీ..మానవుడు తనకు ఊహ తెలిసి, జ్ఞానం సముపార్జించాక సూర్యచంద్రుల గతులను బట్టి..కాల నిర్ణయం చేశాడిన చెబుతారు. పురాణాల ప్రకారం కాలం అనంతం. కాలానికి తగ్గట్టుగా కర్మలు నెరవేర్చడంతోనే మనిషి 'జ్ఞాన ప్రయాణం' మొదలైంది. అదే ఈ యుగానికి.. 'ఆది' అయింది. కాల మహిమను గుర్తు చేసుకుంటూ తెలుగు వారు చేసుకునే మొదటి పండుగే ఉగాది! చైత్రమాసం...వసంత రుతువు కూడా కాలానికి మార్పుగా గుర్తించాలి. ఉగాది నుంచే బ్రహ్మదేవుడు సృష్టి ఆరంభించాడని, యుగాది కాస్తా ఉగాది అయ్యిందన్న ప్రచారం కూడా ఉంది. కాలాన్ని ఆపడం, దానికి ఎదురెళ్లడం ఎవరి తరమూ కాదు. అయితే, మనిషి తన అవసరాలకు అనుకూలంగా కాలాన్ని విభజించుకున్నాడు. అలా కాలాన్ని పరిశీలించుకుంటూ దానికి తగ్గట్లు నడుచుకుంటూ తన బుద్ధికి పదును పెట్టుకున్నాడు. అలా ఉగాది పండుగను తొలి అడుగుగా గుర్తించాడు. చైత్రశుద్ధ పాడ్యమి సూర్యోదయ సమయంలో బ్రహ్మ ఈ జగత్తును సంపూర్ణంగా సృష్టించాడు. అని సమాధానం చెప్పాడు. ఇది ఇలా ఉంచితే మన దేశంలో పుష్య-మాఘ మాసాలు పంటలు పండి ప్రకృతి రసభరితంగా ఉండేకాలం. ప్రజలు తమ శ్రమ ఫలితాన్ని కట్టెదుట చూస్తూ పొంగి పోతారు.ఇదే మొదట్లో మన సంవత్సరాది. దీనిని సూచించే దినం మకర సంక్రమణం.ఇది మార్గశిర-పుష్య-మాఘమాసాల మధ్యన వచ్చేది విషువత్కాలం. విషువత్కాలమంటే పగలూ రాత్రీ సరిసమానంగా ఉండే కాలం. సమరాంత్రిందివే కాలే విషువత్ అన్నాడు అమరసింహుడు. ఈ విషువత్తులు రెండు.మకర సంక్రాంత్రి అలాంటి విషువత్తు లలో ఒకటి. ఈనాటి నుంచి ప్రకృతిలో క్రొత్త క్రొత్త మార్పులు కలగడం ఆరంభం అవుతుంది.మనకొక సంవత్సరమైతే దేవతలకొక దినం. వారి దినం మేషంతో ప్రారంభమౌతోంది; మానవుడు ఋతువులు తన లెక్కలకు ముందు వెనుకలుగా రావడం చూచి, సూర్యచారాన్ని తక్కిన గ్రహాల చారాన్ని లెక్కలు కట్టసాగాడు.సూర్యుడు విషువత్తులో ప్రవేశించిన నాటినుంచి లెక్కకట్టి రాసులు విభజించాడు. ఈవిధంగా నభో మండలం- 12 భాగాలు అయినది. ఆరాసులతోనే మాస సంకేతం చేసుకున్నాడు. సూర్యుడు ఒక రాశినుంచి మరొకరాశికి ప్రవేశించడానికి దాదాపు 30, 31 దినాలవుతుంది. కాని చంద్రుని వృద్ధిక్షయాలతో ఏర్పడిన నెలకు, తర్వాత సూర్యమానపు నెలకూ క్రమంగా నెలవారా రావడం మొదలైంది. చంద్రమానానికి 19 సం.లకు ఏడు అదనపు నెలలు చేర్చి రెండు మానాలను సర్దుకోవలసి వచ్చించి.కనుకనే ప్రతి మూడోఏటా చంద్రమాన సం.లో ఒక అధిక మాసం వస్తూవుంటుంది. నిజానికి చంద్రమానమే వేదకాలం నుంచి ఆచరణలో ఉన్నదేమో!! సౌరమానం వ్యవహారంలో ఉన్న ప్రాంతాలలోనూ వైదిక కర్మలకు చంద్రమానాన్ని అనుసరించడమే దీని ప్రాచీనతకు ప్రమాణం. ఉత్తరాయణం వసంత రుతువు శుక్ష పక్షం ప్యాడ్యమి తిథి.. ఉగాది పండుగ ఈ ఏడాది మార్చి 19న వచ్చింది. అనాదిగా వస్తున్న ఈ ఉగాది.. 'యుగాది'. అన్న సంస్కృత పదం నుంచి పుట్టింది. మన వేదాలకు మంత్ర సృష్టి జరిగిన రోజు. సూర్యుడు మేషరాశిలో ప్రవేశించే రోజు. కాలం వసంతంలోకి అడుగు పెట్టిన రోజునే ఉగాది. పండుగగా, కొత్తసంవత్సరాదిగా తెలుగువాళ్లు జరుపుకుంటున్నారు. వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో ఈ ఉగాది జరుపుకోవడం ఆచారంగా వస్తోంది. మన సంప్రదాయంలో ఏ పండుగను చూసినా అది ప్రకృతితో ముడిపడి ఉంటుంది. అందులోనూ ఉగాది అయితే దాన్ని ఏకోణంలో చూసినా ప్రకృతి ఆధారంగానే కనిపిస్తుంది. వసంత రుతువు వచ్చిందని తెలియజేసే పండుగఉగాది. ఉగాది నాటికి చుట్టు పక్కన ఏ చెట్టును చూసినా లేత ఆకులతో పచ్చగా కనువిందు చేస్తుంటుంది. ఆ సంతోషం కోయిల పాటల్లో, నెమలి నాట్యాల్లో కనిపిస్తుంది. ఉగాది పండుగ వెనక ఉన్న కథనాన్ని ఒక్కొక్కరూ ఒక్కో విధంగా చెప్తారు. ఉగాది.. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. జన్మ ఆయుష్షు అని అర్థాలు ఉన్నాయి. వీటికి అది ఉగాది అంటే ఈ ప్రపంచంలో పుట్టిన ప్రతి జీవి ఆయుష్షుడు మొదటిరోజునే ఉగాదిగా మారిందంటారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాడే కలియుగం మొదలైందని.. త్రేతాయుగంలో ఉగాది రోజే శ్రీరాముడికి పట్టాభిషేకం జరిగిందని మరో కథనం.. ఈ రోజే శ్రీమహావిష్ణువు మత్స్యావతారంలో సోమకాసురుని సంహరించి వేదాలను బ్రహ్మకు అప్పగించాడని, బ్రహ్మదేవుడు సృష్టిని మొదలు పెట్టిన రోజే ఉగాదని అంటారు. మొదటి తెలుగు చక్రవర్తి శాలివాహనుడు. ఉగాది రోజునే సింహాసనాన్ని అధిష్టించాడనేది కూడా ప్రచారంలో ఉంది. ఉగాది రోజు నుంచే తెలుగు సంవత్సరం మొదలవుతుంది. కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగగా పేరుగాంచింది. అయితే, తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో్ర కూడా ఉగాదిని గొప్పగా జరుపు కుంటారు.. కర్నాటకలో ఉగాదిమహారాష్ట్రలో గుడిపాడ్వా, తమిళనాడులో 'పుత్తాండు అనే పేరుతో, కేరళలో 'విషు', పంజాబ్‌లో 'వైశాఖీ', బెంగాల్లో పొయ్లా బైశాఖ్' అనే పేర్లతో ఉగాది జరుపుకుంటారు. రెండు మూడు రోజుల ముందు నుంచే పండగ పనులు మొదలవుతాయి. ఉగాది రోజు పొద్దున్నే ఇంటిని శుభ్రం చేసుకుంటారు. తైల అభ్యంగన స్నానం చేసి గుమ్మానికి మామిడి తోరణాలు, వేపాకు తోరణాలు కడతారు. కొత్త బట్టలు వేసుకొని కొత్త కుండ కొనడంతో సందడి మొదలవుతుంది. ఒకవైపు పచ్చడి తయారు చేస్తుంటే..మరోవైపు వేడివేడిగా భక్ష్యాలు తయారవు తుంటాయి. ఉగాది పచ్చడి...వంటలు ఇష్టమైన దేవునికి నైవేద్యంగా పెట్టి కొత్త సంవత్సరం అంతా శుభం కలగాలని కోరకుంటారు. తర్వాత ఇంటిల్లి పాది పరగడపున ఉగాది పచ్చడి తిని, తర్వాత.. భక్ష్యాలు తింటారు. కొత్త పనులు, కొత్త వ్యాపారాలు కూడా ఉగాది నాడు మొదలు పెడుతుంటారు కొందరు. ఉగాది రోజు పంచాంగ శ్రవణం చేస్తారు. ఈ పంచాంగ శ్రవణం వినడం పట్ల ఈ సంవత్సరంలో జరగబోయే మంచి చెడులతో పాటు పరిణామాలు తెలుసుకుంటారు. కలియుగంలో నక్షత్ర ఫలితాలతో పాటు రాశిఫలాలు.. ఆదాయ వ్యయాలు, రాజపూజ్య అవమానాలు తెలుసుకుంటారు. ఇది జాగ్రత్తగా నడుచుకోవడానికి ఉపయోగపడుతుంది.

# పండగల పరమార్థం సేవ



### జాగ్రత్తలు తీసుకుంటూ నడవాలి

తిరుపతి,మార్చి18 : శ్రీ పరాభవ నామ సంవత్సరంలో వ్యక్తిగతంగానూ.. సామాజికంగానూ .. ఆలోచలను సక్రమంగా ఉంచే కాలమని పండితులు చెబుతున్నారు. మార్చి19న ప్రారంభమయ్యే పరాభవనామ సంవత్సరంలో ప్రతి విషయంలో స్పష్టత ఉండే అవకాశంఉంది. ఇంకా విద్యారంగంలో పెనుమార్పులకు అవకాశం.. సమాజ సేవ.. ఐకమత్యత మొదలగు విషయాల్లో గణనీయమైన ప్రభావం ఉంటుంది. ఆర్థిక పరంగా మెరుగైన ఫలితాల కోసం దీర్ఘకాలిక అభివృద్ధిపై దృష్టి పెట్టాలని పండితులు అంటున్నారు. ఏ పండుగ అయినా.. వ్యక్తిగత శ్రేయస్సుతో పాటు సమాజ శ్రేయస్సు కూడా ముఖ్యం. ప్రతి రోజు సమాజ సేవ చేయడానికి ఎవరికి అవకాశం ఉండదు. అందువలన కొత్త సంవత్సరం రోజు శ్రీ పరాభవ నామ సంవత్సరంలో సేవా సంకల్పంతో ముందడుగు వేసి.. విద్య, వైద్యం, పునరావాస సేవలకు మన వంతు సహకారం అందించి. .వికలాంగులకు..అనాథ పిల్లలకు.. పేదవారికి చేయూత నిచ్చి . వెలుగు అనే ఆశను నింపుదాం. . .. అసలైన పుణ్యకార్యంలో భాగస్వాములయి.. . సమాజానికి మనవంతు సేవ చేద్దాం. ఈ ఏడాది దేశ భవిష్యత్? ఎలా ఉంటుంది.. ఏ పండితుని పంచాంగ శ్రవణం వినాలి.. అనే విషయాల గురించి చర్చించుకుంటున్నారు.. కొత్త సంవత్సరం పరాభవనామ సంవత్సరం.. ప్రపంచానికి సవాళ్ల సంకేతమా.. అవమానాలు.. అపజయాలు ఎలా ఉంటాయి.. అన్న సంశయాలు ఉన్నాయి. జ్యోతిషశాస్త్రం ప్రకారం తెలుగు కొత్త సంవత్సరం శ్రీపరాభవ నామ సంవత్సరంలో రాజకీయంగా సంచలనాలు.. పెనుమార్పులు జరిగే అవకాశం ఉందిం. పలు దేశాల్లో రాజకీయ సంక్షోభానికి దారితీసే పరిస్థితులు ఎక్కువుగా ఉన్నాయి. ఇక ఆర్థిక విషయాలను పరిశీలిస్తే అనేక విధాలుగా ఒడిదుడుకులు ఉండే అవకాశం ఉందని జ్యోతిష్య నిపుణులు చెప్తున్నారు. ఇప్పటికే రష్యా.. ఉక్రెయిన్? యుద్ధం నాలుగేళ్లుగా కొనసాగుతుంది. ఇప్పుడు ఓ పక్క అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు.. ఇరాన్ తో తలపడుతుంది. అటు కొన్ని దేశాలు.. ఇటు కొన్ని దేశాలు ఇప్పటికే తమ మద్దతును ప్రకటించాయి. హార్మోజ్ జలసంధి నుంచి అమెరికా యుద్ధ నౌకలు వెళ్లేందుకు చైనా అభ్యంతరం తెలిపింది. ఇదే బాటలో మరికొన్ని దేశాలు కూడా ఉన్నాయి. అమెరికా ఏమాత్రం వెనక్కుతగ్గడం లేదు. అక్కడ పరిస్థితి అలా ఉంటే పాకిస్థాన్?.. ఆఫ్ఘనిస్తాన్ కూడా ఒకరిపై మరొకరు బాంబులు విసురుకుంటున్నారు. ఈ పరిణామాలు పరాభవనామ సంవత్సరంలో ఇంకా పెచ్చే మీరే అవకాశాలతో పాటు .. ప్రపంచంలో ఆర్థిక పరిస్థితిలో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో ఆటంకాలు, అవరోధాలు, సవాళ్లు, సమస్యలు, అవమానాలను సూచిస్తోంది. కొన్ని దేశాలకు అపజయాలు తప్పవంటున్నారు పండితులు.అంచనా వేస్తున్నారు. . వీటి ప్రభావం పాలకుల మీద, ప్రజల మీద తీవ్రస్థాయిలో ఉండబోతోందని చెబుతున్నారు జ్యోతిష్య పండితులు. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో అవాంఛనీయ ఘటనలు జరిగే అవకాశం ఉందని... ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. పరాభవ నామ సంవత్సరమనే పేరు ముఖ్య ఉద్దేశం అహంకారాన్ని వదిలిపెట్టి జ్ఞానంతో, వినయంతో లోపాలను సరిదిద్దుకుని అధిగమించడం, పురోగతి చెందడమే అయినా.. ప్రజలు.. పాలకులు..తీసుకొనే నిర్ణయాలతో ప్రతికూల పరిణామాలు జరిగే అవకాశం ఉంది. ఏది ఏమైనా కొత్త సంవత్సరంలో ఎవరికి వారు జాగ్రత్తగా ఉంటే విజయాలు, సాఫల్యాలను సాధించే అవకాశం కూడా ఉందని కూడా పండితులు చెబుతున్నారు.

## కొత్త జీవితం ప్రారంభానికి సూచిక

### సంప్రదాయబద్ధంగా పండగ జరుపుకోవడం ఆనవాయితీ

యాదగిరిగుట్ట,మార్చి18 : ఉగాది పండుగ తెలుగు వారి జీవితాల్లో కొత్త ఆశలను నింపే పండగు. సంస్కృతి.. సంప్రదాయాలకు.. ధర్మబద్ధ జీవన విధానాన్ని ప్రారంభించిన రోజు. ఇలాంటి ముఖ్యమైన రోజున మన జీవితాలను ఆధ్యాత్మిక పరంగా.. సేవా పరంగా ఎన్నో కార్యక్రమాలు చేయాలని పండితులు చెబుతున్నారు. చైత్ర శుద్ధ పాడ్యమి తిథి ఉదయం 6.53 గంగలకు ప్రారంభమవుతుంది. పాడ్యమి తిథి మార్చి 20 ఉదయం 04:54 గంటలకు ముగుస్తుంది. కావున పండితులు తెలిసిన వివరాల ప్రకారం ఉదయం సమయంలో పాడ్యమి తిథి ప్రాబల్యం ఉండటం వల్ల మార్చి 19నే ఉగాది పర్వదినంగా భావిస్తారు. ఉగాది రోజున ప్రాత: కాలంలో కాలకృత్యాలు తీర్చుకొని ఇంటిని శుభ్రం చేసుకోవాలి. తరువాత ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి.. గడపలను పసుపు.. కుంకుమతో అలంకరించాలి. పూజా మందిరంలో కలశాన్ని ఏర్పాటు చేసుకోవాలి. కుటుంబంలో కలశాన్ని ఏర్పాటు చేసుకొనే ఆచారం లేకపోతే అవసరం లేదు. కుల దైవాన్ని ఆవాహన చేసుకోవాలి. ముందుగా కొత్త సంవత్సరానికి సంబంధించిన సంకల్పాన్ని చెప్పుకొని.. గణపతి పూజ చేసుకొని.. విష్ణుమూర్తిని.. లక్ష్మీదేవిని.. పరమేశ్వరునికి పూజలు చేయాలి. షోడసోపచార పూజలు చేసి.. ధూపం.. దీపం.. హారతి తరువాత ఉగాది పచ్చడిని స్వామివారికి నివేదించి ప్రసాదంగా తీసుకోవాలి. ఉగాది పచ్చడిని నైవేద్యంగా సమర్పించడం ద్వారా జీవన తత్వాన్ని గుర్తుచేసుకుంటారు.తరువాత మహానివేద్యం సమర్పించాలి. ఈ విధంగా చేయడం ఎంతో కాలంగా వస్తున్న ఆచారం.. ఇంట్లో పూజ అనంతరం... దగ్గరలోని దేవాలయానికి వెళ్లాలి. ఉగాది రోజున పంచాంగ శ్రవణం వినాలి. ఇది ఒక ప్రాచీన ఆచారమని పండితులు చెబుతున్నారు. పంచాంగం అనేది తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణం వంటి 5 ముఖ్య అంశాలను వివరిస్తుంది. కొత్త సంవత్సరంలో జరిగే ఖగోళ మార్పులు .. వాటి ప్రభావాలను తెలియజేస్తాయి. పంచాంగ శ్రవణం ద్వారా ఆ సంవత్సరంలో వర్షపాతం, వ్యవసాయం, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ స్థితిగతులు, సామాజిక శాంతి వంటి అంశాలపై సంక్షిప్త అవగాహన లభిస్తుంది. తరువాత బ్రాహ్మణులకు వస్త్రదానం .. దక్షిణ తాంబూలం ఇచ్చి.. వారి ఆశీర్వాదాలను తీసుకోవాలి. తెలుగు పంచాంగం ప్రకారం మొత్తం 60 సంవత్సరాలు ఉంటాయి. ఇవే పునరావృతమవుతుంటాయి.

## ఆత్మపరిశీలనతో అడుగు వేయాలి

### పరాభవంలో అప్రమత్తంగా ఉండాలి

విజయవాడ,మార్చి18 : తెలుగువారి నూతన సంవత్సరం పరాభవనామ సంవత్సరం. జ్యోతిష్యశాస్త్రం ప్రకారం పరాభవం అంటే గర్వం.. అహంకారం.. స్వార్థం అని అర్థం. పండితులు తెలిపిన వివరాల ప్రకారం.. పరాభవం అంటే ఏమిటి.. కొత్త సంవత్సరం విశేషాలు.. రహస్యాలు ఏమిటి.. తెలుగు పంచాంగం ప్రకారం.. కొత్త సంవత్సరం.. పరాభవ నామ సంవత్సరం మార్చి 19న ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరం గురించి .. ఆధ్యాత్మికంగా పరిశీలించినట్లైతే.. ఇలాంటి వ్యతిరేక లక్షణాలను లక్షణాలను జయించి వినయం వైపు నడిపించే కాలాన్ని సూచిస్తుంది. ప్రతి వ్యక్తి తన లోపాలను గుర్తించి..వాటిని అధిగమించడానికి ప్రయత్నించే సంవత్సరమని పండితులు వివరిస్తున్నారు. పరాభవం అంటే ఏమిటి..పురాణాల ప్రకారం తెలుగు కాలచక్రంలో 60 సంవత్సరాలు ఉంటాయి. ఈ చక్రంలో పరాభవ అనేది 40వ సంవత్సరం. సంస్కృతంలో ..పరాభవ.. అంటే ఓటమి.. అపజయం .. అవమానం అనే అర్థాలు ఉన్నాయి. కాని జ్యోతిష్యనిపుణులు , ఆధ్యాత్మిక పండితుల విశ్లేషణ ప్రకారం .. పరాభవ నామ సంవత్సరానికి లోతైన తాత్పర్యం ఉందని చెబుతున్నారు. కొత్త సంవత్సరం పేరులో ప్రతికూలత ఉన్నా కాని.. మనిషి జీవితంలో మార్పు, ఆత్మపరిశీలన, ఆత్మవికాసాన్ని సూచించేందుకు ఒక సంకేతమని చెబుతున్నారు. అహంకారంపై విజయం : కొత్త సవంత్సరం.. పరాభవ నామ సంవత్సరం పేరు ఆధారంగా స్వార్థం.. అహంకారం.. గర్వం.. మొదలగు చెడు లక్షణాలను వదలి.. మంచిగా.. అందరి మన్నలు పొందేలా ఈ తెలుగు సంవత్సరం ( పరాభవ) సూచిస్తుందని పండితులు చెబుతున్నారు.ప్రతి వ్యక్తి తనలోని లోపాలను గుర్తించి.. వాటిని అధికమించేందుకు ఈ ఏడాది ప్రయత్నించే దశ అని పండితులు చెబుతున్నారు. తెలుగు సంవత్సరం పరాభవ నామ సంవత్సరం.. ప్రతి మనిషి తన గత అనుభవాలు... తప్పులు... విజయాల గురించి ఆలోచించి... వాటి నుంచి పాఠాలు నేర్చుకునే సమయంగా భావిస్తారు. ఇది వ్యక్తిత్వ వికాసానికి దారితీసే ఒక ఆత్మపరిశీలనా దశను సూచిస్తుంది. ప్రతి వ్యక్తికి కూడా కొంతమంది శత్రువులు ఉంటారు. పలు ఆధ్యాత్మిక గ్రంథాల్లో చెప్పిన విధంగా అరిషడ్వర్గాలు.. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు.. మనిషి ఎదుగుదలను అడ్డుకోవడం.. శత్రువులను పెంచే అంతర్గత శత్రువులు ఉంటారు. పరాభవ నామ సంవత్సరంలో ఇలాంటి ఎనిమీస్?పై విజయం సాధించి.. ధర్మబద్ధంగా జీవితం గడిపేందుకు ఒక సూచన అని పండితులు చెబుతున్నారు. తెలుగు పంచాంగ చక్రం ప్రతి 60 సంవత్సరాలకు ఒకసారి పునరావృతమవుతుంది. తెలుగు కాలచక్రంలోని 60 సంవత్సరాలను పండితులు మూడు భాగాలుగా విభజిస్తారు. ఈ 60 సంవత్సరాలను బ్రహ్మ, విష్ణు, శివ విభాగాలుగా చెప్పబడతాయి. ఈ విభాగాలలో పరాభవ సంవత్సరం విష్ణువుకు కేటాయించిన రెండవ విభాగంలో చివరి సంవత్సరమని పండితులు చెబుతున్నారు. కొత్త సంవత్సరం పేరు వినడానికి ప్రతికూలంగా అనిపించి నప్పటికీ.. పరాభవ అనే పదాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే.. ఓటమి కాదు.. అది మన లోపాలను గుర్తించి.. అలాంటి వాటిని జయించే మార్గాన్ని సూచిస్తుందని అంటున్నారు జ్యోతిష్య పండితులు. ప్రతి మనిషిలో కూడా ఎంతో కొంత అహంకారం ఉంటుంది. దానిని తగ్గించి...ఆత్మపరిశీలన చేసుకొని.... సత్యంగా..ధర్మంగా ఉండి ముందుకు సాగాలని సూచించే ఒక ఆధ్యాత్మిక సందేశాన్ని ఈ సంవత్సరం ప్రతిబింబిస్తుందని పండితులు చెబుతున్నారు.


## యూరియా యాప్‌తో రైతులకు నానా యాతన

### అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల

హైదరాబాద్,మార్చి18 : కాంగ్రెస్ సర్కారు యూరియా యాప్ పేరుతో రైతులను వేధిస్తున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. రాష్ట్రంలో 50 శాతం మంది రైతుల దగ్గర స్మార్ట్‌ఫోన్‌లు లేవని, ఇక స్మార్ట్ ఫోన్‌లు ఉన్న 50 శాతం మందిలో కూడా 50 శాతం మందికి యాప్‌ను ఎలా ఉపయోగించాలో తెలియదని అన్నారు. ఇలా మొత్తంగా 75 శాతం మంది రైతులు యూరియా యాప్‌తో ఇబ్బందులు పడుతున్నారని వేముల ప్రశాంత్‌రెడ్డి చెప్పారు. వారంతా మీ సేవా కేంద్రాలకు పోయి యూరియా బుక్ చేయించుకోవాల్సి వస్తున్నదని తెలిపారు. ఆ తర్వాత మరో రోజు వెళ్లి యూరియా తెచ్చుకోవాల్సి వస్తుందని అన్నారు. ఇలా రెండు రోజులు సమయం రైతుకు వృథా అవుతున్నదని చెప్పారు. ఇక ఒక దఫాలో 5 బస్తాల కంటే ఎక్కువ యూరియా ఇవ్వడంలేదని స్పీకర్ దృష్టికి తీసుకొచ్చారు. దాంతో మూడు నాలుగు ఎకరాల్లో మక్క పంట వేసిన రైతు మూడు దఫాల్లో రెండేసి రోజుల చొప్పున మొత్తం ఆరు రోజులు యూరియా కోసం తిరగాల్సి వస్తున్నదని చెప్పారు. మండలానికి ఒక్క కేంద్రంలో మాత్రమే యురియా ఇస్తుండటంతో చాలా గ్రామాల రైతులు ఎక్కువ దూరం వెళ్లాల్సి వస్తుందని అన్నారు.

## ఉగాది రోజు ఆలయదర్శనం శుభం

వేములవాడ,మార్చి18 : తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని మార్చి 19వ తేదీ గురువారం ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు. ఈ రోజు ఏం చేస్తే.. ఏడాదంతా అదే జరుగుతుందనే ఒక భావన తెలుగు ప్రజలలో బలంగా ఉంది. గతేడాది కొంత కష్టంగా ఉంది. ఈ ఏడాది అయినా బాగుంటుందా అని చాలా మంది అనుకుంటూ ఉంటారు. అలాంటి వారు ఉగాది పర్వదినం వేళ.. ఇలా చేయడం వల్ల ఏడాదంతా శుభ ఫలితాలు పొందవచ్చని పండితులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల కష్టాలు తొలగి.. ఆనందంగా ఉండొచ్చని అంటున్నారు. కొత్త ఏడాది ఎలా ఉండబోతోంది.. గ్రహాల ప్రభావం ఏ రాశుల మీద ఎలా ఉందనేది పండితుల ద్వారా తెలుసుకోవచ్చు. ఈ పండగ రోజు.. దేవాలయానికి వెళ్లి దర్శనం చేసుకుంటే కుటుంబానికి శుభం కలుగుతుందని పండితులు చెబుతారు. ఆ రోజు పెద్దల ఆశీర్వాదం తీసుకోవాలి. అలా తీసుకోవడం వల్ల ఆయురారోగ్యాలు, విజయాలు కలుగుతాయి. ఉగాది వేళ.. మీకు తోచిన వాటిని దానం చేస్తే ఎంతో పుణ్యం కలుగుతుంది. అన్నదానం, వస్త్రదానం ఇలా ఏదైనా చేయవచ్చు. ఉగాది రోజు కొత్త పనులు ప్రారంభిస్తే మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. చేపట్టిన పనుల్లో అడ్డంకులు ఉండవు. కొత్త ఏడాది మంచి ఆలోచనలతో ప్రారంభించాలి. ఉగాది నుంచి ఈ ఏడాది అంతా బాగా కలిసి రావాలని మనస్సులో సంకల్పం చెప్పుకొని.. కొత్త పనులు ప్రారంభించాలి. ఉగాది రోజు గణపతి ఆలయానికి వెళ్లి గరికను సమర్పిస్తే శుభం కలుగుతుంది. ఎర్రటి పుష్పాలను సమర్పిస్తే.. శుభ ఫలితాలు కలుగుతాయి. వినాయకుడు విఘ్నాలను తొలగిస్తాడు. ఈ రోజు ఓం గం గణపతయే నమ: అంటూ సాధ్యమైనన్ని సార్లు ఈ మంత్రాన్ని స్మరణ చేసుకోవాలి. ఉగాది రోజు ఇలా చేయడం వల్ల ఏడాదంతా ఐశ్వర్యం, ఆనందం, శుభాలు కలుగుతాయి.



## ఆధ్యాత్మికం

# స్తంభించిన నీటి సరఫరా

## రోడ్డెక్కిన మహిళలు కాలి బిందెలతో నిరసన

- కన్నెత్తి చూడని ప్రజాప్రతినిధులు అధికారులు
- పట్టించుకునేవారే కరువయ్యారని మహిళల తీవ్ర ఆవేదన

**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** బుధవారం రోజున రామగుండం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ ఇందిరమ్మ కాలనీ ఆదర్శ కాలనీ హనుమాన్ నగర్ లలో నివసిస్తున్న పలు కాలనీలకు సంబంధించి మున్సిపల్ వాటర్ గత మూడు రోజులుగా సరఫరా లేక అలాగే జెన్కో నుండి వచ్చే సాగునీటి సరఫరా నిలిపివేసిన నేపథ్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ గుట్ట ప్రాంతం కాబట్టి అక్కడ బోర్వెల్కు గాని బావులను కానీ ఏర్పాటు చేయడానికి అవకాశం లేనందున త్రాగు నీటితో పాటు నిత్యావసరాలకు కూడా ఒక చుక్క నీరు లేదని మహిళలందరూ కాలి బిందెలతో రోడ్లమీద నిలబడి మేము ఇన్ని రోజుల నుండి నీటి గురించి ఇన్ని అవస్థలు పడుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు కన్నెత్తి కూడా చూడకుండా ఉండడం మమ్మల్ని విస్మయానికి గురి చేస్తున్నదని అలాగే సంబంధిత మున్సిపల్ సిబ్బంది ఇటువైపు రావడమే మానేశారని నీటి సమస్య గురించి



ఫోన్ చేస్తున్న స్పందించకపోవడం వాళ్ల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నదని అటు ఓటేసి గెలిపించిన ప్రజాప్రతినిధులు ఇటు ప్రజలకు సర్వీస్ అందించాల్సిన సిబ్బంది తప్పించుకొని తిరుగుతున్న వైనం సిగ్గుచేటని ఇకనైనా వీలైనంత త్వరగా మంచినీటి కుళాయి ద్వారా నీటిని సరఫరా అందజేయాలని మహిళలంతా ఖాళీ బిందెలతో రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేయడం జరిగినది.

# మున్సిపల్ కమిషనర్‌కు ఘన సన్మానం..

**జమ్మికుంట మార్చి 18 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ ఇంటి పన్ను వసూళ్లలో 100% శాతం పూర్తిచేసి తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావిద్ తో పాటు కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ యండి ఆయాజ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జమ్మికుంట పురపాలక సంఘంను తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన సందర్భంగా వారికి మా ప్రత్యేక అభినందనలు, మీలాంటి వారు మా పాలకవర్గంలో సమయంలో ఉండడం సంతోషకరం మీలాంటి వారికి మా పాలకవర్గం ఎప్పుడూ అందుబాటులో ఉండి మీ సూచనలు సలహాలతో మన జమ్మికుంట పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో అన్ని రకాలుగా ప్రతిదానిలో మన జమ్మికుంట మున్సిపల్ తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండడంకోసం మేము ఎల్లవేళల కృషిచేస్తామని తెలుపుతూ ఇంటి పన్ను వసూళ్లలో తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.





## స్టాంప్‌లను బ్లాక్‌లో అమ్ముకుంటున్నారని విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పిర్యాదు

- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్

**కరీంనగర్ టౌన్, మార్చ్18(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో ఉన్న జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో నుండి వంద రూపాయల స్టాంప్ పేపర్స్ తీవ్రంగా కొరత ఉందని వెంటనే ప్రజలందరికీ అందేలా వచ్చేలాగా చర్యలు తీసుకోవాలనిరిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ)రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. కొంత మంది లైసెన్స్ తీసుకున్న స్టాంప్ వెండర్స్ బ్లాక్ లో వంద రూపాయల స్టాంప్ పేపర్లు ఎక్కువ రేట్లులకు అమ్ముతున్నారని అవేధ వ్యక్తం చేశారు. వెంటనే స్టాఫ్ వెండర్స్ పై విచారణ చేపట్టి చర్యలు తీసుకొని కరీంనగర్ లో లైసెన్స్ తీసుకున్న ప్రతి స్టాప్స్ బైండర్స్ కు 100 రూపాయల స్టాంప్ పేపర్స్ అందేలా చర్యలు తీసుకోవాలి. కరీంనగర్‌లో కొందరే లైసెన్స్ ఉనన్న స్టాంప్ పేపర్స్ బ్లాక్ లో అమ్మడం వల్ల కరీంనగర్ పట్టణంలో తీవ్రంగా కొరత ఏర్పడిందని, వెంటనే కరీంనగర్ లో కొరత లేకుండా చూడాలని జిల్లా రిజిస్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. వినతిపత్రం ఇచ్చిన వారిలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్, అంగిడి కుమార్ జిల్లా అధ్యక్షుడు పి.డి.ఎస్.యు, చెంచల నవీన్. జిల్లా అధ్యక్షుడు యం.ఎస్.ఎఫ్,కనకం నరేష్. జిల్లా



ఉపాధ్యక్షుడు యం.ఎస్. ఎఫ్, కాశిపాక అజేయ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.పి., గందె కొమురయ్య ముదిరాజ్, బి. సి సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు ఉగాది వేడుకలు

**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్):** పటాన్ చేరు మండలం ముత్తంగి గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బుధవారం ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల ప్రాముఖ్యతను యువతరానికి తెలియజేసి నైతిక విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి దోహదపడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి .హెచ్ రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి ప్రాముఖ్యత, తెలుగు నూతన సంవత్సర విశిష్టత పై వివరణలు ఇస్తూ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. సాంప్రదాయ వేషధారణలో విద్యార్థుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ



సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతి విలువలను అలవరుచుకోవాలని, అదే నిజమైన విద్య లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు చురుకుగా పాల్గొనగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహిస్తూ సహకరించారు. మొత్తం మీద ఈ వేడుకలు విద్యార్థుల్లో సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందించేలా విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

## కరాటే పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ....



**సుల్తానాబాద్, మార్చి 18(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పథకాలు సాధించారు. ఈనెల 16న కరీంనగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు కట విభాగంలో ఏ తరుణ్, వి మనోబిరామ్, జతిన్, ధనుష్ బంగారు పథకాలు సాధించగా కట విభాగంలో మైత్ర వరుణ్, అనీష్, రిత్విక్, రజత, కాంస్యం పథకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కనకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యమ అమరుడికి గౌడ సంఘం ఘన నివాళులు



**మానకొండూర్, మార్చి18(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం చెంజర్లకు చెందిన తెలంగాణ ఉద్యమ అమరవీరుడు సుదగోని రాజేష్ గౌడ్ 15వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రదాన కూడలి వద్ద ఉన్న రాజేష్ గౌడ్ విగ్రహనికి గౌడ సంక్షేమ సంఘ నాయకులు పూల మాల వేసి నివాళులర్పించి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ..... ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పాల్గొని తెలంగాణా వస్తదో రాదోనన్న మనస్థాపంతో రాజేష్ గౌడ్ ఆత్మబలిదానం చేసుకుని అమరుడై య్యాడన్నారు. రహదారి వెడల్పు పనుల్లో తొలగించినా రాజేష్ గౌడ్ విగ్రహాన్ని పునర్నిర్మిం చుకోవడం ఎంతో గొప్ప విషయమని నాయకులు పేర్కొన్నారు.రాజేష్ గౌడ్ తల్లిదండ్రులు సుదగోని నిర్మల-వీరస్వామి గౌడ్, గౌడ సంక్షేమ సంఘ రాష్ట్ర నాయకులు మల్యాల రాములు గౌడ్, జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్, తిమ్మాపూర్ మండలాధ్యక్షుడు రావుల శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ ఇంచార్జి గోపగోని నవీన్ గౌడ్,గ్రామ నాయకులు సింగం నర్సయ్య గౌడ్, బుర్ర చంద్రయ్య గౌడ్, సుదగోని రవి గౌడ్, మూల రాజు గౌడ్, చరణ్ కుమార్ గ్రామ ప్రజలు తదితరులు రాజేష్ గౌడ్‌కు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## నవోదయలో మరో విజయం సాధించిన వశిష్ట


### - సీటు సాధించిన గూడెం విద్యార్థి పలువురి అభినందనలు




**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పొత్కపల్లిలోని వశిష్ట ఇంగ్లీష్ మీడియం పాఠశాల 2025-26 విద్యా సంవత్సరంలో నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాధించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నది. గూడెం గ్రామానికి చెందిన వీరముష్టి సతీష్ కుమారుడు తేజ్ ఈ విజయాన్ని సాధించి స్కూలుకు గర్వకారణంగా నిలిచాడు. గ్రామీణ ప్రాంతంలో నుంచి ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు అని నిరూపిస్తూ వశిష్ట స్కూల్ మరోసారి తన విద్యా ప్రమాణాలను స్పష్టంగా చాటుకున్నది. ప్రతిభకు కృషి జోడిస్తే అసాధ్యం అనేది లేదని ఈ విజయం చెబుతోంది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ మ్యాడగోని కిషన్ గౌడ్ విద్యార్థి తేజ్ ను అభినందించి మాట్లాడుతూ... వశిష్ట స్కూల్ లో విద్య అంటే కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదు, ప్రతి విద్యార్థిలోని సామర్థ్యాన్ని వెలికి తీసి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే మా లక్ష్యంఅంటూ తేజ్ సాధించిన ఈ విజయం మా బోధన విధానానికి ప్రతిబింబం అని పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా వరుస విజయాలతో ముందుకు సాగుతున్న వశిష్ట ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు పటిష్టమైన పునాది క్రమశిక్షణ మరియు పోటీ పరీక్షలపై దృష్టితో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ప్రతి విద్యార్థిని వ్యక్తిగతంగా గైడ్ చేస్తూ వారి లక్ష్యసాధనలో భాగస్వామిగా నిలుస్తోంది. రాబోవు రోజుల్లో మరిన్ని విజయాలు సాధిస్తూ వశిష్ట అనే పేరును విశిష్టంగా నిలబెట్టాలనే సంకల్పంతో ముందుకు నడుస్తామని తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది,తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు తేజ్‌ను అభినందించారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

**రామగిరి, మార్చి 18(ది క్రైమ్ న్యూస్):-** రామగుండం-త్రీ , అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు బుధవారం నాడు రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ఆదేశాల మేరకు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 185 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 34 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 12 మంది ఉద్యోగులు హాజరై,10 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వోటుజియం యం.రామ్మోహన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్ర రెడ్డి, ఎన్.శ్రీనివాస రావు, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి.సునీల్ ప్రసాద్ ఎస్టేట్స్ అధికారి ఎస్.శ్యామల, సివిల్ విభాగం అధికారి దుర్గం శ్రీనివాస్,క్వార్టర్ల విభాగం సిబ్బంది రమ్యరెడ్డి, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలపై అప్రమత్తం

## ● అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదేశాలు

**సంగారెడ్డి (పటాన్చెరు) మార్చ్ 18(ది క్రైమ్ న్యూస్ ):** సంగారెడ్డి జిల్లాలో అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని ప్రతి కాలనీలో పారిశుధ్యం, మంచినీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. బుధవారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఇంద్రేశం, ఇస్నాపూర్, గడ్డపోతారం, జిన్నారం, గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్లు, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్, జలమండలి, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ, అమీన్పూర్, రామచంద్రపురం, భారతి నగర్, బొల్లారం వార్డుల్లో ప్రతి కాలనీకి తగిన పారిశుధ్య సిబ్బందిని కేటాయించి, వారి పనితీరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని ఆదేశించారు. సిబ్బంది సమస్యలను తెలుసుకుని అవసరమైతే కొత్త సిబ్బందిని నియమించాలని సూచించారు. అలాగే సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా త్వరలోనే పారిశుధ్య వాహనాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.15 కోట్ల చొప్పున నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. ఈ నిధులతో అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.



వేసవికాలం దృష్ట్యా అమీన్పూర్ సర్కిల్ పరిధిలో ఎక్కడా మంచినీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు అజయ్ రెడ్డి, తిరుపతి, వెంకట కిషన్, వెంకటరామయ్య, దశరథ్, డి.ఈ వెంకటరమణ, జలమండలి డీజీఎం శివతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రంజాన్ ప్రార్థన స్థలాలను సందర్శించిన సీపీ గౌష్ ఆలం

## ● భద్రతా ఏర్పాట్లపై అధికారులకు కీలక ఆదేశాలు

**కరీంనగర్ టౌన్, మార్చ్18(ది క్రైమ్ న్యూస్):** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించే ఈద్గాల వద్ద భద్రతా ఏర్పాట్లను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్శనలో భాగంగా సీపీ నగరం లోని ఈ క్రింది ప్రధాన ప్రాంతాలను సందర్శించారు. సాలెహ్ నగర్ ఈద్గా, సప్తగిరి కాలనీ ఈద్గా, కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్ ముందుగల ఈద్గాలతోపాటు పలు ప్రార్థనా స్థలాలను సీపీ సందర్శించారు. సందర్శన అనంతరం సీపీ స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రార్థనలు జరిగే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఈద్గాల వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈద్గాల వైపు వచ్చే రహదారులలో ట్రాఫిక్ జామ్ కాకుండా ఉండేందుకు, అవసరమైన చోట ముందస్తుగా రూట్ డైవర్షన్ (దారి మళ్లింపు) చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ ఏసీపీని ఆదేశించారు. స్థానిక కమిటీలతో సమన్వయం చేసుకుంటూ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీ వెంట స్థానిక ఏసీపీలు, సీఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# సుల్తానాబాద్ శ్రీరామ్ నగర్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు

**సుల్తానాబాద్, మార్చి18(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శ్రీరామ్ నగర్ వీది ప్రజలంతా మాజీ మున్సిపల్ కో ఆప్షన్ మేంగనీ రాధ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వాడ ప్రజలు అంతా ఐకమత్యంతో పోచమ్మ బోనాలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాడ ప్రజలు మహిళలు బోనం ఎత్తుకొని శోబయాత్రగా బయలుదేరి పురవీధుల గుండా పోచమ్మ తల్లి వద్దకు చేరుకొనీ పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మేకలతో మొక్కులు చెల్లించినారు. ఇట్టి కార్యక్రమంలో విజ్ఞాన్ హై స్కూల్ కరస్పాండెంట్ అబ్బు బుచ్చిరెడ్డి వారి స్కూలు బృందంచే పోచమ్మ బోనాల పాట లతో నృత్యం చేయించినారు ఇట్టి విషయమై చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉగాదికి ముందు 33 కోట్ల దేవతలకు ముందు పోచమ్మ తల్లి దీవెనలు అందరిపై ఉండాలని పోచమ్మ తల్లికి బోనాలతో కొబ్బరికాయలు కోళ్లు మేకలతో మొక్కలు చెల్లించడం ఆనవాయితుగా వస్తున్నది అందులో భాగంగానే బుధవారం శ్రీరామ్నగర్ వీధి నుండి మహిళలు బోనాలతో డప్పు చప్పులతో పోచమ్మ తల్లిని సేవించుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ వాడ ప్రజలే కాదు మున్సిపల్ పరిధి జిల్లా ప్రజలు అందరు సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని పోచమ్మ తల్లిని



వేడుకున్నారు ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి రౌతు రవీందర్ కత్తెర్ల పోచమల్లు మింగని శ్రీనివాస్ గొట్టం అంజయ్య రమేష్ అనిల్ శ్రీనివాస్ వేనగంటి రమేష్ రేషవేణి రమేష్ వాడ ప్రజలు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్వతి పరమేశ్వర కళ్యాణంలో పాల్గొన్న వెలిచాల రాజేందర్ రావు





**కరీంనగర్ టౌన్, మార్చ్18(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ పాత బజార్ శివాలయంలో బుధవారం జరిగిన పార్వతి పరమేశ్వర కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివార్లకు రాజేందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు పురాణం మహేశ్వర శర్మ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆకుల నర్మదా నర్సన్న, ఆకుల నందిని ఉదయ్ కాంగ్రెస్ నాయకులు జల్లోజు శ్రీనివాస్ రేగొండ సందీప్ దుగ్గ మహేందర్ పోరెడ్డి శ్రీధర్, పోరండ్ల రమేష్ వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రతి ఒక్కరు విజయం సాధించాలి

- ముందస్తుగా తెలుగు సంవత్సరం వేడుకలు - పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి







**రామగిరి, మార్చి 18(ది క్రైమ్ న్యూస్):-** తెలుగు సంవత్సరమైనా ఉగాది వేడుకలు కాకతీయ పాఠశాలలో ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం మంథని పట్టణం కాకతీయ పాఠశాలలో శ్రీ పరాభవ నామ సంవత్సర వేడుకలను అత్యంత వైభవంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ముందస్తుగా ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి ప్రతి ఒక్కరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఉగాది పచ్చడి, భక్ష్యాలు అందరికీ పంపిణీ చేశారు. తెలుగుదనం ఉట్టిపడేలా ఏర్పాటుచేసిన కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థుల ఉద్దేశించి ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి తెలుగు సంవత్సరాల పైట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. సాంప్రదాయ బద్ధంగా ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులందరూ పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. యుగం ప్రారంభమైన సందర్భంగా జరుపుకునే అత్యంత గొప్ప పండుగ ఉగాది అని పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ప్రస్తుత సాంకేతిక రోజుల్లో తెలుగు సంవత్సరాలు మర్చిపోవడం జరుగుతుందని, ప్రతి విద్యార్థి వాటి యొక్క ఔన్నత్యాన్ని తెలుసుకోవాలని సూచించారు. ఉగాది వేడుకలలో విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి రెడ్డి, పావని రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ ఉల్లంఘించిన వారి పైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం

**- మంథని మున్సిపల్ ఆరు వ వార్డు కౌన్సిలర్ పోతర బోయిన శ్రీలత- క్రాంతి కుమార్**



**రామగిరి, మార్చి 18(ది క్రైమ్ న్యూస్):-** మహిళ కౌన్సిలర్ ను అవమానించి ప్రోటోకాల్ ఉల్లంఘించిన వారి పైన చర్యలు తీసుకోవాలని మంథని మున్సిపల్ ఆరు వ వార్డు కౌన్సిలర్ పోతర బోయిన శ్రీలత- క్రాంతి కుమార్ బుధవారం లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీని కలిసి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఇటీవలే మేము ప్రాతినిధ్యం వహించే బోయిని పేట వార్డులో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు కనీసం సమాచారం అందించకుండా ప్రత్యేక పారిశుద్ధం కార్యక్రమం నిర్వహించారని, ప్రోటోకాల్ ఉల్లంఘించి బీసీ మహిళ ప్రతినిధిని అవమానపరిచారని పేర్కొన్నారు. ప్రోటోకాల్ ఉల్లంఘించకుండా చూసుకునే ఆదేశాలు మున్సిపల్ సంబంధిత అధికారులకు ఇవ్వాలని ఆమె కోరారు.

# నేత్రదానం మహాదానం గొప్ప పుణ్యకార్యం

**- నేత్రదానం చేసిన గుండా సత్తయ్య కుటుంబానికి అభినందన పత్రం అందజేత**

**- మాజీ జెడ్పిటిసి, లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణా రెడ్డి**



**రామగిరి, మార్చి 18(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం బేగంపేట్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు గుండా సత్తయ్య మృతిచెందిన నేపథ్యంలో, వారి కుటుంబ సభ్యులు చేసిన గొప్ప సేవగా నేత్రదానం నిర్వహించబడింది. ఈ సందర్భంగా గుండా సత్తయ్య కుటుంబానికి అభినందన పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, సదాసేయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ సేవా నిర్ణయం సమాజానికి ఆదర్శంగా నిలిచిందని నిర్వాహకులు ప్రశంసించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి, లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ, నేత్రదానం అనేది మరణానంతరం కూడా ఇద్దరికి చూపు అందించే అత్యంత గొప్ప దానం అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నేత్రదానం చేసినందుకు గుండా సత్తయ్య కుటుంబ సభ్యులకు ద్వాదశ కార్యక్రమం సందర్భంగా అభినందన పత్రం అందజేసి, వారి సేవాభావాన్ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సదాశివ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ సెక్రటరీ నల్లవెల్లి శంకర్, ముల్మూరు శ్రీనివాస్, కాటం సత్యం, ముత్యాల శ్రీనివాస్, చంటి, సర్పంచ్ కుమార్, ఉప సర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్ తదితరులు పాల్గొని తమ మద్దతును తెలిపారు.

# రుద్రారంలో ఎల్లమ్మ పట్నాల పండుగ వేడుకలు

**- నాయకుల ఇళ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన కర్ర సత్యప్రసన్న**





**కరీంనగర్ టౌన్, మార్చ్ 18(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మండలంలోని రుద్రారం గ్రామంలో ఎల్లమ్మ పట్నాల పండుగ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకటరామిరెడ్డి గ్రామంలో పర్యటించి, పండుగ జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ శాఖ అధ్యక్షులు సంజీవ్ నివాసానికి వెళ్లిన సత్యప్రసన్న, వారి కుటుంబ సభ్యులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎంపీటీసీ దేవిక రాజశేఖర్ కుటుంబాన్ని, యూత్ కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ కుటుంబాన్ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి పండుగ శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఇటువంటి పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంచుతాయని కొనియాడారు. నాయకులు, కార్యకర్తల కుటుంబాలతో కలిసి పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న వెలిచాల రాజేందర్ రావు




**కరీంనగర్ టౌన్, మార్చ్18(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ లోని కరీంనగర్ ఫంక్షన్ హాలులో బుధవారం రాత్రి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, ముస్లిం మైనార్టీ నేతలు, మైనార్టీ సోదరులు పలువురుతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అదేవిధంగా ఎలగందులలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు.

# నిమిషాల్లో రూ. 1లక్ష విత్ డ్రా..
# పీఎఫ్ ఖాతాదారులు చేయాల్సిందిదే..




ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్) ఖాతా ప్రతి ఉద్యోగికి ఉంటుంది. ఇది పదవీవిరమణ తర్వాత జీవితానికి ఉపయోగపడేలా రూపొందించిన స్కీమ్. దీనిని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్ఓ) నిర్వహిస్తుంది. ప్రతి నెలా ఉద్యోగి నుంచి అలాగే తను పనిచేసే కంపెనీ నుంచి కొంత భాగం దానిలో జమవుతుంది. సాధారణంగా దీనిలో మొత్తాన్ని పదవీవిరమణ తర్వాత తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఎంప్లాయీ కంట్రిబ్యూషన్ నుంచి కొంత మొత్తాన్ని తీసుకునే వీలుంటుంది. వైద్య చికిత్స, వివాహాలు, విద్య, గృహ రుణాలు, గృహ నిర్మాణ ఖర్చులు వంటి నిర్దిష్ట ఆర్థిక అవసరాలకు దీని నుంచి నగదును ముందస్తుగా ఉపసంహరించుకునే వీలుంటుంది. అయితే ఎక్కువ శాతం మెడికల్ ఎమర్జెన్సీ వచ్చిన సమయంలోనే దీని నగదు విత్ డ్రా చేసేందుకు ఖాతాదారులు మొగ్గుచూపుతున్నారు. ఈ క్రమంలో అత్యవసర చికిత్సల వేళ పీఎఫ్ నుంచి నగదు ఎలా విత్ డ్రా చేసుకోవచ్చు? తెలియాలంటే ఈ కథనం .. మెడికల్ ఎమర్జెన్సీ వేళ పీఎఫ్ ఉపసంహరణ.. వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు లేదా ప్రాణాంతక పరిస్థితుల కారణంగా ఆస్పత్రిలో చేరిన సందర్భంలో, ఈపీఎఫ్ఓ ??సభ్యులు రూ. 1 లక్ష వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. గతంలో ఈ అడ్వాన్స్ తీసుకోవాలంటే ఆస్పత్రి నుంచి ఎస్టిమేషన్ సమర్పించాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు ఎటువంటి డాక్యుమెంటేషన్ అవసరం లేకుండానే రూ. లక్ష ఏక మొత్తంలో మెడికల్ అడ్వాన్స్ మంజూరు చేస్తున్నారు. ఎందుకంటే ప్రాణాంతకమైన అనారోగ్యాల విషయంలో, రోగిని అతని/ఆమె ప్రాణాలను కాపాడేందుకు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఆసుపత్రిలో చేర్చడం తప్పనిసరి అని, అటువంటి తీవ్రమైన పరిస్థితుల్లో ఆసుపత్రి నుంచి అంచనాను పొందడం సాధ్యం కాదని ఈపీఎఫ్ఓఈ నిర్ణయం తీసుకుంది. కొన్ని షరతులు ఉన్నాయి.. అయితే ఏక మొత్తంలో రూ. లక్ష విత్ డ్రా చేసే సమయంలో వ్యాధి చికిత్సకు సంబంధించి ఈఎస్ఐసీ లేదా సీజీహెచ్ఎస్ ఎంప్యానెల్డ్ హాస్పిటల్ వంటి ప్రభుత్వ లేదా ప్రభుత్వ రంగ విభాగంలో చేరిన వారు ఉపసంహరణలు చేయవచ్చు. ప్రైవేట్ ఆసుపత్రి విషయంలో మాత్రం ఈపీఎఫ్ఓ ప్రాథమికంగా కొన్ని అంశాలు తనిఖీ చేసి అడ్వాన్స్ ఇవ్వవచ్చా లేదా అనేది నిర్ణయిస్తారు. ఈపీఎఫ్ అడ్వాన్స్ క్లెయిమ్ ఇలా.. ఈపీఎఫ్ఓ పోర్టల్‌కి వెళ్లండి. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ పాస్‌వర్డ్‌ని నమోదు చేయండి. లాగిన్ చేయడానికి క్యాప్చా కోడ్‌ను టైప్ చేయండి. మీకు ఓపెన్ అయిన పేజీలో మీ బ్యాంక్ ఖాతా సమాచారాన్ని నమోదు చేసి, కొనసాగించడానికి "వ్యాలిడేట్" ఎంచుకోండి. ఈ సమాచారం మీ పీఎఫ్ ఖాతాకు లింక్ అవుతుంది. ఇప్పుడు, నిబంధనలు, షరతులను అంగీకరించడానికి "ఎస్"పై క్లిక్ చేయండి. ఆ తర్వాత "ఆన్‌లైన్ సర్వీసెస్" లింక్‌ని క్లిక్ చేసి, అనారోగ్యం కోసం క్లెయిమ్ ఫారమ్-31ని ఎంచుకోండి దీని తర్వాత, 'ప్రొసీడ్ ఫర్ ఆన్‌లైన్ క్లెయిమ్'పై క్లిక్ చేయండి. రోగి ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అయినట్లయితే, పీఎఫ్ ఉపసంహరణ సౌకర్యాన్ని పొందేందుకు ఒక ఉద్యోగి తప్పనిసరిగా 45 రోజులలోపు మెడికల్ బిల్లులను ఈపీఎఫ్ఓకి సమర్పించాలి. ప్రాసెస్ చేసిన తర్వాత, క్లెయిమ్ ఆమోదం కోసం యజమానికి ఇది వెళ్తుంది. సబ్‌స్క్రైబర్‌లు 'ఆన్‌లైన్ సర్వీస్' విభాగంలో 'క్లెయిమ్ స్టేటస్' ఎంపికను ఎంచుకోవడం ద్వారా మీ క్లెయిమ్ స్థితిని పర్యవేక్షించవచ్చు.

## ఏజెంట్లతో జాగ్రత్త సుమా? పెట్టుబడి పెట్టేముందు ఈ విషయాలు తెలుసుకోకపోతే నష్టపోతారు..



పెట్టుబడి పథకాలు మార్కెట్లో చాలానే ఉంటాయి. వాటిల్లో బెస్ట్ ఎంపిక చేసుకోవడం, దానిలో పెట్టుబడి పెట్టడం అనుకున్నంత సులభం కాదు. జాతీయ స్థాయిలో చాలా పథకాలు మనకు అందుబాటులో ఉంటాయి. వాటిని నేషనల్ సేవింగ్స్ స్కీమ్స్(ఎన్ఎస్ఎస్) అని పిలుస్తారు. వీటిల్లో పెట్టుబడి పెట్టేందుకు కొంత మంది ఏజెంట్ల ఆశ్రయిస్తారు. వారి ద్వారా తమ పెట్టుబడులను డైవర్సిఫై చేస్తుంటారు. అయితే మీ ఆర్థిక లక్ష్యాలను చేరుకోడానికి మీరు చేసే ఈ ప్రయత్నంలో మీరు విజయం సాధించాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.. ముఖ్యంగా ఏజెంట్ ద్వారా పెట్టుబడులు పెట్టే వారు ఈ విషయాన్ని తప్పక తెలుసుకోవాలి. అందుకే నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న టాప్ సేవింగ్స్ స్కీమ్స్, ఏజెంట్ ద్వారా వాటిల్లో పెట్టుబడులు పేట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్స్ రకాలు ఇవి.. నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, నేషనల్ సేవింగ్స్ స్కీమ్‌లలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న పథకాలు ఇవి.. పోస్ట్ ఆఫీస్ సేవింగ్ అకౌంట్ నేషనల్ సేవింగ్ రికరింగ్ డిపాజిట్ అకౌంట్ నేషనల్ సేవింగ్ టైమ్ డిపాజిట్ అకౌంట్ జాతీయ పొదుపు నెలవారీ ఆదాయ ఖాతా సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ కిసాన్ వికాస్ పత్ర పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ సుకన్య సమృద్ధి ఖాతా మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ 2023 వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు మీకు అధీకృత ఏజెంట్లు మీకు సహాయం చేస్తారు. అయితే వారిపై పూర్తిగా ఆధారపడటం మంచిది కాదు. ఏదైనా నిర్ణయాలు తీసుకునే ముందు మీ పరిశోధన చేయండి లేదా ఆర్థిక సలహాదారుని సంప్రదించండి నేషనల్ స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్ లో ఏదైనా ఖాతా ను మీరు వ్యక్తిగతంగా పోస్టాఫీసు/బ్యాంక్ బ్రాంచ్‌ను సందర్శించడం ద్వారా డబ్బును స్వయంగా జమ చేయవచ్చు. కిసాన్ వికాస్ పత్ర, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి ఖాతా వంటి నిర్దిష్ట పథకాలకు ఆన్‌లైన్ డిపాజిట్లు చేసే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇప్పుడు ఏజెంట్ల ద్వారా పెట్టుబడి పెట్టే ముందు చేయాల్సిన, చేయకూడని అంశాలను పరిశీలిద్దాం. మొదటిగా ఏజెంట్ల సర్టిఫికెట్ ఆఫ్ అథారిటీ, ఏజెన్సీ చెల్లుబాటు తేదీని తనిఖీ చేయడం ద్వారా అధీకృత ఏజెంట్ల గుర్తింపును తెలుసుకోండి. దరఖాస్తు ఫారమ్‌ను మీరే పూరించండి. అయితే, ఏజెంట్ సహాయం/మార్గనిర్దేశం పొందవచ్చు. ఖాతా తెరవడం లేదా డిపాజిట్ చేయడం కోసం ఏజెంట్‌కు డబ్బు/పరికరాలు, పత్రాలను అందజేసేటప్పుడు ఏజెంట్ పూర్తి చేసిన అధీకృత రసీదులను అడగండి. ఈ రసీదు పుస్తకాలను ప్రభుత్వం ఏజెంట్లకు సరఫరా చేస్తుంది. ఖాతా మెచ్యూరిటీ అయ్యే వరకు కౌంటర్‌ఫాయిల్‌లను భద్రపరచండి. రసీదు ఇవ్వడానికి ఏజెంట్ తిరస్కరిస్తే ఆ విషయాన్ని పోస్టల్/జిల్లా అధికారులకు నివేదించండి. పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి 10 రోజులలోపు ఏజెంట్ నుంచి పాస్‌బుక్ అందినట్లు నిర్ధారించుకోండి. పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి 10 రోజులలోపు ఏజెంట్ నుంచి పాస్‌బుక్ అందని పక్షంలో, అపాయింటింగ్ అథారిటీకి ఫిర్యాదు చేయండిబీ ప్రాంతీయ డైరెక్టర్, నేషనల్ సేవింగ్స్ ఇన్స్టిట్యూట్‌బీ పోస్ట్‌మాస్టర్ కు ఫిర్యాదు చేయొచ్చు. పాస్‌బుక్‌లో పేర్కొన్న మొత్తం, తేదీ, స్టాంపు, సంతకం మొదలైన వాటి కచ్చితత్వాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత పోస్టాఫీసు నుంచి ధ్రువీకరించుకోండి. అనధికార వ్యక్తికి నగదును అందజేయవద్దు లేదా ఏజెంట్‌కు అనుకూలంగా చెక్కును జారీ చేయవద్దు. రూ. 10,000, అంతకంటే ఎక్కువ పెట్టుబడులకుబీ సంబంధిత పోస్ట్‌మాస్టర్‌కు అనుకూలంగా మాత్రమే చెక్కును జారీ చేయండి. మెచ్యూరిటీకి ముందు ఉపసంహరణ ఫారమ్‌ను పూరించవద్దు/సంతకం చేయవద్దు.

## ఇకపై జొమాటోలో ఆ సేవలు కూడా.. పేటీఎంతో రూ. 2వేల కోట్ల డీల్..

ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో తన సేవలను విస్తరిస్తోంది. కేవలం ఫుడ్ డెలివరీకి మాత్రమే పరిమితం కాకుండా ఇతర సేవలను సైతం యూజర్లకు అందిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే జొమాటో యూపీఐ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. జొమాటో నుంచి ఫుడ్ ఆర్డర్ చేసుకొని పేమెంట్ కోసం ఇతర పేమెంట్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకునే పనిలేకుండా నేరుగా జొమాటోలోనే పేమెంట్ చేసేందుకు గాను ఈ సేవలను తీసుకొచ్చినట్లు కంపెనీ ప్రకటించింది. ఇదిలా ఉంటే తాజాగా మరో కొత్త సర్వీస్‌ను జొమాటో పరిచయం చేసింది. జొమాటోలో ఇకపై టికెట్లు, ఈవెంట్ టికెట్లు బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా పేటీఎంతో జొమాటో డీల్ చేసుకుంది. పేటీఎంకు చెందిన మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను కొనుగోలు చేయనున్నట్లు జొమాటో ఓ ప్రకటన విడుదల చేసింది. ఎంటర్‌టైన్‌మెంట్ సెగ్మెంట్‌లోనూ సత్తా చాటేందుకు జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను 244.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయనున్నట్లు జొమాటో ప్రకటించింది. మన కరెన్సీలో చెప్పాలంటే సుమారు రూ. 2వేల కోట్లకు పైమాటే. కాగా ప్రస్తుతం ఈ రంగంలో బుక్‌మై షో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే లు, లైవ్ ఈవెంట్ల కోసం భారతదేశ ఆన్‌లైన్ టికెటింగ్ మార్కెట్‌లో పోటీనిచ్చేందుకే జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. టికెట్లను విక్రయించే 'టికెట్ న్యూ' ప్లాట్‌ఫామ్‌తో పాటు లైవ్ ఈవెంట్లకు టికెట్లను నిర్వహించే 'ఇన్‌సైడర్' ప్లాట్‌ఫామ్‌ని విక్రయించడం ద్వారా తన మార్కెట్ వాటాను పేటీఎం జొమాటోకు అప్పగించనుంది. ఈ కొనుగోలుతో వచ్చే రెండేళ్లలో నాన్ కోర్ వ్యాపారాల్లో ఆదాయం మూడు రెట్లు పెరుగుతుందని తమ షేర్ హోల్డర్స్‌కి లెటర్‌లో పేర్కొంది.




## ఉచితంగా నెట్‌ఫ్లిక్స్ సేవలు పొందే అవకాశం.. స్పెషల్ రీఛార్జ్ ప్లాన్స్

టెలికం కంపెనీల మధ్య నెలకొన్న పోటీ నేపథ్యంలో యూజర్లను ఆకర్షిస్తున్నాయి. ఇటీవల టెలికం కంపెనీలు రీఛార్జ్ ధరలను పెంచిన తర్వాత యూజర్లను అట్రాక్ట్ చేసే పనిలో పడ్డాయి. ఇందులో భాగంగానే రకరకాల ఆఫర్లను అందిస్తున్నాయి. ముఖ్యంగా ఓటీటీ ప్లాట్‌ఫామల వినియోగం పెరిగిన తర్వాత వారిని టార్గెట్ చేసుకొని రీఛార్జ్ ప్లాన్స్‌ను తీసుకొస్తున్నారు. ఇందులో భాగంగానే పలు టెలికం సంస్థలు నెట్‌ఫ్లిక్స్‌ను ఉచితంగా అందించే ప్లాన్స్‌ను అందిస్తున్నాయి. జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల్లో నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా లభిస్తున్న కొన్ని బెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా లభిస్తున్న రీఛార్జ్ ప్లాన్స్‌లో రూ. 1299 ఒకటి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే నెట్‌ఫ్లిక్స్‌ను ఉచింగా యాక్సెక్ చేసుకోవచ్చు. 84 రోజుల వ్యాలిడిటీ లభించే ఈ ప్లాన్ ద్వారా అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు. రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. మొత్తం 168 జీబీ డేటా పొందొచ్చు. రోజుకు 2 జీబీ డేటా పొందొచ్చు. ఇక జియో అందిస్తోన్న మరో బెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్‌లో రూ. 1799 ఒకటి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజులు వ్యాలిడిటీ లభిస్తుంది. రోజూ 3 జీబీ డేటా పొందొచ్చు. అలాగే అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లతో పాటు నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా యాక్సెస్ చేసుకోవచ్చు. నెట్ ఫ్లిక్స్ ఉచితంగా పొందేలా వొడాఫోన్ ఐడియా రూ. 1198 రీఛార్జ్ ప్లాన్‌ను అందిస్తోంది. ఈ ప్లాన్ మొత్తం 70 రోజుల పాటు 2 జీబీ డేటా పొందొచ్చు. మొత్తం 140 జీబీ పొందొచ్చు. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. వొడాఫోన్ ఐడియా అందిస్తోన్న మరో బెస్ట్ ప్లాన్ రూ. 1599. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజులపాటు వ్యాలిడిటీ లభిస్తోంది. ప్రతీ రోజూ 2.5 జీబీ డేటా పొందొచ్చు. మొత్తం 210 జీబీ డేటా లభిస్తుంది. ఇక ఉచిత నెట్‌ఫ్లిక్స్‌తో పాటు.. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. ఇక ఎయిర్ కూడా ఇలాంటి ఒక ప్లాన్‌ను అందిస్తోంది.ఎయిర్‌టెల్ తీసుకొచ్చిన రూ.1798 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ప్రతీ రోజూ 3 బీబీ డేటా చొప్పున మొత్తం 252 జీబీ డేటా పొందొచ్చు. అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు, రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లుపొందొచ్చు. అన్‌లిమిటెడ్ 5జీ డేటా లభిస్తుంది.




# వ్యాపారం

## పర్యాటకులకు శుభవార్త..
### ఈ దేశం భారత్ సహా 35 దేశాలకు వీసా రహిత యాక్సెస్





ఒక దేశం నుంచి మరో దేశానికి వెళ్లాలంటే వీసా తప్పనిసరి కావాల్సిందే. అయితే ఇటీవల కాలం నుంచి కొన్ని దేశాలు ఎలాంటి వీసా లేకుండా అనుమతి ఇస్తున్నాయి. భారత్‌తో పాటు ఇతర దేశాలకు కొన్ని దేశాలు వీసా రహిత సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు పొరుగు దేశం శ్రీలంక శుభవార్త అందించింది. పొరుగు దేశం భారతదేశంతో సహా అనేక దేశాల నివాసితులకు వీసా రహిత ప్రాప్యతను ప్రకటించింది. ప్రకటన ప్రకారం, భారతీయ ప్రయాణికులు త్వరలో శ్రీలంకకు వీసా రహిత సదుపాయం పొందవచ్చు. 35 దేశాలు 6 నెలల పాటు ప్రయోజనం వార్తా సంస్థ పీటీఐ నివేదిక ప్రకారం, శ్రీలంక 35 దేశాలకు వీసా-రహిత యాక్సెస్ సౌకర్యాన్ని ప్రకటించింది. వాటిలో భారతదేశం, అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు ఉన్నాయి. అక్టోబరు 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. 6 నెలల పాటు దీన్ని అమలు చేస్తున్నారు. ఈ మార్పును శ్రీలంక ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదించింది. భారత్‌తో పాటు ఈ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు ప్రయోజనం శ్రీలంక పర్యాటక మంత్రి హరీన్ ఫెర్నాండోను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. అక్టోబర్ 1 నుండి 35 దేశాల నుండి వచ్చే ప్రయాణికులకు శ్రీలంకకు వెళ్లడానికి వీసా అవసరం లేదు. ఈ పాలసీ ఆరు నెలలపాటు ఉంటుంది. చైనా, జర్మనీ, నెదర్లాండ్స్, బెల్జియం, స్పెయిన్, ఆస్ట్రేలియా, డెన్మార్క్, పోలాండ్, కజకిస్తాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నేపాల్, ఇండోనేషియా, రష్యా, థాయిలాండ్‌తోపాటు భారతదేశం, అమెరికా, బ్రిటన్‌లు ఈ సదుపాయాన్ని పొందబోతున్నాయి. ఈ దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు కూడా సౌకర్యం.. మలేషియా, జపాన్, ఫ్రాన్స్, కెనడా, చెక్ రిపబ్లిక్, ఇటలీ, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, ఇజ్రాయెల్, బెలారస్, ఇరాన్, స్వీడన్, దక్షిణ కొరియా, ఖతార్, ఒమన్, బహ్రెయిన్, న్యూజిలాండ్ వంటి దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్లు కూడా వీసా రహిత యాక్సెస్‌ను పొందబోతున్నారు. భారతీయులు వీసా ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు శ్రీలంక ఆర్థిక వ్యవస్థకు పర్యాటకం చాలా ముఖ్యమైనది. ప్రతి సంవత్సరం వివిధ దేశాల నుంచి లక్షలాది మంది పర్యాటకులు శ్రీలంకను సందర్శించేందుకు వస్తుంటారు. కొద్ది రోజుల క్రితమే శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ ఫీజును పెంచి వివాదం సృష్టించారు. శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ సౌకర్యాన్ని ఒక విదేశీ కంపెనీ నిర్వహిస్తోంది. భారతదేశం, చైనా, జపాన్, రష్యా, మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా నుండి ప్రజలు ఎటువంటి రుసుము లేకుండా శ్రీలంకలో పర్యాటక వీసాలు పొందుతారు.

## దేశంలోని 540 నగరాల్లో టాటా ఛార్జింగ్ స్టేషన్లు.. ఈ కంపెనీలతో ఒప్పందం



టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా, థండర్‌ప్లస్ సొల్యూషన్స్ అనే రెండు ప్రముఖ కంపెనీలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సౌకర్యవంతంగా, అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యం పెట్టుకుంది టాటా. భారతదేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలలో ఒకటైన టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. సంస్థ ఈ భాగస్వామ్యంలో 540 కొత్త ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు స్థానించింది. తద్వారా ఎలక్ట్రిక్ వాహనాల యజమానులు ఛార్జింగ్ కోసం ఆప్షన్లను పొందవచ్చు. అలాగే వారు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎక్కువ దూరం ప్రయాణించవచ్చు. 50కి పైగా నగరాల్లో ఛార్జింగ్ స్టేషన్లు: టాటా మోటార్స్ ఈ ఛార్జింగ్ పాయింట్ 50 కంటే ఎక్కువ నగరాల్లో ఇన్‌స్టాల్ కానున్నాయి. ఈ నగరాల్లో 540కి పైగా ఛార్జింగ్ స్టేషన్లు నిర్మించనున్నారు. టాటా మోటార్స్ ప్రకారం, ఈ ఛార్జింగ్ స్టేషన్ ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, పూణె, కొచ్చి వంటి నగరాల్లో ఏర్పాటు కానున్నాయి. అలాగే, ఎక్కువగా ఉపయోగించే రూట్లలో ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను విస్తరించనున్నట్లు టాటా మోటార్స్ తన ప్రకటనలో తెలిపింది. తద్వారా కస్టమర్లు మరింత సౌలభ్యాన్ని పొందుతారు. ఈవీ వాహనాలకు మరింత ప్రోత్సాహాన్ని పొందుతారు. మీరు ఈ విధంగా ప్రయోజనం పొందుతారు. ఛార్జింగ్ సౌకర్యాలు సులభంగా అందుబాటులో ఉంటే, ఎక్కువ మంది ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను అవలంబిస్తారు. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా దేశ ఇంధన భద్రతను కూడా పెంచుతుంది. అదనంగా, టాటా మోటార్స్ రాబోయే సంవత్సరాల్లో కొత్త ఈవీ మోడళ్లను విడుదల చేయడానికి తన ఈవీ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరింపజేస్తుందని, ఇది భారతీయ కస్టమర్ల అవసరాలు, ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడుతుందని స్పష్టం చేసింది. ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడానికి ప్రాధాన్యత ఈ భాగస్వామ్యం ద్వారా టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడమే కాకుండా, స్థిరమైన, పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దశ భారతదేశ ఈవీ పరిశ్రమ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, దేశం క్లీన్, గ్రీన్ ఎనర్జీ వైపు పయనించడంలో సహాయపడుతుందని కంపెనీ విశ్వసిస్తోంది.

# నానబెట్టిన ఎండుద్రాక్ష నీరే కదా అని పారేస్తున్నారా?
# మీరు పొరపాటు చేస్తున్నట్లే..



నానబెట్టిన బాదం, వాల్ నట్స్ ను ఉదయాన్నే తినే అలవాటు చాలా మందికి ఉంటుంది. ఇందులో ఎండు ద్రాక్ష కూడా ఉంటుంది. నానబెట్టిన ఎండుద్రాక్ష ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కానీ చాలా సందర్భాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను తింటారు. కానీ నీటిని పారేస్తుంటారు. కానీ అసలు పొరపాటు ఇక్కడే చేస్తుంటారు. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, నానబెట్టిన ఎండు ద్రాక్ష ఎంత పోషకమైనదో.. నీరు కూడా అంతే. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు డిటాక్స్ వాటర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ ను బయటకు పంపుతుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ నీరు జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. ఎండుద్రాక్షను నీటిలో నానబెట్టి తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను చూడండి. నానబెట్టిన



ఎండుద్రాక్షను ఎప్పుడూ పారేయకండి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఈ నీటిలో ఉండే విటమిన్లు, మినరల్స్ రోగనిరోధక శక్తిని కూడా మెరుగుపరుస్తాయి. ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని డిటాక్స్ వాటర్‌గా తాగడం వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. శారీరక మంట తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే బరువును తగ్గిస్తుంది. మీరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నట్లయితే, మీరు తప్పనిసరిగా నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తీసుకోవాలి. ఈ నీటిలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అంతేకాకుండా, ఈ పానీయంలో ఐరన్ ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తాగండి. ఈ పానీయంలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థ, ప్రేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరంలో పేరుకుపోయిన అన్ని కాలుష్య కారకాలను బయటకు పంపడానికి సహాయపడుతుంది. 10-15 ఎండుద్రాక్షలను ఒక కప్పు నీటిలో రాత్రంతా నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం నానబెట్టిన ఎండుద్రాక్షను తినండి. దానితో ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని తాగండి.

## ఈ ఫుడ్ కాంబినేషన్ల జోలికి అస్సలు పోకండి.. లేదంటే డేంజరే!

కొన్ని కొన్ని ఫుడ్ కాంబినేషన్లు ఎంతో రుచిగా ఉంటాయి. అలాగే ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. హెల్త్‌కి చాలా మేలు చేస్తాయి. కానీ కొన్ని రకాల ఫుడ్ కాంబినేషన్లకు మాత్రం చాలా దూరంగా ఉండాలని ఆయుర్వేదం చెబుతోంది. ఈ ఫుడ్ కాంబినేషన్ల వల్ల మీ ఆరోగ్యంపై సైడ్ ఎఫెక్ట్స్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, పలు రకాల సమస్యలు రావొచ్చని ఆయుర్వేదం చెబుతుంది. అయితే కొంత మంది తెలియక ఈ ఫుడ్ కాంబినేషన్స్ కలిపి తింటారు. ఆ తర్వాత అనేక సమస్యల్ని ఎదుర్కోనాల్సి వస్తుంది. వీటి వల్ల శరీరంలో జీర్ణ వ్యవస్థలో వ్యర్థాలు, ట్యాక్సిన్స్ పేరుకుపోతాయి. ఈ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్స్ వల్ల మీకు పోషకాహారాలు సరిగా అందవు. పైగా సమస్యలు కూడా తలెత్తుతాయి. కాబట్టి ఇలాంటి ఫుడ్ కాంబినేషన్లకు దూరంగా ఉండటం మంచిది. మరి ఆ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్లు ఏంటో ఇప్పుడు చూద్దాం. పండ్లు పాలు: ఆయుర్వేదం ప్రకారం పండ్లు, పాలు కలిపి అస్సలు తీసుకోకూడదు. వీటి వల్ల జీర్ణ



సమస్యలు తలెత్తవచ్చు. అంతే కాకుండా ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు రావచ్చు. కేవలం మామిడి పండ్లను మాత్రమే పాలతో కలిపి తీసుకోవచ్చు. అది కూడా తీపి మామిడి పండ్లను మాత్రమే ఎంచుకోవాలి. ఇతర పండ్లతో పాలను కలిపి తీసుకోకూడదు.

పాలకూర పనీర్: చాలా మందికి పాలక్ పనీర్ అనేది మంచి ఫుడ్ కాంబినేషన్. చపాతీ, రోటీ, అన్నం, పులావ్ వేటిల్లో అయినా ఇది చాలా రుచిగా ఉంటుంది. ఎంతో ఇష్ట పడి మరీ తింటారు. కానీ వీటిని తినడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తవచ్చు. ఇవి రెండు కూడా పోషకాహారాలైన పదార్థాలు. కానీ తినకూడదు. పనీర్ లో ఉండే క్యాల్షియంను.. పాలకూరలో ఉండే ఇనుము.. శరీర శోషించుకోకుండా అడ్డు పడుతుంది. హనీ హాట్ వాటర్: చాలా మంది వెయిట్ లాస్ అయ్యేందుకు వేడి నీళ్లలో తేనె కలుపుకుని తాగుతారు. కానీ ఆయుర్వేదం ప్రకారం మాత్రం ఇలా అస్సలు తీసుకోకూడదు. ఇలా తాగడం వల్ల హెల్ప్ చేసే.. ఎంజైమ్‌లు, యాంటీ ఆక్సిడెంట్లు నాశనం అవుతాయి. హానికర సమ్మేళనాలు ఏర్పడతాయి. వీటి వల్ల సమస్యలు తలెత్తవచ్చు. ఐస్ క్రీమ్ గులాబ్ జామూన్: పెళ్లుల్లు, ఫంక్షన్‌లలో ఐస్ క్రీమ్ విత్ గులాబ్ జామూన్ తింటూ ఉంటారు. ఇది సూపర్ కాంబినేషన్. కానీ ఇలా తినడం అస్సలు మంచిది కాదని ఆయుర్వేదం చెబుతుంది. వీటిని తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. అదే విధంగా పాలు-చేపలు, ఖర్జూరం-పాలు కాంబినేషన్లు కూడా తీసుకోకూడదు.

## రాత్రుళ్లు చపాతీలు తినవచ్చా.? ఆరోగ్య ప్రయోజనాలెన్నో తెలిస్తే.!



ఉరుకుల పరుగుల జీవితంలో భాగంగా ప్రజల లైఫ్ స్టైల్ రోజురోజుకూ మారుతూ వస్తోంది. ఇలా మారడం మూలంగా పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం చాలా మందిని పట్టి పీడిస్తున్న సమస్య అధిక బరువు. రెగ్యులర్ డైట్‌లో క్యాలరీలు ఎక్కువ కావడం, శారీరిక శ్రమ లేకపోవడం.. అలాగే టైంకి సరిగ్గా తినకపోవడం.. ఇవి జరుగుతున్నాయ్. ఇక ఇలా ఉంటే మీ ఆరోగ్యానికే ప్రమాదమని అంటున్నారు వైద్య నిపుణులు. ఇదిలా ఉండగా.. చాలామంది రాత్రుళ్లు అన్నం బదులుగా జొన్న రొట్టెలు, రోటీ లేదా చపాతీలు లాంటివి తింటుంటారు. రాత్రిపూట ఎక్కువగా వైట్ రైస్ బదులే.. ఈ చపాతీలు తినడానికే ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే.! చపాతీలను తయారు చేసే గోధుమపిండిలో విటమిన్ బీ, ఇ, కాల్షియం, ఐరన్, జింక్, సోడియం, పోటాషియం, మెగ్నిషియం వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సినంత శక్తిని ఇస్తాయి. పైగా వైట్ రైస్ కంటే త్వరగా చపాతీలు జీర్ణం అవుతాయి. ఇక చపాతీలను కాల్చేటప్పుడు తక్కువ నూనె వేసి కాల్చితే.. అన్నంతో పోలిస్తే క్యాలరీలు కూడా తక్కువ ఉంటాయి. రెండు లేదా మూడు చపాతీలు తింటేనే మనకు కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. దీని వల్ల మన బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుంది. అయితే రాత్రిపూట అప్పుడే చేసుకుని చపాతీలు తినడం కంటే.. నిల్వ ఉన్న చపాతీలు తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. మిగిలిపోయిన చపాతీలు తినడం వల్ల బ్లడ్ ప్రెషర్ లెవెల్స్ సమతుల్యంగా ఉండటమే కాకుండా కడుపునొప్పి సమస్య కూడా ఉండదని అంటున్నారు. గ్యాస్, కాన్స్టిపేషన్, ఎసిడిటీ వంటి సమస్యలు దూరం అవుతాయట. డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుందట. పాలల్లో నానబెట్టుకుని తీసుకునే చపాతీలతో కూడా ఇన్నే ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్నారు. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి.. పై వార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.

## వీటిని మీ డైట్‌లో చేర్చుకుంటే.. ఖచ్చితంగా బరువు తగ్గుతారు..

భారతీయ వంటకాల్లో ఉపయోగించే మసాలాలు చాలా ఫేమస్. వీటిని కేవలం వంటలకు మాత్రమే కాకుండా..ఇతరఆరోగ్యప్రయోజనాలుకూడాఉన్నాయి. పూర్వం మందులు సరిగ్గా లేనప్పుడు..వీటినే చికిత్సకు ఉపయోగించేవారు. ఈమసాలాల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలను పలు రకాల ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తూ ఉంటారు. లవంగాల్లో ఎన్నో ఆరోగ్య కరమైన పోషకాలు ఉన్నాయి. వీటితో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. లవంగాల్లో పలు రకాల యాంటీ ఆక్సిడెంట్లు కూడా లభ్యమవుతాయి. లవంగాలు తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. దీని వల్ల పలు రకాల సీజనల్ వ్యాధులతో పోరాడే శక్తి లభిస్తుంది. లవంగాలతో నోటి ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరచుకోవచ్చు. దంతాలు, చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసన తగ్గించుకోవచ్చు.లవంగాల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో... శరీరంలోని ఫ్రీ రాడికల్స్ సమస్యను తగ్గించుకోవచ్చు. వీటితో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటీస్ వంటి వాటిని కంట్రోల్ చేయవచ్చు.లవంగాలతో ముఖ్యంగా బరువు కూడా తగ్గొచ్చు. వెయిట్ లాస్ అయ్యేందుకు చాలా రకాలుగా లవంగాలను యూజ్ చేయవచ్చు. రాత్రి పడుకునే ముందు గ్లాస్ నీటిలో రెండే లేదా మూడు లవంగాలను వేసి.. ఉదయం తాగాలి. అదే విధంగా లవంగాలను పొడిలా చేసుకుని.. గోరు వెచ్చని నీటిలో కలిపి అయినా తీసుకోవచ్చు. లవంగాలతోటీకూడా తయారు చేసుకుని తాగవచ్చు. ఇలా ఎలా తీసుకున్నా వెయిట్ లాస్ అవుతారు.



## రక్తంలో కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచే యోగాసనాలు..
### క్రమంతప్పకుండా చేస్తే గుండె జబ్బులు పరార్

నేటికాలంలో చాలామంది మధుమేహం, కొలెస్ట్రాల్ సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి గతితప్పిన జీవనశైలి, తప్పుడు ఆహారం ప్రధాన కారణం. కొలెస్ట్రాల్‌ను మొదటి నుండి నియంత్రించకపోతే, గుండెపోటు వచ్చే ప్రమాదం మరింత పెరుగుతుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ప్రధానంగా రెండు రకాలు. మంచి కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్. మంచి కొలెస్ట్రాల్ స్థాయి తగ్గడం, చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరగడం వల్ల సిరలు - ధమనులలో రక్త ప్రసరణను దెబ్బతీస్తుంది. పలితంగా రక్త నాళాలలో రక్తం గడ్డకట్టడానికి కారణమవుతుంది. ఫలితంగా గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి మరీ పెరిగితే వైద్యుల సలహాతో మందులు వాడాల్సి ఉంటుంది. కానీ తినడం ద్వారా మాత్రమే కాకుండా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో యోగా కూడా కీలక పాత్ర పోషిస్తుంది. యోగా వంటి వ్యాయామాలు అజీర్ణం, మధుమేహం, ఎముకల సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. ధనురాసనం, భుజంగాసనం, పశ్చిమోత్తాసనం వంటి కొన్ని యోగాసనాలు రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తాయి. భుజంగాసనం.. వెనుకభాగంలో పడుకుని, అరచేతులతో కడుపు నుంచి పైభాగాన్ని ఎత్తాలి. శరీరం భుజంగ ఆకారంలో ఉన్నందున దీనిని భుజంగాసనం అంటారు. ఈ ఆసనాన్ని క్రమం తప్పకుండా చేయడం వల్ల కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీర్ణవ్యవస్థను కూడా చక్కగా ఉంచుకోవచ్చు. ఈ విధంగా రక్తంలో కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చు. పశ్చిమోత్తాసనం.. కాళ్లను ముందుకి చాచి కూర్చోవాలి. పై నుండి చేతులను నిఠారుగా ఉంచి, నెమ్మదిగా ముందుకు తీసుకొచ్చి కాలి బొటనవేళ్లను పట్టుకోవాలి. తర్వాత మోకాళ్లపై తలను ఉంచి, శరీరం పై భాగాన్ని ముందుకు వంచాలి. మోకాలు వంగకూడదు. ఇది పశ్చిమోత్తాసనం. క్రమం తప్పకుండా చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచవచ్చు. తద్వారా మెరుగైన గుండె ఆరోగ్యానికి దారితీస్తుంది. అయితే అధిక రక్తపోటు ఉన్న రోగులు దీన్ని చేయడానికి ముందు వైద్యుడిని సంప్రదించాలి. ధనురాసనం.. వెనుకవైపు పడుకుని నడుము నుంచి శరీర ముందు భాగాన్ని పైకెత్తి, కాళ్ళను వెనుకకు మడిచి వాటిని పైకి లేపి, రెండు చేతులను వెనుకకు తీసుకుని, కాలి వేళ్లను పట్టుకోవాలి. ఇది సరిగ్గా చేస్తే.. భంగిమ విల్లులా ఉంటుంది. అందుకే దీనికి ధనురాసనం అని పేరు. క్రమం తప్పకుండా చేయడం వల్ల ఛాతీ విస్తరిస్తుంది. కండరాల ఒత్తిడి తగ్గుతుంది. ఊపిరితిత్తులకు ప్రయోజనం చేకూరుతుంది. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

## డయాబెటిక్ పేషెంట్లకు ఈ బియ్యం వరం. శాస్త్రవేత్తల సలహా ఏంటంటే..



సంప్రదాయ విత్తనాలకు భిన్నంగా అధిక దిగుబడుల్చిన వంగడం సాంబ మసూరి.. దక్షిణ భారతదేశంలోని ఎక్కువ ప్రాంతాల్లో రైతులు ఈ రకం వరినే సాగు చేస్తారు. దీని అన్నం తినడానికి రుచిగా ఉంటుంది. అదే సమయంలో పంట తక్కువ రోజుల్లో పండడం వల్ల రైతుకు పెద్దగా ఖర్చు ఉండదు. నేడు ఈ ఈ రకం వరి వంగడాన్ని ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, తెలంగాణ వంటి వివిధ రాష్ట్రాల్లో 1.5 లక్షల హెక్టార్లకు పైగా సాగు చేస్తున్నారు. నిర్వహించిన జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. హితేంద్ర పటేల్ సాంబా మస్సూరి బియ్యం గురించి వివరించారు. సాంబా మసూరి బియ్యం బాక్టీరియా ముడత వ్యాధికి నిరోధకతను కలిగి ఉంటుంది. చాలా తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇది డయాబెటిక్ రోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది కార్బోహైడ్రేట్-రిచ్ ఫుడ్ లేదా డ్రింక్‌ని తినడం లేదా తాగిన తర్వాత రక్తంలో ఎంత గ్లూకోజ్ పెరుగుతుందనే దాని ఆధారంగా ర్యాంక్ చేసే స్కేల్ అని గమనించాలి. తక్కువ ఉన్న బియ్యం మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచిదని చెబుతున్నారు.. తక్కువ ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల రక్తప్రవాహంలోకి గ్లూకోజ్ నెమ్మదిగా విడుదలై మధుమేహం దుష్ప్రభావాలను తగ్గిస్తుంది. ఇది మంచి దిగుబడి మరియు చక్కటి ధాన్యం రకాన్ని కూడా చూపింది, దాని మార్కెట్ సామర్థ్యాన్ని మరియు రైతులకు లాభాన్ని పెంచుతుంది. ఇది బాక్టీరియా ముడతకు కూడా నిరోధకతను కలిగి ఉంటుంది.

## పోషకాల దానిమ్మ.. లాభాలతోపాటు నష్టాలు కూడా ఉన్నాయండోయ్..
### ఈ సమస్యలున్న వారు తినకూడదంట..



పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెగ్యులర్‌గా పండ్లు తినేవారికి జబ్బులు అంత తేలికగా దరిచేరవు. అందుకే.. వైద్యులు పండ్లను తినాలని సూచిస్తుంటారు. ఎందుకంటే.. పండ్లలో పోషకాలతోపాటు.. వ్యాధులను నివారించే లక్షణాలను కలిగి ఉంటాయి.. అలాంటి పండ్లలో దానిమ్మ ఒకటి.. దానిమ్మ పండు.. చాలా రుచిగా.. తీపిగా ఉంటుంది. ఇది అనేక వ్యాధుల నివారణకు కూడా ఉపయోగపడుతుంది. రక్తహీనత, పలు సమస్యల నివారణకు దానిమ్మపండు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దానిమ్మ పండులో విటమిన్ సి, బి ఉంటాయి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్, సెలీనియం, జింక్ పుష్కలంగా ఉన్నాయి. అయితే.. దానిమ్మ పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. దానిమ్మ తినడం వల్ల కలిగే లాభాలు, నష్టాలు ఏంటో తెలుసుకోండి.. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇతర పండ్ల రసాల కంటే దానిమ్మ రసంలో ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. క్యాన్సర్ రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దానిమ్మ రసం క్యాన్సర్‌తో బాధపడేవారికి మేలు చేస్తుంది. ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలను నిరోధించడానికి దానిమ్మ రసం తీసుకోవాలి. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అల్జీమర్స్ వ్యాధి రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దీని విత్తనాలు అల్జీమర్స్ వ్యాధి అభివృద్ధిని నిరోధిస్తాయి. ఇంకా జ్ఞాపకశక్తిని బలపరుస్తాయి. దానిమ్మ రసం పేగు మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. విరేచనాల సమస్య ఉంటే, దానిమ్మ రసం తీసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. కీళ్ల నొప్పులు, నొప్పి.. ఇతర రకాల ఆర్థరైటిస్‌లకు దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ రసం గుండె జబ్బులకు కూడా మేలు చేస్తుంది. రక్తపోటు రోగులకు కూడా దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. మధుమేహం ఉన్న వారు సైతం దానిమ్మ రసాన్ని తాగొచ్చు.. దానిమ్మ ఇన్సులిన్, రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. దానిమ్మ తినడం వల్ల కలిగే నష్టాలు తక్కువ రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న వారు దానిమ్మ రసాన్ని తక్కువ మోతాదులో తీసుకోవాలి. విరేచనాలు అయ్యే సమయంలో కూడా దానిమ్మ రసం తాగకూడదు. చర్మానికి దానిమ్మ రసాన్ని రాసుకుంటే చాలా మందికి దురద, వాపు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. దానిమ్మ ఎక్కువగా తీసుకుంటే.. మీ జీర్ణశయాంతర ప్రేగులను చికాకుపెడుతుంది.. ఇది జీర్ణవ్యవస్థను అడ్డుకుంటుంది. దానిమ్మను ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని సందర్భాల్లో వికారం, వాంతులు, కడుపు నొప్పి, మలబద్ధకం లేదా విరేచనాలు సంభవించవచ్చు.

# స్పోర్ట్స్

# వైభవ్ గేమ్ ప్లాన్ రివీల్ చేసిన శాంసన్



2026 ఐపీఎల్ ప్రారంభానికి రోజులు దగ్గరపడుతున్నాయి. ఇదే నెల 28న కొత్త సీజన్ గ్రాండ్?గా షురూ కానుంది. ఈ క్రమంలో మరోసారి అందరి చూపు యువ సంచ?లనం వైభవ్ సూర్యవంశీపైనే నెలకొంది. గతేడాది ఐపీఎల్?లో అరంగేట్రం చేసి విధ్వంసం సృష్టించిన ఈ చిచ్చరపిడుగుపై ఈసారి భారీగా అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో వైభవ్ గురించి శాంసన్ ఓ ఆసక్తికర విషయం బయట పెట్టాడు. మార్చి 15న బీసీసీఐ దిల్లీ వేదికగా నమన్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించింది. ఈ ఈవెంట్?లో ఇటీవల వరల్డ్?కప్ సాధించిన మహిళల, పురుషుల జట్లను సన్మానించారు. వైభవ్ సూర్యవంశీ కూడా ఈ కార్యక్రమానికి వచ్చాడు. అతడు తన సీనియర్లు హార్దిక్ పాండ్య, అభిషేక్ శర్మ, సంజు శాంసన్?తో కలిసి క్వశ్చన్ సెషన్?లో పాల్గొన్నాడు. అందులో వైభవ్?కు హోస్ట్ ఆసక్తికర ప్రశ్నలు అడిగాడు. ఐపీఎల్?లో తాను ఎదుర్కొన్న తొలి బంతి ఎక్కడికి వెళ్లింది అని అడగ్గా, 'లఖ్?నవూ సూపర్ జెయింట్స్?పై డెబ్యూ మ్యాచ్ ఆడాను. ఆ మ్యాచ్?లో నేను ఎదుర్కొన్న తొలి బంతినే కవర్స్ మీదుగా సిక్స్? కొట్టాను' అని వైభవ్ రిప్లై ఇచ్చాడు. 'అయితే మీ కోచ్ ఇక్కడే ఉన్నాడు (రాహుల్ ద్రవిడ్?ను ఉద్దేశిస్తూ). ఆయన టెస్టుల్లో ఓపిగ్గా ఆడుతూ రెండు రోజులు కూడా బ్యాటింగ్ చేయగలడు. అలాంటిది నువ్వు తొలి బంతినే సిక్స్? కొడతానని చెప్పినప్పుడు ఆయన రియాక్షన్ ఏంటి?' అని అడిగాడు. దీనికి వైభవ్ సమాధానం చెబుతుండగా, అక్కడే ఉన్న శాంసన్ మధ్యలో కల్పించుకొని వివరంగా చెప్పాడు. "లఖ్?నవూతో మ్యాచ్? ముందు రోజు ద్రవిడ్ సర్ నన్ను, వైభవ్?ను రూమ్?కు పిలిచాడు. 'వైభవ్ చాలా చిన్నపిల్లవాడు. ఎలా ఆడాలి? ఎలా ముందుకెళ్లాలో మనం అతడికి చెప్పాలి' అని సర్ అన్నాడు. వెంటనే 'వైభవ్ నీ గేమ్? ప్లాన్ ఏంటి?' అని రాహుల్ సర్ అతడిని అడిగాడు. దీనికి అతడు 'ప్లాన్ అంటూ ఏమీ లేదు సర్, అవకాశం వస్తే తొలి బంతినే గాల్లోకి లేపేయడమే' అని చెప్పాడు. అతడు వీడియో గేమ్ ఆడుతున్నాడా? ఏంటి అని నేను అప్పుడే అనుకున్నా" అని శాంసన్ నవ్వుతూ వైభవ్ అరంగేట్రం కంటే ముందు జరిగిన సంభాషణను షేర్ చేసుకున్నారు. ఆ సంభాషణలో చెప్పినట్లే వైభవ్ ఆ మ్యాచ్?లో తాను ఎదుర్కొన్న తొలి బంతినే సిక్స్?గా మలిచాడు. కాగా, గతేడాది లఖ్?నవూతో జరిగిన మ్యాచ్?తో వైభవ్ ఐపీఎల్?లో అరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్?లో ఓపెనర్?గా బ్యాటింగ్?కు దిగిన వైభవ్ తాను ఎదుర్కొన్న తొలి బంతినే సిక్స్?గా మలిచి ఔరా అనిపించాడు. శార్దూల్ ఠాకూర్ వేసిన ఆ ఓవర్? నాలుగో బంతిని వైభవ్ కవర్స్ దిశగా స్టాండ్స్?కు పంపించాడు. అలా ఐపీఎల్? కెరీర్?ను సిక్స్?తో ఆరంభించిన అతికొద్దిమంది క్రికెటర్లలో ఒకడిగా నిలిచాడు. ఆ తర్వాత గుజరాత్?తో మ్యాచ్?లో 35 బంతుల్లోనే సెంచరీ సాధించి సరికొత్త రికార్డ్ కొట్టాడు. ఇక ఇదే ఈవెంట్?లో పలు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. ఈసారి రాజస్థాన్ రాయల్స్ జట్టును ఐపీఎల్?లో ఛాంపియన్?గా నిలపడమే తన ఏకైక లక్ష్యమని వైభవ్ పేర్కొన్నాడు. "నేను వ్యక్తిగతంగా రాణించగలిగితే, దాని ప్రయోజనం మొత్తం జట్టుకు దక్కుతుంది. ఇలా వంటి భారీ టోర్నమెంట్లో ట్రోఫీని గెలవడం ప్రతి ఆటగాడి కల. ఆ దృఢ సంకల్పంతోనే నేను కూడా బరిలోకి దిగుతాను" అని అన్నాడు. అలాగే ఐపీఎల్?లో తాను ఏ రికార్డును బ్రేక్ చేయాలని అనుకుంటున్నావని అడగ్గా, లెజెండరీ క్రికెటర్ క్రిస్ గేల్ నెలకొల్పిన 175 పరుగుల రికార్డును తాను బద్దలు కొట్టాలని అనుకుంటున్నట్లు చెప్పాడు. 2013 సీజన్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడిన క్రిస్ గేల్, చిన్నస్వామి స్టేడియంలో పూణె వారియర్స్ ఇండియా జట్టుపై కేవలం 66 బంతుల్లోనే అజేయంగా 175 పరుగులు సాధించాడు. ౹20 క్రికెట్ చరిత్రలో ఇదే అత్యధిక వ్యక్తిగత స్కోరు.

## లైఫ్ పార్ట్నర్ కోరుకునేది భర్త ఎదుగుదలే

టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఇటీవలే దేశానికి పొట్టి ప్రపంచకప్ను అందించాడు. మార్చి 28 నుంచి జరగబోయే ఐపీఎల్ కోసం సన్నద్ధమవుతున్నాడు. ఈ క్రమంలో పీటీఐ వీడియోస్ పాడ్కాస్ట్లో పాల్గొన్నాడు. అందులో తన క్రికెట్ కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. అలాగే తన భార్య దేవిషా తన క్రికెట్ కెరీర్ గమనాన్ని మార్చేసిందని చెప్పుకొచ్చాడు. జాతీయ జట్టుకు ఎంపికయ్యేలా తనను తీవ్రంగా శ్రమించేలా పురిగొల్పింది కూడా దేవిషాయేనని వెల్లడించాడు. తాను ప్రస్తుతం ఇంతటి స్థాయిలో ఉండడానికి కూడా ఆమే కారణమని ప్రశంసించాడు. తన భార్య దేవిషాను ఎంత పొగిడినా తక్కువేనని అభిప్రాయపడ్డాడు. సూర్యకుమార్ యాదవ్ తన భార్య దేవిషాతో జరిగిన ఆసక్తికర చర్చ గురించి వివరించాడు. "2016లో దేవిషాతో నాకు పెళ్లైంది. అప్పుడు నేనే ఐపీఎల్లో కేకేఆర్ తరఫున ఆడుతున్నాను. గేమ్ను ఆస్వాదిస్తున్నాను. అంతా సజావుగా సాగుతోంది. అయితే నేను 2018లో ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీకి మారేంత వరకు దేవిషా నా కెరీర్ను, దినచర్యను గమనిస్తూ వచ్చింది. అప్పుడు నాకు ఒక ప్రశ్న వేసింది. 'ఐపీఎల్లో నీతోపాటు ఆడే నీ వయసు వాళ్లలో చాలామంది ఇప్పుడు భారత్ తరఫున ఆడుతున్నారు. నీ మనసులో ఏముంది?' అని దేవిషా ప్రశ్నించింది. అప్పుడు నేను 'నాకు కూడా టీమ్ఇండియా తరఫున ఆడాలని ఉంది' అని చెప్పాను. 'ఎలా ఆడుతావు?' అని దేవిషా నన్ను అడిగింది" అని భారత జట్టు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వెల్లడించాడు. నా భార్య దేవిషాతో ఒక చక్కని సంభాషణ జరిగింది. వాదనేం కాదు. కేవలం చర్చ మాత్రమే. అప్పుడు నేను భారత్ తరఫున ఆడాలనుకుంటే ఏం చేయాలని ఆలోచించాను. అది ఎలా అని ఆలోచించుకున్నాను. డైట్, ఫ్రెండ్స్తో వీకెండ్స్, శని-ఆదివారాలు విశ్రాంతి, సోమవారం నుంచి శుక్రవారం వరకు పని వంటి చాలా విషయాలలో రాజీ పడ్డాను. 2018లో నేను ఐపీఎల్లో ముంబయి ఇండియన్స్ తరఫున (512 పరుగులు) చేశాను. అలాగే దేశీయ క్రికెట్లో కూడా రాణించాను. ఆ తర్వాతి 2019, 2020లో కూడా ముంబయి తరఫున ఓపెనింగ్ చేశాను. ఆటను ఆస్వాదించాను. ఐపీఎల్ 2020 సీజన్ మరింత అద్భుతంగా సాగింది. ఫినిషర్గా 480 పరుగులు చేశాను. ఆ తర్వాత 2021లో నేను టీమ్ఇండియాకు ఎంపికయ్యానని అన్నారు. దేవిషా తెర వెనుక తనకు అండగా నిలిచిందని సూర్య అన్నాడు. తనకు నిజానిజాలు చెప్పడంలో ఆమె తెర వెనుక చాలా ప్రభావం చూపిందని వెల్లడించాడు. జీవిత భాగస్వామి ఎల్లప్పుడూ కోరుకునేదంతా భర్త ఎదుగుదలేనేనని చెప్పుకొచ్చాడు. కొన్నిసార్లు తన భార్య దేవిషా చాలా కఠినంగా కూడా ఉందని పేర్కొన్నాడు. తాను ఈ రోజు ఇంతటి స్థాయిలో ఉన్నానంటే కారణం ఆమెతో జరిపిన సంభాషణల వల్లేనని తెలిపాడు.

## హాట్ ఫేవరేట్గా బరిలో బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్..




ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో రాయల్ ఛాలెంజర్స్ టీమ్ ప్రత్యేకతను సంతరించుకుంది. క్రీజులో దిగడమే ఆలస్యం పరుగుల వరద పారించాలనే లక్ష్యంతో ఆడే బ్యాట్స్ మెన్లున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ సీజన్ లోనూ అత్యుత్తమంగా రాణించాలని ఆటగాళ్లు ఉవ్విళ్లూరు తున్నారు. ఆల్ రౌండర్లతో ఆటగాళ్ల కూర్పు... జట్టు జవసత్వాలు కూడగట్టుకుని ఈ సీజన్లో రెట్టింపు ఉత్సాహంతో సత్తాచాటేందుకు సిద్ధమైంది. గత సీజన్లోనే ఆర్సీబీ సారథ్యం బాధ్యతలు విరాట్ కోహ్లీ నుంచి రజత్ పాటిదర్ అందుకున్నారు. సీనియర్ ఆటగాళ్ల సమన్వయంతో జట్టును సమర్ధవంతంగా నడిపించిన పాటిదర్, ట్రోఫీ సాధన కలను సాకారం చేశాడు. గత సీజన్లో ఛాంపియన్ గా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులో ఒక్కొక్కరిది ఒక్కో పాత్ర పోషించారు. అందరూ అద్భుతంగా ఆటడంతో 18ఏళ్లనాటి నిరీక్షణ ఫలించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఇప్పటిదాకా 18 సీజన్లలో బెస్ట్ పెర్ఫార్మెన్స్ చేసి నాలుగుసార్లు ఫైనల్ కు చేరుకుంది. మూడుసార్లు రన్నర్ గా నిలిచింది. 2025 సీజన్ లో ఛాంపియన్ గా నిలిచింది. ఆర్సీబీ ట్రోఫీని తొలిసారిగా ముద్దాడింది. అదే ఉత్సాహంతో ఈ సీజన్లోనూ అత్యుత్తమ ప్రదర్శనతో వరుసగా రెండోసారి ట్రోఫీకోసం డిపెడింగ్ ఛాంపియన్ గా సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతోంది. ఐపీఎల్ లో ఆర్సీబీ విలక్షణమైన జట్టుగా అవతరించింది. సరికొత్త సీజన్ లో అద్భుతమైన ఆటగాళ్లతో జట్టు సిద్ధమైంది. డిపెండింగ్ ఛాంపియన్ గా ప్రత్యర్థి జట్లతో తలపడి భారీ స్కోర్లు నమోదు చేయాలనే సంకల్పంతో ఉంది. కెప్టెన్ రజత్ పాటిదర్ తనదైన శైలితో ఆటతీరును ప్రదర్శించబోతున్నాడు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సీనియర్ ఆటగాళ్ల సూచనలు, సలహాలు తీసుకుని వ్యూహాత్మకంగా జట్టును ముందుకు నడిపించాలనే తపనతో ఉన్నారు. ఐపీఎల్ మ్యాచ్ లు ఇప్పటిదాకా జరిగిన మ్యాచులు వేరు... ఇపుడు కొత్త ఆటగాళ్లతో బరిలో దిగి ప్రత్యర్థి జట్టును ఆటకట్టించడమే ధ్యేయంగా ఆటగాళ్లు సన్నాహాలు చేస్తున్నారు. ఐపీఎల్ లో ఒక ఆటగాడు.. ఒకే ఫ్రాంఛైజీలో సుధీర్ఘ కాలం కొనసాగడంలో రన్ మెషీన్ విరాట్ కోహ్లీకే సాధ్యమైంది. ఐపీఎల్ 18 సీజన్లలో అత్యుత్తమ బ్యాటింగ్ ప్రదర్శనతో ఆల్ టైమ్ రికార్డు విరాట్ కోహ్లీ పేరుతోనే కొనసాగుతోంది. 18 సీజన్లలో 267 మ్యాచులను ఆడిన విరాట్ కోహ్లీ 8661 పరుగుల రికార్డు సొంతం చేసుకున్నాడు. అలాగే అన్ని సీజన్లలో కలిపి విరాట్ కోహ్లీ 771 బౌండరీలను చేశారు. 291 సిక్సర్లు కొట్టారు. ఐపీఎల్ కెరీర్ లో విరాట్ కోహ్లీ 8 సెంచరీలు, 63 అర్ థశతకాలను తన ఖాతాలో వేసుకున్నారు. ప్రతి సీజన్లోనూ విరాట్ కోహ్లీ అత్యధిక స్కోరు సాధించడంలో వెనుకాడలేదు. ఈ సీజన్ లోనూ... బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇవ్వాలని విరాట్ కోహ్లీ నిర్ణయించుకున్నారు. మరోసారి ఆర్సీబీకి ట్రోఫీని అందివ్వాలనే ఉద్దేశంతో విరాట్ విశేష కృషి చేస్తున్నారు. చాలా సందర్భాల్లో విరాట్ కోహ్లీ సాధించిన పరుగులే.. ప్రత్యర్థి జట్టుపై విజయం సాధించేలా చేసింది. అత్యధిక పరుగుల ఛేదనలో విరాట్ కోహ్లీ ఆటతీరు మారిపోతుంది. క్రీజులో నిలబడి... బంతులకు, సాధించాల్సిన స్కోరు అంతరం పెరిగినపుడు కోహ్లీ విశ్వరూపం చూపిస్తారు. ఈ సీజన్లోనూ అత్యధిక పరుగుల సాధనలో సత్తా చాటాలని కోహ్లీ ప్రయత్నిస్తున్నారు. ఆటలోకి అడుగుపెట్టినప్పటినుంచి స్కోరు బోర్డును పరుగులు పెట్టించే ఆటగాళ్లు ఆర్సీబీ సొంతమైంది. రజత్ పాటిదార్, దేవత్ పడిక్కల్, ఫిల్ సాల్ట్, జితేష్ శర్మ, టిమ్ డేవిడ్ దూకుడు ప్రదర్శిస్తే.. జట్టు స్కోరు ఆశాజనకంగా ఉంటుందని క్రికెట్ అభిమానులు అభిప్రాయ పడుతున్నారు. ఆర్సీబీ జట్టుకు ఓపెనర్లుగా ఎవరు దిగినా... బౌండరీల మోత, సిక్సర్ల వర్షమేనని జట్టు కూర్పు చెప్పకనే చెబుతోంది. బ్యాట్స్ మెన్ చెలరేగితే ఆర్సీబీ రికార్డు స్థాయి స్కోరు నమోదు చేస్తుందనే విశ్వాసంతో ఉన్నారు. ఆర్సీబీకి ఓపెనర్లు, టాప ఆర్డర్ బ్యాట్స్ మెన్లు, టెయిల్ ఎండర్లు ఆల్ రౌండర్ ప్రదర్శనతో రాణించేవారున్నారు. ఆల్ రౌండర్లలో విదేశీ ఆటగాళ్లు జూలు విదిల్చి బ్యాటును ఝుళిపిస్తే... తిరుగులేని ఆటతీరును ప్రదర్శించే టిమ్ డేవిడ్, రొమిరో షెఫర్డ్, జాకబ్ బేతేల్ ఆటతీరే వేరులా ఉంది. టిమ్ డేవిడ్ తొలి బంతినే బౌండరీగానో, సిక్సర్ గానో మలిచి ఇన్నింగ్స్ ఆడటం అలవాటుగా చేసుకున్నారు.

## ముంబై ఇండియన్స్ ఆటతీరును మార్చుకో బోతోంది



ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో ఛాంపియన్లకే ఛాంపియన్ ముంబై ఇండియన్స్... చెన్నై సూపర్ కింగ్స్ తర్వాత ముంబై ఇండియన్స్ ఛాంపియన్ గా అవతరించింది. ఎన్నో విజయాలు సాధించింది... అడపాదడపా ఓటములతో అనుభవాలను నేర్చుకున్న ముంబై ఇండియన్స్ గత రెండు సీజన్లలో పేలవ ప్రదర్శనతో వెనుకబడింది. లోటుపాట్లను సరిదిద్దుకున్న ముంబై ఇండియన్స్... ఐపీఎల్ 2026 సీజన్ లో సత్తా చాటాలని ఎదురు చూస్తోంది. ప్రత్యర్థి జట్లపై విరుచుకుపడి భారీ స్కోర్లను సాధించాలనే లక్ష్యంతో జట్టును పటిష్టం చేసింది. అన్ని విభాగాల్లోనూ ప్రతిభావంతులతో టీమ్ ను తీర్చిదిద్దింది. ముంబై ఇండియన్స్ కెప్టెన్ గా సుధీర్ఘ కాలం ప్రాతినిధ్యం వహించిన రోహిత్ శర్మ... హార్థిక్ పాండ్యాకు బాధ్యతలు అప్పగించారు. విజయాలకు మారుపేరుగా ఉన్న ముంబై ఇండియన్స్... ఇపుడు పరాజయాల పరంపరను కొనసాగిస్తోంది. 2026 సీజన్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ముంబై ఇండియన్స్... భారీ స్కోర్లను సాధించే దిశగా వ్యూహరచన చేస్తోంది. వేదిక ఏదైనా... ప్రత్యర్థి జట్టుతో పోటీపడి ఘన విజయాలను సొంతం చేసుకోడానికి సిద్ధమైంది. క్రీజులో నిలబడితే చాలు... హార్డ్ హిట్లతో స్కోరు బోర్డు అమాంతంగా పరుగులు పెట్టే విధంగా ముంబై ఇండియన్స్ ఆట సాగబోతోంది. టీ20 వరల్డ్ కప్ విన్నింగ్ కెప్టెన్, డాషింగ్ బ్యాట్స్ మెన్ సూర్యకుమార్ యాదవ్ ముంబై ఇండియన్స్ తరఫున ఆడుతున్నాడు. టీమిండియాకు కెప్టెన్ గా ఉన్న సూర్యకుమార్ యాదవ్, ముంబై ఇండియన్స్ లో సాధారణ ఆటగాడిగా కొనసాగుతారా? హార్థిక్ పాండ్యా నుంచి బాధ్యతలను సూర్యకుమార్ కు బదలాయిస్తారా? అనే ప్రశ్నలు చర్చనీయాంశంగా మారాయి. ముంబై ఇండియన్స్ తరపు రోహిత్ శర్మతోపాటు ఓపెనింగ్ బ్యాట్స్ మెన్ గా జతకట్టేది ఎవరు? క్రికెట్ అభిమానుల్లో ప్రశ్నలు తలెత్తున్నాయి. దక్షిణాఫ్రికా క్రికెటర్, కెప్టన్ గా ప్రాతినిధ్యం వహించిన క్వింటన్ డీకాక్, విల్ జాక్స్ ఇద్దరిలో ఒకరు ఓపెనింగ్ బ్యాట్స్ మెన్ గా దిగే అవకాశాలున్నాయి. తాజా సీజన్ లో ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ బలం కీ రోల్ పోషించబోతోంది. ఓపెనర్లు పరుగుల వరద పారించే విధానాన్ని టాప్ ఆర్డర్ బ్యాట్స్ మెన్ అనుసరించే విధంగా ఆటగాళ్లను బరిలోకి దింపుతున్నారు. ముంబై ఇండియన్స్ లో రోహిత్ శర్మ, క్వింటన్ డీకాక్, సూర్యకుమార్ యాదవ్, రూథర్ ఫర్డ్, రియాన్ కికెల్టన్, తిలక్ వర్మ బ్యాటును ఝుళిపిస్తే... ఇక పరుగులే పరుగులు. దీన్ని బట్టి ముంబై ఇండియన్స్ భారీ స్కోర్లను సాధించబోతోందని స్పష్టంగా తెలుస్తోంది. గత రెండు సీజన్లలో వెనుకబడిన ముంబై ఇండియన్స్ ఈ సీజన్లో ఉనికి చాటుకోవడంతోపాటు ఆరోసారి ట్రోఫీని చేజిక్కుంచుకోవాలనే ప్రయత్నంలో ఉంది. ఈ ఆకాంక్షను బ్యాట్స్ మెన్లు బాధ్యతగా తీసుకుని పరుగులు నమోదు చేయాలనే సంకల్పంతో ఉన్నారు. టాప్ ఆర్డర్స్ తోడు ఆల్ రౌండర్లు హార్థిక్ పాండ్యా, నమన్ ధీర్, మిచెల్ శాంట్నర్, విల్ జాక్స్ బ్యాటుతో విధ్వంసం సృష్టించాలని సన్నాహాలు చేస్తున్నారు. ఐపీఎల్ లో ప్రత్యర్థి జట్లను తక్కువగా అంచనా వేయకుండా... బౌలింగ్ దళంతో బోల్తా కొట్టించాలని చూస్తున్నారు. స్పెషలిస్ట్ వరల్డ్ క్లాస్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్, మిస్టరీ స్పిన్నర్ అల్లా ఘజాన్ఫర్, స్పిన్ బౌలర్ మాయాంక్ మార్కండే, టీమిండియా యార్కర్ స్పెషలిస్ట్ , పేస్ బౌలర్ బుమ్రా, మాయాజాల బంతులతో బోల్తా కొట్టించే దీపక్ ఛాహర్, రఘుశర్మ బంతులతో ప్రత్యర్థి జట్లను ఆటకట్టించేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. బౌలింగ్ దళంలో జస్ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బోల్ట్ ప్రధాన ఫాస్ట్ బౌలర్లుగా ఉంటారు. మూడో పేసర్ స్థానానికి దీపక్ చాహర్ మరియు శార్దూల్ ఠాకూర్ మధ్య పోటీ ఉంది. చాహర్ ఫిట్గా ఉంటే స్వింగ్ బౌలింగ్ కారణంగా అతనికి ఎక్కువ అవకాశాలు ఉండొచ్చు. స్పిన్ విభాగంలో మిచెల్ సాంట్నర్ ప్రధాన ఎంపిక కాగా, మయాంక్ మార్కండే, అల్లా గజన్ఫర్ వంటి బౌలర్లు ఇంపాక్ట్ ప్లేయర్లుగా పరిగణిస్తారు. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే ముంబై ఇండియన్స్ జట్టు బలమైన స్క్వాడ్తో చర్చనీయాంశమైంది. కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు ప్లేయింగ్ ఎలెవన్ ఎంపిక పెద్ద సవాలుగా మారింది. జట్టులో స్టార్ ఆటగాళ్లు ఎక్కువగా ఉండటంతో కొంత మంది ప్రముఖ క్రికెటర్లు ఈ సీజన్లో ఎక్కువగా బెంచ్పైనే కనిపించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.



## సన్రైజర్స్ కొత్త కెప్టెన్గా ఇషాన్ కిషన్?

2026 ఐపీఎల్ ప్రారంభానికి ముందు సన్రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ కీలక ప్రకటన చేసింది. గాయం కారణంగా తమ రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ లీగ్లో ప్రారంభ మ్యాచ్లకు దూరం కానున్నాడు. దీంతో జట్టుకు కొత్త కెప్టెన్?ను అనౌన్స్ చేసింది. యంగ్ టాలెంటెడ్ బ్యాటర్ ఇషాన్? కిషన్? తమ కొత్త కెప్టెన్?గా ప్రకటించింది. ఇక మరో డాషింగ్ బ్యాటర్ అభిషేక్ శర్మను వైస్?కెప్టెన్?గా ప్రమోట్ చేసింది. కమిన్స్ గైర్హాజరీలో ఈ ఇద్దరూ జట్టును నడిపించనున్నారు. అయితే కమిన్స్? గాయం నుంచి పూర్తిగా కోలుకొని వచ్చిన తర్వాత మళ్లీ అతడికే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తారు. ఈ మేరకు స్పష్టతనిస్తూ సన్?రైజర్స్ సోషల్ మీడియాలో పోస్టు షేర్ చేసిది. కాగా, ఈ కొత్త ఎడిషన్? సన్?రైజర్స్ మ్యాచ్?తోనే ప్రారంభం కానుంది. మార్చి 28న సన్?రైజర్స్- ఆర్సీబీ బెంగళూరు చిన్నస్వామి వేదికగా తలపడనున్నాయి. అయితే కొన్ని నెలలుగా కమిన్స్ వెన్ను నొప్పితో ఆటకు దూరమయ్యాడు. గతేడాది యాషెస్ సిరీస్? మధ్యలోనే వైదొలిగాడు. ఈ సిరీస్?లో ఒకే ఒక్క టెస్టు మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత టీ20 వరల్డ్?కప్ టోర్నమెంట్?కు సైతం కమిన్స్ దూరంగా ఉన్నాడు. అయితే ఐపీఎల్ ప్రారంభం నాటికి కోలుకుంటాడని ముందుగా భావించారు. కానీ, కమిన్స్ ఫుల్ ఫిట్?గా వచ్చేందుక ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో సన్?రైజర్స్ ఈ ప్రకటన చేసింది. అయితే కమిన్స్ నాయకత్వంలో సన్?రైజర్స్ బలమైన జట్టుగా తయారైంది. దూకుడుగా ఆడుతూ ప్రత్యర్థులకు వణుకు పుట్టించింది. జట్టులోని ఆటగాళ్లంతా అగ్రెసివ్ అప్రోచ్?తో తొలి బంతి నుంచే బౌండరీలు బాదడం అలవాటుగా మార్చుకున్నారు. ఫలితంగా ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోర్లు బాదిన జాబితాలో తొలి నాలుగు స్థానాలు సన్?రైజర్స్ పేరిటే నిలిపారు. 2024లో ఆర్సీబీపై 20ఓవర్లలో సన్?రైజర్స్ 287-3 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఐపీఎల్?లో ఓ జట్టు చేసిన అత్యధిక స్కోర్ ఇదే. ఆ తర్వాత 286-6 (2025లో), 278-3 (2025లో), 277-3 (2024లో) వరుస స్థానాలు సన్?రైజర్స్?వే కావడం విశేషం. ఇక కమిన్స్ రాక ఆలస్యం కానుండడంతో ఓపెనర్లు ఇషాన్- అభిషేక్?కు ప్రమోషన్ దక్కినట్లైంది. అయితే ప్రస్తుతం ఇషాన్ వయసు 27ఏళ్లు. దీంతో ఈ నిర్ణయం తాత్కాలికంగానే కాకుండా దీర్ఘకాల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని చేసి ఉండవచ్చు. ప్రస్తుతం కమిన్స్ వయసు 32ఏళ్లు. అంటే ఇంకో రెండు లేదా మూడేళ్లు అతడు జట్టులో ఆడే అవకాశం ఉంది. అందుకే కమిన్స్ వారసుడిగా ఇషాన్?కు ఎంపిక చేసినట్లు అనిపిస్తుంది. దీంతో మున్ముందు ఇషాన్?కే పూర్తిగా జట్టు బాధ్యతలు ఇవ్వడం ఖాయంగా కనిపిస్తుంది.వాస్తవానికి జట్టును నడిపించడం ఇషాన్?కు కొత్తేం కాదు. అతడు గతేడాది దేశవాళీ టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీలో ఝార్ఖండ్? జట్టుకు నాయకత్వం వహించాడు. ఆ టోర్నీలో తన బ్యాటింగ్?తోపాటుగా కెప్టెన్సీ స్కిల్స్?తో ఆకట్టుకున్నాడు. ఏకంగా జట్టును ఛాంపియన్?గా నిలిపాడు. ఇప్పుడు అదే అనుభవంతో ఐపీఎల్?లోనూ సన్?రైజర్స్?ను ముందుకు నడిపించేందుకు సిద్ధమవుతున్నాడు. సన్?రైజర్స్ జట్టు 2026 : అభిషేక్ శర్మ, అనికేత్ వర్మ, బ్రైడన్ కార్సే, ఎషాన్ మలింగ, హర్ష్ దూబే, హర్షల్ పటేల్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్, జయదేవ్ ఉనద్కత్, కమిందు మెండిస్, నితీష్ కుమార్ రెడ్డి, పాట్ కమిన్స్, స్మరణ్ రవిచంద్రన్, ట్రావిస్ హెడ్, సల్షిన్ అన్రో, లియామ్ లివింగ్స్టోన్ , జాక్ ఎడ్వర్డ్స్, అమిత్ కుమార్, క్రెయిన్స్ ఫులేట్రా, షకిబ్ హుస్సేన్, ఓంకార్ తర్మలే, ప్రఫుల్ హింగే, శివమ్ మావి



## విశ్వజి



# ఈ నూనె జుట్టుకు రాసుకుంటే.. మీరు వద్దన్నా జుట్టు పెరుగుతుంది, గుంజినా కూడా ఊడదు

ఈ మధ్యకాలంలో చాలా మంది ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్య జుట్టు రాలిపోవడం. జుట్టు అధికంగా రాలిపోవడం వలన చాలా మంది తమలోని ఆత్మ విశ్వాసాన్ని కోల్పోతున్నారు. బయటికి కాన్ఫిడెంట్‌గా ఉండలేకపోతున్నారు. అలాంటి వ్యక్తులు చియా విత్తనాల నుంచి తీసే నూనె రాసుకుంటే అత్యద్భుతమైన ఫలితాలు వస్తాయి. వద్దన్నా జుట్టు పెరుగుతుంది. అలాగే రాలిపోవడం కూడా తగ్గిపోతుంది. అసలు ఈ నూనె వలన జుట్టుకు ఎలాంటి ఉపయోగాలు కలుగుతాయనేది ఈ స్టోరీలో వివరంగా తెలుసుకుందాం. 1. బలమైన జుట్టు చియా విత్తనాల్లో ఉండే ప్రోటీన్ జుట్టుకు బలం కలిగిస్తుంది. డ్యామేజ్ అయిన జుట్టును ఈ నూనె లోపలి నుంచి వాటిని రిపేర్ చేస్తుంది. ఇది హెయిర్ ఫాలికల్స్‌ని బలంగా మార్చుతుంది, తద్వారా జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. "పిచ్చెక్కించే పచ్చి మామిడికాయ పచ్చడి.. రుచి నషాళానికి ఎక్కాల్సిందే, ఎలా చేసుకోవాలంటే?" 2. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ చియా విత్తనాలు ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కలిగి ఉంటాయి. ఇవి జుట్టుకు పోషణను అందించి, కుదుళ్లను హైడ్రేట్ చేయడంలో సహాయపడతాయి. హైడ్రేటెడ్ జుట్టు వల్ల హెయిర్ ఫాలికల్స్ డ్యామేజ్ కాకుండా ఉంటాయి, దీంతో జుట్టు బలంగా, మందంగా పెరుగుతుంది. "ఏడాది తర్వాత పవర్ ఫుల్ రాజయోగం..3 రాశులు నక్కతోక తొక్కబోతున్నారు" 3. కుదుళ్లకు మాయిశ్చర్ చియా విత్తనాలు జుట్టుకు తగిన మాయిశ్చర్‌ను అందిస్తాయి. ఈ నూనెను జుట్టుకు అప్లై చేసినప్పుడు, స్కాల్ప్‌కు మంచి పోషణ అందించి, జుట్టు తేమను నిలుపుతుంది. దీని వల్ల చుండ్రు సమస్య తగ్గిపోతుంది. అలాగే జుట్టు రాలే సమస్యకు చెక్ పెట్టగలుగుతుంది. 4. యాంటీ ఆక్సిడెంట్లు " కోటీశ్వరులు కూడా కక్కుర్తి పడి తినే రెసిపి ఇదే..ఎలా చేయాలంటే" చియా విత్తనాల నూనెలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్‌ను నిరోధించి, ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తాయి. తద్వారా, జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది మరియు తెల్లవెంట్రుకల సమస్య రాకుండా చేస్తాయి. 5. కుదుళ్ల ఆరోగ్యం చియా విత్తనాల్లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇది జుట్టుపై వచ్చే దురద మరియు ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తుంది. తద్వారా జుట్టు ఆరోగ్యంగా ఉంటుందని చెప్పవచ్చు. వీటితో పాటు అనేక రకాల ప్రయోజనాలను ఈ నూనె అందజేస్తుంది. టిప్స్: చియా విత్తనాల నూనెను జుట్టుకు నేరుగా అప్లై చేసి మసాజ్ చేయండి. దీనివల్ల బ్లడ్ సర్క్యులేషన్ మెరుగవుతుంది. చియా సీడ్ ఆయిల్ యొక్క కొన్ని చుక్కలను జుట్టుకు అప్లై చేసి, 10-15 నిమిషాలు మసాజ్ చేయాలి. తర్వాత తలస్నానం చేయండి. మీరు జుట్టుకు మాస్క్ కూడా తయారుచేసుకోవచ్చు. 2 టేబుల్ స్పూన్ చియా సీడ్స్ ఆయిల్ లో తేనె కలిపి అప్లై చేయండి. ఇది జుట్టు హైడ్రేషన్‌కు మేలు చేస్తుంది.

# మన శరీరానికి ప్రోటీన్లు అసలు ఎందుకు కావాలి..?



వీటిని రోజూ ఎంత పరిమాణంలో తినాలి..?
మన శరీరానికి స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలు అని రెండు రకాల పోషకాలు అవసరం అవుతాయి. ప్రోటీన్లు, పిండి పదార్థాలు, కొవ్వులను స్థూల పోషకాలు అంటారు. ఎందుకంటే ఇవి మనకు రోజూ ఎక్కువ మొత్తంలో అవసరం అవుతాయి. అలాగే విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర సమ్మేళనాలను సూక్ష్మ పోషకాలు అంటారు. ఇవి మనకు రోజూ తక్కువ మొత్తంలో అవసరం అవుతాయి. అయితే స్థూల పోషకాల్లో చాలా మంది రోజూ పిండి పదార్థాలు, కొవ్వులను తింటుంటారు. కానీ ప్రోటీన్లను సరిగ్గా తీసుకోరు. ఇవి మన శరీరానికి శక్తిని అందిస్తాయి. కనుక ప్రోటీన్లను రోజూ శరీరానికి తగినంత మోతాదులో లభించేలా చూసుకోవాలి. ఇక శరీర బరువును బట్టి మనం రోజూ ప్రోటీన్లను తీసుకోవాల్సి ఉంటుంది. ప్రోటీన్ల వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి.

అనేక పనులకు ప్రోటీన్లు అవసరం..
మన శరీరంలో కణాలు, కణజాలాల నిర్వహణ, మరమ్మత్తులకు ప్రోటీన్లు అవసరం అవుతాయి. కండరాలు, ఎముకలు, చర్మం, శిరోజాలకు చెందిన కణాలు, కణజాలాలకు ప్రోటీన్లు కావల్సి ఉంటుంది. ప్రోటీన్ల వల్ల ఉన్న కణాలకు మరమ్మత్తు జరుగుతుంది. కణజాలం వృద్ధి చెందుతుంది. కొత్త కణాలు నిర్మాణం అవుతాయి. ముఖ్యంగా కొల్లాజెన్, ఎలాస్టిన్, కెరాటిన్ వంటి పోషకాల ఉత్పత్తికి ప్రోటీన్లు అవసరం అవుతాయి. వీటి వల్ల చర్మం, శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే మన శరీరంలో పలు ఎంజైమ్‌ల ఉత్పత్తికి, జీవ రసాయన చర్యలకు కూడా ప్రోటీన్లు కావాలి. ప్రోటీన్ల వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. శరీరానికి శక్తి లభిస్తుంది. శరీరంలో అంతర్గతంగా రక్తం గడ్డ కట్టకుండా చూసుకోవచ్చు. హార్మోన్ల ఉత్పత్తికి సైతం ప్రోటీన్లు కావల్సి ఉంటుంది. రోగ నిరోధక వ్యవస్థకు, శరీరంలో ద్రవాలు నియంత్రణలో ఉండేందుకు ప్రోటీన్లు సహాయం చేస్తాయి. కనుక ప్రోటీన్లు ఉండే ఆహారాలను మనం కచ్చితంగా రోజూ తినాల్సి ఉంటుంది.

ఈ ఆహారాలను తీసుకోవాలి..
ప్రోటీన్ల మనకు రెండు రకాలుగా లభిస్తాయి. వృక్ష సంబంధ లేదా జంతు సంబంధ పదార్థాలను తీసుకోవడం వల్ల ప్రోటీన్లను పొందవచ్చు. శాకాహారం తినేవారు వృక్ష సంబంధ పదార్థాలను తింటున్నా సరే ప్రోటీన్లు లభిస్తాయి. ఇక ప్రోటీన్లు మనకు ఎక్కువగా మటన్, చికెన్, చేపలు, రొయ్యలు, పాలు, పెరుగు, చీజ్, పనీర్, కోడిగుడ్లు, పప్పు దినుసులు, శనగలు, రాజ్మా, బొబ్బర్లు, పచ్చి బఠానీలు, సోయా టోఫు, సోయా పాలు, బాదంపప్పు, వాల్ నట్స్, పిస్తా, చియా విత్తనాలు, అవిసె గింజలు, గుమ్మడికాయ విత్తనాలు, పీనట్ బటర్, కినోవా, ఓట్స్ వంటి ఆహారాలను రోజూ తీసుకోవడం వల్ల ప్రోటీన్లను పొందవచ్చు. అలాగే ఖర్జూరాలు, బాదంపప్పు, అవిసె గింజల పొడి, చియా విత్తనాల పొడి, కొకొవా పొడి, కిస్మిస్‌లు, అల్లం రసం, యాలకుల పొడి, బాదంనూనె, దాల్చిన చెక్క పొడి, కొబ్బరి తురుము తదితర పదార్థాలను కలిపి ప్రోటీన్ లడ్డూలను తయారు చేసి రోజూ ఒకటి తినవచ్చు. ఇలా కూడా శరీరానికి రోజూ కావల్సిన ప్రోటీన్లను పొందవచ్చు.


రోజుకు ఎంత కావాలి..?
ఇక ప్రోటీన్లను ఎవరైనా సరే తమ శరీర బరువును బట్టి రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. నిపుణులు చెబుతున్న ప్రకారం ప్రతి 1 కిలో శరీర బరువుకు మన శరీరానికి 0.8 గ్రాముల ప్రోటీన్లను రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. అంటే 50 కేజీల బరువు ఉన్న వ్యక్తి రోజుకు సుమారుగా 50ї0.8=40 గ్రాముల ప్రోటీన్లను తీసుకోవాల్సి ఉంటుందన్నమాట. ఇలా ఎవరికి వారు తమ శరీర బరువుకు అనుగుణంగా తమకు రోజుకు ఎన్ని గ్రాముల ప్రోటీన్లు కావాలో లెక్కించి ఆమేర ప్రోటీన్లను తినాల్సి ఉంటుంది. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు సమయాల్లోనూ తీసుకునే ఆహారాల్లో ప్రోటీన్లు మొత్తం కలిపి రోజువారి కోటాను భర్తీ చేయాలి. ఇలా చేస్తుంటే మన శరీరానికి ప్రోటీన్లు సరిగ్గా లభిస్తాయి. వీటి వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు.

# శరీరంలో రక్త ప్రసరణ తగ్గితే .. మీ ఆరోగ్యం డేంజర్ జోన్‌లో పడ్డట్లే.. లక్షణాలు ఇవే!



మన శరీరం ఒక అద్భుతమైన యంత్రం. ప్రతి అవయవానికి సక్రమంగా రక్తం సరఫరా అయితేనే అది సక్రమంగా పనిచేస్తుంది. రక్తం ద్వారానే కణాలకు ఆక్సిజన్, పోషకాలు అందుతాయి. వ్యర్థాలు తొలగిపోతాయి. అయితే, జీవనశైలి మార్పుల వల్ల చాలామందిలో రక్త ప్రసరణ సరిగ్గా జరగడం లేదు. దీనివల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తాయి. కాబట్టి, రక్త ప్రసరణ సరిగా లేనప్పుడు మన శరీరం కొన్ని సంకేతాలు ఇస్తుంది. వాటిని గుర్తిస్తే సమస్య తీవ్రం కాకుండా నివారించవచ్చు. శరీరం చేసే హెచ్చరిక సంకేతాలు: పాదాలు, చేతులు చల్లగా ఉండటం: చలికాలంలో చేతులు, కాళ్ళు చల్లగా ఉండటం సహజమే. కానీ, ఎప్పుడూ చల్లగా ఉంటే రక్త ప్రసరణ సరిగా లేదని అర్థం. ముఖ్యంగా కాలి వేళ్లు నీలం రంగులోకి మారినా, తిమ్మిర్లు వచ్చినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. నడిచేటప్పుడు కండరాలు పట్టేసినట్లు అనిపించడం, నొప్పి రావడం రక్త ప్రసరణ సరిగా లేకపోవడానికి ఒక సంకేతం. దీనిని "క్లాడికేషన్" అంటారు. రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడటం వల్ల కండరాలకు తగినంత ఆక్సిజన్ అందక నొప్పి వస్తుంది. చర్మం రంగు మారడం: చర్మంపై నీలం లేదా ఊదా రంగు మచ్చలు కనిపించడం కూడా రక్త ప్రసరణ సమస్యకు సంకేతం. చర్మానికి తగినంత రక్తం అందకపోతే ఇలా జరుగుతుంది. గాయాలు త్వరగా మానకపోతే రక్త ప్రసరణ సరిగా లేదని అనుమానించాలి. రక్తం సరఫరా సరిగా లేకపోతే కణాలకు పోషకాలు అందవు. దీంతో పుండ్లు మానడానికి ఎక్కువ సమయం పడుతుంది. నపుంసకత్వం: పురుషుల్లో అంగస్తంభన సమస్యలు కూడా రక్త ప్రసరణ సరిగా లేకపోవడం వల్ల వస్తాయి. అంతే కాకుండా జుట్టు రాలడం, గోళ్లు పెరగకపోవడం కూడా రక్త ప్రసరణ సమస్యలకు సంకేతాలు. తలకు, గోళ్లకు రక్త ప్రసరణ సరిగా లేకపోతే ఇలా జరుగుతుంది. రక్త ప్రసరణ సరిగా లేకపోతే వచ్చే సమస్యలు: గుండె, మెదడు సమస్యలు: గుండెకు రక్త ప్రసరణ సరిగా లేకపోతే గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు వస్తాయి. మెదడుకు రక్త ప్రసరణ సరిగా లేకపోతే స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. దీనివల్ల పక్షవాతం, జ్ఞాపకశక్తి కోల్పోవడం వంటి సమస్యలు వస్తాయి. కాళ్ళకు రక్త ప్రసరణ సరిగా లేకపోతే కాలు తీసివేయాల్సిన పరిస్థితి కూడా రావొచ్చు. అంతే కాకుండా కిడ్నీలకు రక్త ప్రసరణ సరిగా లేకపోతే కిడ్నీలు ఫెయిల్ అయ్యే ప్రమాదం ఉంది. రక్త ప్రసరణ మెరుగుపరచుకోవడానికి చిట్కాలు: క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. ముఖ్యంగా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా తినండి. కొవ్వు, ఉప్పు, చక్కెర తక్కువగా తీసుకోండి. ధూమపానం మానేయండి. ఈ ధూమపానం రక్తనాళాలను దెబ్బతీస్తుంది. బరువు అదుపులో ఉంచుకోండి. అధిక బరువు వల్ల రక్తనాళాలపై ఒత్తిడి పెరుగుతుంది. %ూశ్రీంశీ =ఝఃం% షుగర్ ఉన్నవారు కొబ్బరి నీరు తాగితే ప్రమాదమా? ఒత్తిడి తగ్గించుకోండి. దీని వల్ల రక్తనాళాలు కుంచించుకుపోతాయి. యోగా, ధ్యానం వంటివి చేయండి. నీరు ఎక్కువగా తాగడం వల్ల రక్తం పలుచగా ఉంటుంది, ప్రసరణ సాఫీగా జరుగుతుంది. మీ శరీరంలో పైన పేర్కొన్న సంకేతాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. రక్త ప్రసరణ సమస్యలను ముందుగా గుర్తిస్తే తీవ్ర పరిణామాలను నివారించవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా రక్త ప్రసరణను మెరుగుపరచుకోవచ్చు, ఆరోగ్యంగా ఉండవచ్చు.

## మార్కెట్



# రెడ్డీస్ లాభం 1,437 కోట్లు

హైదరాబాద్, అక్టోబర్ 24: రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ డాక్టర్ రెడ్డీస్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.1,437 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. గతేడాది రూ.1,255 కోట్ల లాభంతో పోలిస్తే 14.5 శాతం వృద్ధిని కనబరిచినట్టు కంపెనీ వెల్లడించింది. ఆదాయం రూ.8,016 కోట్ల నుంచి రూ.8,805 కోట్లకు ఎగబాకింది. బ్రాండెడ్ మార్కెట్లో విక్రయాలు భారీగా పుంజుకోవడం వల్లనే లాభాల్లో రెండంకెల వృద్ధి నమోదైందని కంపెనీ కో-చైర్మన్, ఎండీ జీవీ ప్రసాద్ వెల్లడించారు. అలాగే యూరప్ నుంచి రూ.1,376 కోట్ల ఆదాయం లభించగా, భారత్ నుంచి రూ.1,578 కోట్లు, అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి రూ.1,655 కోట్లు సమకూరాయి. మరోవైపు, ఫార్మాస్యూటికల్ సర్వీసెస్ అండ్ యాక్టివ్ ఇంగ్రిడియెంట్స్ బిజినెస్ వర్టికల్‌తో రూ.945 కోట్ల ఆదాయం లభించింది.

# మెరిసిన మెటల్, ఆటో షేర్లు



### వరుసగా రెండోరోజూ లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు

### కలిసొచ్చిన అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలు

ముంబై, మార్చి 17: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజు కోలుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, మెటల్, ఆటో రంగాల షేర్లు మదుపరులను ఆకట్టుకోవడం కలిసొచ్చింది. ఈ క్రమంలోనే మంగళవారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 567.99 పాయింట్లు లేదా 0.75 శాతం ఎగిసి 76,070.84 వద్ద ముగిసింది. ఒకానొక దశలో 801.41 పాయింట్లు పుంజుకోవడం విశేషం. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 172.35 పాయింట్లు లేదా 0.74 శాతం ఎగబాకి 23,581.15 దగ్గర నిలిచింది. కాగా, అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం నడుమ వరుస నష్టాల నుంచి తేరుకొని సోమవారం సెన్సెక్స్ 938.93, నిఫ్టీ 257.70 పాయింట్లు పెరిగిన విషయం తెలిసిందే. సెన్సెక్స్ షేర్లలో.. ఎటర్నల్ అత్యధికంగా 5.70 శాతం లాభపడింది. టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారత్ ఎలక్ట్రానిక్స్, ఎల్అండ్‌టీ, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ సుజుకీ షేర్లకూ కొనుగోలు మద్దతు లభించింది. అయితే ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, ఐటీసీ, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. రంగాలవారీగా.. మెటల్ 2.81 శాతం, ఆటో 2.05 శాతం, రియల్టీ 1.79 శాతం, కమోడిటీస్ 1.69 శాతం, క్యాపిటల్ గూడ్స్ 1.40 శాతం, టెలికాం 1.24 శాతం, బ్యాంకింగ్ 0.90 శాతం మేర లాభపడ్డాయి. ఇక బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.86 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.67 శాతం పెరిగాయి.

ఆసియాలోని ప్రధాన దేశాల మార్కెట్లలో దక్షిణ కొరియా, హాంకాంగ్ సూచీలు లాభపడగా.. జపాన్, చైనా సూచీలు నష్టపోయాయి. కానీ ఐరోపా, అమెరికా మార్కెట్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి.

ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపీ

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మరోసారి ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. మంగళవారం ఫారెక్స్ మార్కెట్‌లో దేశీయ కరెన్సీ మునుపెన్నడూలేని స్థాయికి క్షీణించింది. ఉదయం ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ వద్ద 92.35గా మొదలైన రూపీ వ్యాల్యూ.. ఒకానొక దశలో 92.47కు పడిపోయింది. చివరకు తొలిసారి 92.40 దగ్గర ముగిసింది. దీంతో సోమవారంతో చూస్తే 12 పైసలు నష్టపోయినైట్టెంది. గల్ఫ్ దేశాల్లో కమ్ముకున్న యుద్ధ మేఘాలు.. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు, గ్యాస్ ధరలను ఎగదోస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే డాలర్లకు దిగుమతిదారుల నుంచి డిమాండ్ పెరుగుతున్నది. ఇది రూపాయి మారకం విలువను అంతకంతకూ పడదోస్తున్నదని ఫారెక్స్ ట్రేడర్లు తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. అలాగే అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లు సైతం రూపాయిని ఒత్తిడికి గురిచేస్తున్నట్టు చెప్తున్నారు. భారతీయ ఇంధన అవసరాలు దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతుండగా.. మెజారిటీ ముడి చమురు, ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ నిల్వలు గల్ఫ్ దేశాల నుంచే వస్తున్నాయి.

# భారత్‌లో 39శాతానికిపైగా బ్యాంకు ఖాతాలు మహిళల పేరిటే..!

### పొదుపులోనూ బెస్టే..!

భారతదేశంలోని మొత్తం బ్యాంకు ఖాతాల్లో 39.2శాతం అకౌంట్స్ మహిళల పేరిట ఉన్నాయి. ఇందులో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. పట్టణ మహిళల కంటే గ్రామీణ ప్రాంతాల మహిళల సంఖ్యే ఎక్కువగా ఉన్నది. 42.2శాతం బ్యాంకు ఖాతాలు గ్రామీణ మహిళల పేరిట ఉన్నాయి. ఈ విషయాన్ని గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ 'ఉమెన్ అండ్ మెన్ ఇన్ ఇండియా 2024': సెలెక్టెడ్ ఇండికేటర్స్ అండ్ డేటా పేరుతో నివేదిక విడుదల చేసింది. ఈ నివేదిక భారత్‌లో లింగ ప్రాతిపదికన సమగ్ర చిత్రాన్ని చూపించింది. ఇందులో జనాభా, విద్య, ఆరోగ్యం, ఆర్థిక భాగస్వామ్యం, నిర్ణయాలు తీసుకోవడం వంటివాటికి సంబంధించిన సమగ్ర డేటా ఉన్నది. ఈ గణాంకాలను వివిధ మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ విభాగాల నుంచి సేకరించారు. ఈ డేటా ప్రకారం.. బ్యాంకు డిపాజిట్లలో మహిళల వాటా 39.7శాతంగా ఉన్నది. గ్రామీణ భారతదేశంలోని వారి భాగస్వామ్యం అత్యధికంగా ఉన్నది. ఇక్కడ ప్రతి రెండు ఖాతాల్లో దాదాపు ఒకటి మహిళ పేరుతో ఉంది. ఇంకా విశేషమేంటంటే.. బ్యాంకు ఖాతాల్లో మహిళల భాగస్వామ్యం గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికం. ఇక్కడ ఖాతాదారుల్లో వారి వాటా 42.2శాతంగా ఉన్నది.

# ఆంధ్రప్రదేశ్

# అనుకున్న సమయానికి పోలవరం పూర్తి

### గత పాలకుల తీరుతో ప్రాజెక్టులో జాప్యం

### నిర్వాసితులతో సిఎం చంద్రబాబు సమావేశం

### నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కు అందచేత



అమరావతి,మార్చి18 : పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అనుకున సమయానికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత ప్రభుత్వం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. సకాలంలో పూర్తి చేసి గోదావరి జలాలను అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ సందర్భంగా ముంపు గ్రామాల నిర్వాసితులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సమావేశం నిర్వహించారు. పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కును సీఎం అందించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి జీవనాడి అని, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. గత పాలకులు నిర్వాసితులను పట్టించుకోకుండా, వరదల్లో ప్రజలు మునిగిపోతున్నా నిర్లక్ష్యంగా వదిలేశారని సీఎం విమర్శించారు. ప్రాజెక్టు కోసం తమ ఇళ్లు, భూములను త్యాగం చేశారని సీఎం తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా రూ.226.6 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రకటించారు. గతంలో సంక్రాంతి సందర్భంగా మొదటి విడతగా రూ.800 కోట్లు, దీపావళి సమయంలో రెండో విడతగా రూ.916 కోట్లు చెల్లించినట్లు గుర్తుచేశారు. 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు మొత్తం రూ.1,943.53 కోట్లు చెల్లించామని వివరించారు. మూడోసారి గోదావరి పుష్కరాల నిర్వహణకు ముందే ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ పూర్తికి మరో రూ.5 వేల కోట్లు అవసరమని, ఒక వంతెన కూడా నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలం పోలవరం ప్రాజెక్ట్ అని సీఎం పేర్కొన్నారు. నిర్వాసితులకు పారదర్శకంగా చెల్లింపులు జరుపుతున్నామని చెప్పారు. దళారులను నమ్మవద్దని సూచించారు. ప్రాజెక్ట్ ప్రారంభానికంటే ముందే నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. పోలవరం నిర్వాసితుల పట్ల కూటమి ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉందని.. నిర్వాసిత యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కూడా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రాజెక్ట్ రెండు దశలుగా నిర్మాణం జరుగుతోందన్నారు సీఎం. తొలి దశలో 38,068 మంది నిర్వాసితులు ఉన్నారని తెలిపారు. ప్రతి నిర్వాసితుడికి ఇంటి నిర్మాణానికి రూ.3.5 లక్షలు ఇస్తున్నామని, ఇంటి జాగా కోసం రూ.2 లక్షలకు పెంచినట్లు వివరించారు. కేంద్ర ప్రాజెక్ట్ అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనులు చేపడుతోందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతిన్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో రూ.440 కోట్ల వ్యయంతో కట్టిన డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని.. ఇప్పుడు మళ్లీ రూ.వెయ్యి కోట్లతో నిర్మాణం చేపట్టామన్నారు. 6 -7 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ ఆలస్యమై పోయిందని.. ప్రాజెక్టు ఏమైనా పర్వాలేదనే అహంకార ధోరణితో గత పాలకులు వ్యవహరించారని మండిపడ్డారు. వారం రోజుల్లో డయాఫ్రం వాల్ పూర్తవుతుందని, ప్రాజెక్ట్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## జిల్లా బిజెపి కార్యాలయాల్లో ఉగాది వేడుకలు

### పార్టీ శ్రేణులకు అధ్యక్షుడు మాధవ్ సూచన

అమరావతి,మార్చి18 : ఉగాది పర్వదినం సందర్భంగా పార్టీ శ్రేణులకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ దిశానిర్దేశర చేశారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా నేతలు, కార్యకర్తలతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని బీజేపీ కార్యాలయాల్లో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యాలయంలో పురోహితులను పిలిపించి పూజా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పంచాంగ శ్రవణం తప్పనిసరిగా జరగాలని ఆయన ఆదేశించారు. ప్రతి జిల్లాలోని ముఖ్యమైన గ్రామ దేవతలను పార్టీ నాయకులు సందర్శించాలని మాధవ్ సూచించారు. గ్రామ దేవతలకు పార్టీ తరపున సంప్రదాయబద్ధంగా సారె సమర్పించే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించి స్థానిక ప్రజలతో కలిసి ఈ వేడుకలు జరపాలని ఆదేశించారు. కొత్త అమావాస్య, ఉగాది సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమాలను పార్టీ శ్రేణులు.. ప్రజలతో మమేకమై చేయాలని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

## మాజీమంత్రి కతారి ఈశ్వర్ కుమార్ ఇంట్లో చోరీ

### పోలీసులకు ఫిర్యాదు చేసిన భార్య

విజయవాడ,మార్చి18 : మాజీ మంత్రి కతారి ఈశ్వర్ కుమార్ ఇంట్లో చోరీ జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి తాళం పగులగొట్టి దుండగుడు చోరీకి తెగబడ్డాడు. కతారి భార్య మధురిమ రెండు రోజుల క్రితం హైదరాబాద్ వెళ్లి బుధవారం తిరిగి ఇంటికి వచ్చారు. ఇంట్లో వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉండటాన్ని గమనించారు. దీంతో ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించారు. చోరీలో వంశపారంపర్యంగా వస్తున్న సుమారు 10 కిలోల వెండి వస్తువులు, పూజా సామాగ్రి అపహరణకు గురయ్యాయని తెలుస్తోంది. వెంటనే గుడివాడ వన్‌టౌన్ పోలీసులకు మధురిమ ఫిర్యాదు చేశారు. పోలీసులు అక్కడకు చేరుకుని క్లూస్ టీంకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన క్లూస్ టీం ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు. కతారి ఈశ్వర్ కుమార్ వ్యాపారం రీత్యా హైదరాబాద్, బెంగళూరులో ఉంటున్నారు. చోరీపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పుట్టా మహేశ్ తీరు పార్టీకి మచ్చ

### ఇలాంటి వాళ్లను పార్టీ ఎందుకు మోయాలి

### తిరుపతి ఎమ్మెల్యేలతో సిఎం చంద్రబాబు

అమరావతి,మార్చి18 : మొయినాబాద్ డ్రగ్స్ కేసులో పట్టుబడ్డ ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్‌పై సీఎం చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టే ఇలాంటి వాళ్లను మోయాలా..? అంటూ ఈ సమావేశంలో ఆయన అసహనం వ్యక్తం చేశారు. బుధవారం తిరుపతి ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పుట్టా మహేశ్ కుమార్ వ్యవహారాన్ని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. యువకుడు.. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చారని అతడికి అవకాశమిచ్చామని వివరించారు. కానీ ఆయన ఈ విధంగా వ్యవహరించారన్నారు. అసలు ఆ పార్టీలకు వెళ్లాల్సినంత అవసరం ఏమొచ్చిందంటూ ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గతంలో క్రమశిక్షణ ఉల్లంఘించిన వాళ్లు ఎంతటి పెద్ద వాళ్లైనా ఉపేక్షించకుండా చర్యలు తీసుకున్నానని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. క్రమశిక్షణ, విలువలు పాటించకుండా రాజకీయం చేయాలనుకోవడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. టీడీపీలో నాయకులంతా క్రమశిక్షణతో మెలగాల్సిందేనని.. ఎవరికీ వెసులుబాటు ఉండదని ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## పిడుగుపాటుకు విద్యార్థి తండ్రి మృతి

అమరావతి,మార్చి18 : ఏపిలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. పలుచోట్ల పిడుగులు పడ్డాయి. అమరావతిలో భారీ వర్షం కురిసింది. తుళ్లూరులోని మేరీ మాత హై స్కూల్‌కు సమపీంలో పిడుగుపడి ఓ విద్యార్థి తండ్రి మృతిచెందారు. కృష్ణాజిల్లాలో ఒక్కసారిగా వాతావరణం మారింది. ఉయ్యూరు, కంకిపాడు, పెనమలూరులో వర్షం పడింది. విజయవాడలో ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు వర్షం కురిసింది. ఏలూరు జిల్లాలోని నూజివీడులో ఉరుములు, పిడుగులతో కూడిన వర్షం కురిసింది. ఓ ఇంటిపై పిడుగు పడింది. దీంతో ఇంటి టెర్రస్ పైన పిట్టగోడ పాక్షికంగా ధ్వంసమైంది. పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కోనసీమ, సత్యసాయి, నంద్యాల జిల్లాల్లో పిడుగులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద నిలబడవద్దని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ చెప్పారు.

## చంద్రబాబు ఫోటోకు అగౌరవం

### కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వర్మ

కాకినాడ,మార్చి18 : పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత శ్రీవత్సవాయి సత్యనారాయణ వర్మ తరచూ వార్తల్లో ఉంటారు.. కాకినాడ జిల్లా కలెక్టర్ ను కలిసి పిఠాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటోకు ప్రోటోకాల్ పాటించడం లేదని ఫిర్యాదు చేశారు.. సీఎం చంద్రబాబు నాయుడు ఫోటోను రెవెన్యూ స్టాంప్ సైజులో ఏర్పాటు చేసి అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని మండిపడ్డారు. అధికారులకు జ్ఞాపకశక్తి ఉండడం లేదని, సీఎం చంద్రబాబు ఫోటో ఏ సైజులో ఉండాలో వారికి ప్రోటోకాల్ తెలియడం లేదని కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు.. ఒక మెమో జారీ చేసి అధికారులకు ఆ విషయంపై క్లారిటీ ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు.. సీఎం చంద్రబాబు ఫోటో లేకుండా కార్యక్రమాలకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని అన్నారు వర్మ.. గత వారంలో పిఠాపురంలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ఫోటో చిన్నదిగా ఉండటంతో అసంతృప్తి వ్యక్తం చేసి వేదిక మీద నుంచి కిందకు దిగిపోయారు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ.

## సింగిల్ విండో మాజీ ఛైర్మన్ ఆత్మహత్య

నాగర్ కర్నూల్,మార్చి18 : మండలంలోని వనపట్ల గ్రామానికి చెందిన నాగర్ కర్నూల్ మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి(60) ఆత్మహత్య చేసుకున్నారు. బుధవారం భార్య, కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో తన కంకర క్రషర్ వద్ద ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మధ్యాహ్నం ఇంటికి వచ్చిన భార్య గమనించి కొల్లాపూర్ చౌరస్తాలోని గాయత్రి హాస్పిటల్ కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.అనంతరం మృతదేహాన్ని నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శ్రీనివాస్ రెడ్డి గతంలో నాగర్ కర్నూల్ వైస్ ఎంపీపీగా పనిచేశారు.

## శ్రీశైలంలో వైభవంగా ఉగాది మహోత్సవాలు

### అగ్నిగుండాల్లో నడిచిన కన్నడ భక్తులు

నంద్యాల,మార్చి18 : శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం మూడోరోజు విరాచార విన్యాసాలు, అత్యంత భక్తిశ్రద్ధలతో కూడిన, ఒళ్లు గగుర్పొడిచే ఘట్టం అగ్నిగుండ ప్రవేశం జరుగుతోంది . ముఖ్యంగా కర్ణాటక నుంచి వచ్చే వీరశైవ భక్తులు ఈ క్రతువును భక్తి పారవశ్యంతో నిర్వహిస్తారు. కన్నడ భక్తులు తమ ఆరాధ్య దైవమైన మల్లికార్జున స్వామిపై ఉన్న భక్తిని చాటుకోవడానికి నిప్పు కణికలపై నడుస్తారు. ఈ భక్తులు ఉగాదికి కొన్ని రోజుల ముందు నుండే కఠినమైన దీక్ష చేపట్టి, పాదయాత్రగా శ్రీశైలం చేరుకుంటారు. అగ్నిగుండంపై నడవడం వల్ల తమ పాపాలు తొలగిపోతాయని, స్వామివారి అనుగ్రహం లభిస్తుందని వారి నమ్మకం. వీరశైవ సంప్రదాయంలో శివుడిని 'వీరభద్రుడి' రూపంలో ఆరాధిస్తారు. దక్ష యజ్ఞాన్ని ధ్వంసం చేసిన వీరభద్రుని ఆవేశానికి ప్రతీకగా భక్తులు ఈ విన్యాసాలు చేస్తారు. ఇందులో భాగంగా భక్తులు తమ శరీరాన్ని కష్టపెట్టుకుంటూ భక్తిని ప్రదర్శిస్తారు.మార్చి 16 నుంచి ప్రారంభమైన ఉత్సవాలు 20 వరకు జరగనున్నాయి. మొదటి రోజు ధ్వజారోహణం, భృంగి వాహన సేవ, రెండవ రోజు కైలాస వాహన సేవ, మూడో రోజు రావణ వాహన సేవ, నాలుగవ రోజు (ఉగాది)న రథోత్సవం, నంది వాహన సేవ, పంచాంగ శ్రవణం, ఐదవ రోజు ధ్వజావరోహణం, పూర్ణాహుతి, పుష్ప పల్లకి సేవ జరగనుంది. ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో ఇప్పటికే కన్నడ, మహారాష్ట్ర భక్తులకు పాదయాత్ర మార్గంలో.. క్షేత్రంలో పలుచోట్ల చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు తాగు నీటికి ఎలాంగి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నారు.

## రాష్ట్రం సిగలో మరో మణిహారం

### 2న నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం

### రైతు ఉత్సవాలకు ముస్తాబు అవుతున్న నర్మెట్ట

### నేడుప్రదర్శన శాలలను ప్రారంభించనున్న మంత్రి తుమ్మల

### వ్యవసాయం, పశుసంవర్ధక అనుబంధ రంగాల స్టాల్స్

### 22 వరకు కొనసాగునున్న రైతు ఉత్సవం

హైదరాబాద్,మార్చి18 : రాష్ట్ర సిగలో మరో మణిహారంగా నిలిచే నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఈ నెల 22న ఘనంగా ప్రారంభంకానుంది. ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇలా ప్రజా ప్రతినిధులందరికీ ఆహ్వానాలు అందజేసినట్టు తెలిపారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వం నిర్వహించే రైతు ఉత్సవాల కోసం నర్మెట్ట కర్మాగార ప్రాంతం ముస్తాబు అవుతోంది. ఉగాది పర్వదినాన సాయంత్రం 4 గంటలకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ప్రదర్శనశాలలను ప్రారంభించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామిలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఈ రైతు మహోత్సవంలో వ్యవసాయం, పశుసంవర్ధక , అనుబంధ రంగాలకు సంబంధించిన మొత్తం 150 స్టాల్స్ ఏర్పాటు కానున్నాయి. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖల విభాగాలు, విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్ కంపెనీలు మరియు ప్రైవేట్ సంస్థలు తమ ఆధునిక సాంకేతికతలు, సేవలు, అవకాశాలను రైతులకు పరిచయం చేయనున్నాయి. బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్‌లు, ప్రైవేట్ కంపెనీల నిపుణులు, శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా ముఖాముఖి చర్చించే ప్రత్యేక వేదికను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. రైతు ఉత్సవం ఈ నెల 22 వరకు కొనసాగుతుంది. ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్యశాఖ శాస్త్రవేత్తలు, అనుబంధ శాఖల అధికారులు, అవార్డు గ్రహీతలు,అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. నెల 22న సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించి రైతన్నలకు అంకితం చేయనున్నారు. అదే రోజున ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ దగ్గర 80 కోట్లతో నిర్మించే ర్గి÷నైరీ యూనిట్ కి శంకుస్థాపన కూడా చేయనున్నారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి గారు రైతులతో వ్యవసాయరంగంలోని కీలక అంశాలపై ప్రత్యక్షంగా ముఖాముఖి మాట్లాడనున్నారు. అలాగే ఈ వేదిక నుండే ముఖ్యమంత్రిగారు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారు. నర్మెట్టలో ప్రారంభమవుతున్న ఈ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రైతులకు మైలురాయిగా నిలవనుంది. దీని ద్వారా ఆయిల్ పామ్ రైతుల సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గి, రైతుల ఆదాయం పెరుగుటకు దోహదపడనుంది. రైతులు మరియు ప్రజా ప్రతినిధుల విజజప్తి మేరకు, కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి మద్ధతు లేకపోయిన గత ఖరీఫ్ లో మొక్కజొన్న కొనుగోళ్లు చేసినట్లు, ఈ యాసంగి కూడా ప్రభుత్వం కొనుగోళ్లు చేయడానికి సిద్ధంగా ఉందని మంత్రి ఈ సందర్భంగా అన్నారు.

## మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో వాదోపవాదాలు

### మూసీని అడ్డుకుంటున్న విపక్ష బిఆర్ఎస్

### రాజకీయాలు చేస్తోందంటూ మండిపడ్డ భట్టి

### డిపిఆర్ సిద్ధం చేశామన్న మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,మార్చి18 : తెలంగాణ అసెంబ్లీ వేదికగా మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై అధికార కాంగ్రెస్ మరియు ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. మూసీ ప్రాజెక్టుపై తెలంగాణ శాసనసభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. మూడోరోజు సమావేశాలు ప్రారంభం కాగానే స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలు చేపట్టారు. మూసీ ప్రాజెక్టుపై ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్ తదితరులు మాట్లాడారు. మూసీ ప్రక్షాళనను బీఆర్ఎస్ అడ్డుకుంటోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ తన స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. నదీ పరివాహక ప్రాంతంలోని పేదల జీవితాలను మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే, ప్రతిపక్షం మాత్రం రాజకీయ లబ్ది కోసం అడ్డుపడుతోందని ఆయన ఆరోపించారు. మూసీ నిర్వాసితుల పునరావాసంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బాధితులకు అదే ప్రాంతంలో అత్యాధునిక అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. నిరుపేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, కానీ నిర్వాసితులు మురికి కూపంలోనే మగ్గిపోవాలని బీఆర్ఎస్ కోరుకుంటోందని ఆయన మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు కేవలం నదిని శుభ్రం చేయడం మాత్రమే కాకుండా, హైదరాబాద్ నగర రూపురేఖలను మార్చేలా అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధికి ఆటంకం కలిగిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని ఆయన ప్రతిపక్షానికి సూచించారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మొదటి దశ డీపీఆర్ తయారైందని చెప్పారు. అంచనా వ్యయం రూ.6,500 కోట్ల నుంచి రూ.7000 కోట్లుగా చెప్పారు. ఈ ప్రాజెక్టుతో 1,435 నిర్మాణాలు ప్రభావితమయ్యే అవకాశముందన్నారు. తుది ఎన్యుమరేషన్ కొనసాగుతోందని చెప్పారు. బఫర్ జోన్‌లో ఉన్నవారికి టీడీఆర్ ఇస్తామని.. 2013 చట్టం ప్రకారం అవసరమైన భూసేకరణ, సహాయ, పునరావాస కార్యక్రమాలు చేపడతామని మంత్రి వివరించారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు సమాధానం సంతృప్తిగా లేదన్నారు. 'డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని జనవరిలో చెప్పారు. పాకిస్థాన్‌లో నిషేధించిన కంపెనీకి అవకాశం ఇచ్చారు. డీపీఆర్‌ను సభ ముందు పెట్టాలి. రుణానికి ఏడీబీ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు గతంలో సభలో మంత్రి తెలిపారు. కానీ.. డీపీఆర్ ఇవ్వలేదని.. రుణం మంజూరు చేయలేదని ఏడీబీ స్పష్టం చేసింది.

## మదనపల్లి ఫైల్స్ దహనం కేసు

### పెద్ది రామంద్రారెడ్డి పిఎ, అనుచరుడి అరెస్ట్

తిరుపతి,మార్చి18 : తిరుపతి జిల్లా మదనపల్లె ఫైల్స్ దహనం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పీఏగా వ్యవహరించిన ముని తుకారాం, ప్రధాన అనుచరుడు మాధవరెడ్డిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. నాయకులతో కలిసి కాఫీ తాగేందుకు వచ్చిన ఇరువురిని చంద్రగిరి మండలం పనపాకం టోల్ ఎ÷-లాజా వద్ద అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని తిరుపతిలోని సీఐడీ కార్యాలయానికి తరలించారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో 2024 జులై 21న్గ ÷ల్స్ తగులబెట్టారు. ఈ కేసులో ఏ3గా మాధవరెడ్డి, ఏ4గా ముని తుకారాం ఉన్నారు. ఈ ఇద్దరు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించగా ఇటీవల వారికి అక్కడ చుక్కెదురైంది. ఈ నేపథ్యంలో సీఐడీ పోలీసులు బుధవారం వారిని అరెస్ట్ చేశారు.

## అక్కను హత్య చేసిన తమ్ముడు

### పోలీస్ విచారణలో నేరం అంగీకారం

హైదరాబాద్,మార్చి18 : రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారంలో దారుణం చోటుచేసుకుంది. అక్క ప్రవర్తన సరిగా లేదనే కోపంతో ఆమెను తమ్ముడు హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని ముక్కలు చేసి చెరువులో పడేశాడు. కొన్నాళ్ల క్రితం భర్త చనిపోవడంతో ఆమె ఒంటరిగా ఉంటోంది. ఆ తర్వాత ఆమె ప్రవర్తనలో మార్పును తమ్ముడు పప్పు రామ్ గమనించాడు. తీరు మార్చుకోవాలని చెప్పినా.. వినిపించుకోకపోవడంతో ఆమెను హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని రెండు ముక్కలుగా చేసి మజీద్‌పూర్ చెరువులో పడేశాడు. గత నెల 28న ఆమె బాటసింగారంలోని కిరాణ దుకాణానికి వెళ్లి కనిపించకుండా పోయినట్లు పోలీస్ స్టేషన్‌లో తమ్ముడు ఫిర్యాదు చేశాడు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి తమదైన శైలిలో దర్యాప్తు చేపట్టడంతో హత్య వ్యవహారం బయటపడింది.

## కాంగ్రెస్ సర్కార్‌ను ఆడిస్తున్న అధికారులు

### మీడియా చిట్‌చాట్‌లో కెటిఆర్ విమర్శలు


హైదరాబాద్,మార్చి18(ఆర్ఎన్ఎ): ప్రభుత్వ అధికారులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని సర్కస్‌లా నడిపిస్తున్నారని.. అధికారులు రింగ్ మాస్టర్లుగా తయారయ్యారని అన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ అధికారి, ఐఏఎస్ నర్సింహారెడ్డి.. కాంగ్రెస్ లీడర్‌లా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మూసీ ప్రాజెక్ట్‌ను ఆరు నూరైనా పూర్తి చేసి తీరుతామని అనడానికి నువ్వెవరివి?' అని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు ఒళ్లు దగ్గరపెట్టుకోవాలని హెచ్చరించారు. అధికారులు రిటైర్ అయినా వారిని వదిలిపెట్టేది లేదన్నారు. ప్రభుత్వాన్ని తప్పుడు పనులకు ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. 'కుక్క తోకను ఊపట్లేదు.. తోకే కుక్కను ఊపుతున్నట్లుంది అధికారులు, మంత్రుల తీరు' అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇంకా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై విరుచుకుపడ్డారు. 57 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని భట్టి సభలో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. 'అది నిజమని నిరూపిస్తే రాజీనామా చేస్తాను.. నేను ఇప్పటికీ ఆ మాటకు కట్టుబడి ఉన్నాను' అని కేటీఆర్ స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్ట్‌పై సభలో మంత్రి పచ్చి అబద్దాలు మాట్లాడారని మండిపడ్డారు. మూసీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన డీపీఆర్‌ను అసెంబ్లీలో పెట్టాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.

క్రైమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక



# మార్చి27న పెద్ది టీజర్ విడుదల

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రం 'పెద్ది'. గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా ఈ సినిమా విడుదల కావడానికి సిద్ధమవుతోంది. అయితే, ఇంకా షూటింగ్ మాత్రం కంప్లీట్ కాలేదు. రిలీజ్‌కు మరో ఆరు వారాల సమయం మాత్రమే ఉంది. మరి సినిమా అనుకున్న సమయానికి విడుదల అవుతుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటం తో చిత్రబృందం షూటింగ్ పనుల్లో వేగాన్ని పెంచింది. తాజా సమాచారం ప్రకారం, సినిమా చిత్రీకరణ దాదాపు పూర్తయింది. కేవలం మరో పది రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉందట. ఈ చివరి షెడ్యూల్‌లో కొన్ని కీలకమైన సన్నివేశాలతో పాటు, స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించబోతున్నారు. ఇక్కడితో పెద్ది షూటింగ్ కంప్లీట్ అయిపోయినట్టే. ఇదే స్పీడ్‌లో మార్చి 27న రామ్ చరణ్ బర్త్ డే గిఫ్ట్‌గా పెద్ది టీజర్ రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. అక్కడి నుంచి బ్యాక్ టు బ్యాక్ అప్డేట్స్‌తో ప్రమోషన్స్ స్పీడ్ పెంచనున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండగా.. ఇప్పటికే రిలీజ్ అయిన పాటలు సెన్సేషనల్ చార్ట్ బస్టర్ అయ్యాయి. అలాగే.. స్పెషల్ సాంగ్ కోసం రెహమాన్ అదిరిపోయే మాస్ బీట్ ఇచ్చినట్టుగా తెలుస్తోంది. ఈ పాటలో చరణ్‌తో కలిసి స్టెప్పులు వేయడానికి ఇద్దరు స్టార్ హీరోయిన్లను రంగంలోకి దింపుతున్నాడట బుచ్చిబాబు. ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ వంటి వారు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.






# వసూళ్లు ఖాయం.. ఎంతనేది చెప్పలేను

## ఉస్తాద్‌పై దర్శకుడు హరీష్ శంకర్

ఈ ఉగాది 'ఉస్తాద్ ఉగాది'గా మారనుందని దర్శకుడు హరీష్ శంకర్ అన్నారు. అగ్రహీరో నుంచి పూర్తిస్థాయి కమర్షియల్ సినిమా వచ్చి చాలా రోజులవుతోంది. ఈ చిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. మిగతా సినిమాలకు ఉన్న టికెట్ రేట్లు మన సినిమాకు తెలంగాణలో రాలేదు. అందుకే ఇది ఎంత వసూళ్లు చేస్తుంది అని నేను చెప్పలేను. రూపాయి ఎక్కువ చేస్తుందా.. తక్కువ చేస్తుందా అని చెప్పలేను. కానీ, ఒక విషయం మాత్రం చెప్పగలను.. ఇది చూసిన తర్వాత 'ఇలాంటి సినిమా వచ్చి చాలా రోజులైంది' అని అందరూ అనుకుంటారు. పవన్ కల్యాణ్ నుంచి అభిమానులు ఏం కోరుకుంటారో అన్నీ ఇందులో ఉన్నాయి. నేను రికార్డులను మనసులో పెట్టుకోలేదు. ఎందుకంటే అవి విడుదల తేదీల ఆధారంగా ఉంటాయి. మనం ఒకటి తలిస్తే.. దైవం ఒకటి తలచినట్లు మార్చి 26న రావాల్సిన చిత్రం ఇప్పుడు విడుదలవుతోందని అన్నారు. సినిమా కలెక్షన్లు ఎప్పుడూ విడుదల తేదీ పైనే ఆధారపడి ఉంటాయి. సంక్రాంతికి వస్తే ఒకలా, సమ్మర్‌లో మరోలా.. ఏ సినిమా లేకపోతే ఇంకోలా.. ఇలా మారిపోతూ ఉంటాయి. అందుకే నేను రికార్డుల గురించి ఆలోచించట్లేదు. ఎక్కడా డబ్బు వృథా చేయకుండా ఈ సినిమాను తీశాను. ఎడిట్ చేయకముందు ఫస్ట్ హాఫ్ నిడివి 1.19 గంటలంతే. అందులో నుంచి ఫైల్‌లో కొంచెం తీసేశాం. సెకండ్ హాఫ్ కూడా అంతే తక్కువ నిడివి వచ్చింది. అందుకే నాకు ఎడిటింగ్ వర్క్ చాలా తక్కువ అయింది. పవన్ కల్యాణ్ వల్లే సినిమా ఇంత బాగా వచ్చింది. ఇక చివరి నిమిషంలో ఒక హీరోలాగా ఎంటర్ అయిన మా బావ తమన్‌కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. అడగ్గానే 10, 12 రోజుల్లో పూర్తి చేశాడు. థియేటర్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ఫస్ట్ తన గురించే మాట్లాడుకుంటారు' అని హరీశ్ శంకర్ అన్నారు.





# ఉస్తాద్‌పై పవన్ ఫ్యాన్స్‌లో ఉత్కంఠ

స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ ప్రస్తుతం,పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా 'ఉస్తాద్ భగత్ సింగ్'పై అభిమానుల్లో ఆసక్తి కొనసాగుతోంది. ఈ సినిమాపై మొదటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయని చెప్పలేం. ఇటీవల విడుదలైన ట్రైలర్ కూడా ప్రేక్షకులకు ఓ మోస్తరుగా అనిపించిందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ట్రైలర్‌లోని కొన్ని డైలాగులపై సోషల్ మీడియాలో విమర్శలు, ట్రోల్స్ కూడా వచ్చాయి. 'ఈ సినిమాను కాపాడేది పవనే' అన్న కామెంట్లు కూడా వినిపించాయి. అయితే ఈ విమర్శలను పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్దగా పట్టించుకోవడం లేదు. సోషల్ మీడియాలో హరీష్ శంకర్‌పై వచ్చే నెగటివ్ కామెంట్లకు వారు గట్టిగా కౌంటర్ ఇస్తూ దర్శకుడికి మద్దతుగా నిలుస్తున్నారు. ఉస్తాద్ భగత్ సింగ్' ఒక రీమేక్ అనే ప్రచారం మొదలైన సమయంలో పవన్ ఫ్యాన్స్‌లో కొంత అసంతృప్తి కనిపించింది. అప్పట్లో హరీష్ శంకర్‌పై విమర్శలు కూడా వచ్చాయి. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారినట్లు కనిపిస్తోంది. సినిమా విడుదలకు దగ్గరపడుతున్న వేళ అభిమానులు దర్శకుడికి పూర్తి మద్దతు ఇస్తున్నారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా కోసం హరీష్ శంకర్ ఎన్నేళ్లుగా ఎదురుచూశాడన్న విషయం కూడా అభిమానులకు తెలిసిందే. సుమారు ఐదేళ్ల క్రితమే ఈ ప్రాజెక్ట్ అనుకున్నప్పటికీ వివిధ కారణాలతో ఆలస్యమైంది. మధ్యలో 'మిస్టర్ బచ్చన్' సినిమా కోసం కొంత సమయం వెచ్చించినా, మిగతా కాలం మొత్తం పవన్ సినిమా కోసం వేచి చూశారు. సినిమా ఫలితం ఎలా ఉంటుందన్నది పక్కన పెడితే, పవన్ అభిమానులను దృష్టిలో పెట్టుకుని 'ఉస్తాద్ భగత్ సింగ్'ను తెరకెక్కించాడనే నమ్మకం ఫ్యాన్స్‌లో కనిపిస్తోంది.

# ఉస్తాద్ ప్రీ ఈవెంట్‌లో కుల ప్రస్తావన


## క్షమాపణలు చెప్పిన పార్థీబన్

'ఉస్తాద్ భగత్ సింగ్' ఈవెంట్‌లో తన స్పీచ్‌లో ఉపయోగించిన పదాలపై నటుడు, దర్శకుడు పార్తిబన్ క్షమాపణలు చెప్పారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ చిత్రం 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో విలన్‌గా నటించిన పార్తిబన్ ఆ ఈవెంట్‌లో మాట్లాడిన స్పీచ్‌పై విమర్శలు వచ్చాయి. తనను తాను వేదికపై పరిచయం చేసుకుంటూ కులం పేరును ప్రస్తావించారు. అలా మాట్లాడినందుకు క్షమాపణలు చెబుతూ తాజాగా పోస్ట్ పెట్టారు. నేను తప్పు చేస్తే వెంటనే సరిదిద్దుకునే వ్యక్తిని. నిజం చెబుతున్నాను.. ఉద్దేశపూర్వకంగా అలా మాట్లాడలేదు. నేను కులవ్యవస్థను తప్పుపడుతూ ఎన్నో సినిమాలు చేశాను. అలాంటి నేను ఉద్దేశపూర్వకంగా ఎందుకు మాట్లాడతాను. అనుకోకుండా తప్పు జరిగింది. స్పీచ్ మధ్యలో నోరు జారాను. ఇన్నేళ్ల నా అనుభవంలో ఇలా కులం పేరు ప్రస్తావించడం ఇదే మొదటిసారి. మరోసారి ఇలా జరగకుండా జాగ్రత్త పడతాను' అని పార్తిబన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# థియేటర్ థ్రిల్ ఎంజాయ్ చేయండి

## దురంధర్ దర్శకుడు ఆదిత్యధర్ లేఖ

ధురంధర్ 2' కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు అభిమానులకు బ్యాడ్ న్యూస్. మార్చి 19న మూవీ విడుదల నేపథ్యంలో ఒకరోజు ముందుగానే ప్రీమియర్స్ ప్రదర్శిస్తున్న సంగతి తెలిసిందే. హిందీతో పాటు దక్షిణాది భాషల్లో ఈ మూవీని విడుదల చేస్తున్నారు. 'ధురంధర్: ది రివెంజ్' ప్రీమియర్‌ను తెలుగులో చూడాలని టికెట్ బుక్ చేసుకున్న అభిమానులకు నిరాశ ఎదురైంది. పలు మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్ థియేటర్లు ప్రీమియర్స్‌ను క్యాన్సిల్ చేశాయి. టికెట్లు బుక్ చేసుకున్న వారికి అమౌంట్ రిఫండ్ కూడా చేశాయి. సాంకేతిక సమస్యలతో తెలుగు వెర్షన్ ప్రీమియర్‌ను రద్దు చేసినట్లు తెలుస్తోంది. గురువారం యథాతథంగా హిందీతో పాటు, తెలుగులోనూ ప్రదర్శించనున్నట్లు సమాచారం. మరోవైపు దర్శకుడు ఆదిత్య ధర్ అభిమానులతో ఆసక్తికర విషయం పంచుకున్నారు. సినిమా చివరివరకూ చూడమని సూచించారు. ఎండ్ క్రెడిట్స్ పడేవరకూ థియేటర్‌లోనే ఉండాలన్నారు. ఈ పోస్ట్‌తో మరో అంశం తెర పైకి వచ్చింది. 'పార్ట్ 3' ఉంటుందంటూ సినీ ప్రియులు పోస్టులు పెడుతున్నారు. 'ప్రియమైన 'ధురంధర్' ఫ్యామిలీ.. సినిమాను మీరెంతో ప్రేమించారు. ప్రతి చిన్న అంశాన్నీ గమనించి, గుర్తించి మెచ్చుకున్నారు. మళ్లీ మళ్లీ చూసి, ఎవరూ గుర్తించలేరనుకున్న అంశాలను కూడా గుర్తించారు. ఈ అందమైన, అంచనా వేయలేని ప్రయాణంలో మా సినిమా మీది అయింది. ఆ తర్వాత దేశానిది.. ప్రపంచానిది కూడా అయింది. ఒక ఫిల్మ్‌మేకర్‌కు ఇదొక గొప్ప గిఫ్ట్. 'ధురంధర్: ది రివెంజ్'తో మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తాం. మిమ్మల్ని భావోద్వేగానికి గురి చేస్తాం. సిద్ధంగా ఉండండి. స్నేహితులు, కుటుంబం ఇలా అందరితో కలిసి ప్రతి ట్విస్ట్, ఎమోషన్ థియేటర్‌లోనే అనుభూతి చెందండి. మొబైల్ స్క్రీన్‌లో దానిని ఆస్వాదించలేరు. నా విన్నపం ఏంటంటే, దయచేసి సినిమా చూసిన తర్వాత ట్విస్ట్‌లన్నీ చెప్పేయకండి. సినిమా చూసే వారికి ఆ అనుభూతిని ఉంచండి. ఎండ్ క్రెడిట్ టైటిల్స్ పూర్తయ్యే వరకూ సీట్ల నుంచి లేచి వెళ్లిపోకండి' అని దర్శకుడు ఆదిత్య ధర్ లేఖలో పేర్కొన్నారు. భారతీయ సినీ పరిశ్రమలో సరికొత్త రికార్డులను లిఖించిన 'ధురంధర్' చిత్ర సృష్టికర్త ఆదిత్య ధర్ తాజాగా తన అభిమానులను ఉద్దేశించి ఒక బహిరంగ లేఖను విడుదల చేశారు.






# నాగ్ వందో సినిమాను రా కార్తీక్ మెప్పించేనా

టాలీవుడ్‌లో ఇటీవల చర్చనీయాంశంగా మారిన చిత్రం 'మేడ్ ఇన్ కొరియా'. ఈ సినిమా విడుదల తర్వాత ప్రేక్షకుల నుంచి మిక్స్‌డ్ రెస్పాన్స్ రావడంతో దర్శకుడు రా కార్తిక్ పేరు ఇండస్ట్రీలో ట్రెండింగ్‌గా మారింది. ముఖ్యంగా ఈ సినిమా ఫలితం తర్వాత కింగ్ నాగార్జున అభిమానుల్లో కొంత గందరగోళ పరిస్థితి కనిపిస్తోంది. కారణం ఏమిటంటే, నాగార్జున కెరీర్‌లో మైలురాయిగా నిలిచే 100వ సినిమాను రా కార్తిక్ తెరకెక్కించనున్నాడు. 'మేడ్ ఇన్ కొరియా' చిత్రంలో భావోద్వేగాలు ఉన్నప్పటికీ కథలోని ఎమోషన్స్‌ను బలంగా చూపించడంలో దర్శకుడు కొంత వెనుకబడ్డారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో రా కార్తిక్ ప్రస్తుతం నాగార్జునతో కలిసి పనిచేస్తుండటం ఆసక్తికరంగా మారింది. నాగార్జున కెరీర్‌లో 100వ సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. యూనిక్ స్టోరీ టెల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న రా కార్తిక్ ఈ సినిమాకు ఎలాంటి కథను సిద్ధం చేశారోనని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కానీ 'మేడ్ ఇన్ కొరియా'కు వచ్చిన మిక్స్‌డ్ స్పందన తర్వాత అక్కినేని అభిమానుల్లో కొంత అనుమానం మొదలైంది. నాగార్జున వంటి సీనియర్ స్టార్‌కు 100వ సినిమా ఎంతో కీలకం కావడంతో కథ, దర్శకత్వం, నిర్మాణ విలువలు అన్నీ అత్యుత్తమంగా ఉండాలని అభిమానులు ఆశిస్తున్నారు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com